
"వైఎస్సార్ ఈబీసీ నేస్తం"
రాష్ట్రవ్యాప్తంగా రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసీ సామాజిక వర్గాలకు చెందిన అర్హులైన 4,19,583 మంది పేద అక్కచెల్లెమ్మలకు రూ. 629.37 కోట్ల ఆర్థిక సాయాన్ని నేడు నంద్యాల జిల్లా బనగానపల్లెలో బటన్ నొక్కి నేరుగావారి ఖాతాల్లో జమ చేయనున్న గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM




"వైఎస్సార్ ఈబీసీ నేస్తం"
నేడు అందిస్తున్న రూ.629.37 కోట్లతో కలిపి ఇప్పటివరకు కేవలం "వైఎస్సార్ ఈబీసీ నేస్తం" ద్వారా మన ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ.1,876.97 కోట్లు.. ఒక్కో అక్కచెల్లెమ్మకు కేవలం ఈ ఒక్క పథకం ద్వారా మూడేళ్లలో అందించిన మొత్తం సాయం రూ.45,000..



తిరుపతి : fb.com/vaartha
Published from Tirupathi, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
14-3-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 43 పేజీలు: 10+4 వెల: 6.50



మహిళా సాధికారత అనేది కేవలం సామాజిక న్యాయానికి సంబంధించిన అంశం మాత్రమే కాదు, ఇది ఆర్థిక అనివార్యం కూడా. ఈ సూత్రాన్ని బలంగా నమ్మిన మన ప్రభుత్వం ఆచరణలో చేసి చూపించింది. ఈబీసీ (ఆర్థికంగా వెనుకబడిన ఓసీ వర్గాలు) పేద అక్కచెల్లెమ్మల జీవితాల్లో సైతం సరికొత్త కాంతులు నింపింది.



# "వైఎస్సార్ ఈబీసీ నేస్తం"

రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసీ సామాజిక వర్గాలకు చెందిన అర్హులైన 4,19,583 మంది పేద అక్కచెల్లెమ్మలకు రూ. 629.37 కోట్ల ఆర్థిక సాయాన్ని నేడు నంద్యాల జిల్లా బనగానపల్లెలో బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

కర్నూలు జిల్లా కల్లూరు మండలం లక్ష్మీపురంలో జగన్నాథగట్టుపై 150 ఎకరాల్లో రూ. 1,011 కోట్లతో నిర్మించనున్న

## నేషనల్ "లా" యూనివర్సిటీకి

నేడు భూమి పూజ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

**వివిధ పథకాల ద్వారా కేవలం అక్కచెల్లెమ్మలకు మాత్రమే గత 58 నెలల్లో మన ప్రభుత్వం అందించిన లబ్ధి...**

| పథకం పేరు | మహిళా లబ్ధిదారులు | లబ్ధి మొత్తం (రూ. కోట్లలో) |
|---|---|---|
| **DBT (Direct Benefit Transfer)** | | |
| జగనన్న అమ్మ ఒడి | 44,48,865 | 26,067 |
| వైఎస్సార్ ఆసరా | 78,94,169 | 25,571 |
| వైఎస్సార్ చేయూత | 33,14,901 | 19,190 |
| జగనన్న విద్యా దీవెన | 29,65,930 | 12,610 |
| జగనన్న వసతి దీవెన | 25,17,245 | 4,276 |
| నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు | 21,31,564 | 12,296 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ (SHG) | 1,05,13,365 | 4,969 |
| వైఎస్సార్ కాపు నేస్తం | 4,62,878 | 2,030 |
| వైఎస్సార్ ఈబీసీ నేస్తం | 4,95,269 | 1,877 |
| వైఎస్సార్ కళ్యాణమస్తు/షాదీ తోఫా | 56,194 | 427 |
| వైఎస్సార్ పెన్షన్ కానుక | 44,80,257 | 58,509 |
| వైఎస్సార్ రైతు భరోసా | 22,20,146 | 14,439 |
| వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 14,96,814 | 4,736 |
| రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 8,60,375 | 815 |
| జగనన్న చేదోడు (రజకులు, టైలర్లు, నాయీ బ్రాహ్మణులు) | 1,84,665 | 405 |
| వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 9,31,533 | 720 |
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 35,983 | 280 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు | 8,46,622 | 205 |
| వైఎస్సార్ వాహన మిత్ర | 32,216 | 97 |
| **Total DBT** | | **1,89,519** |
| **Non - DBT** | | |
| జగనన్న తోడు | 12,50,830 | 2,025 |
| వైఎస్సార్ -జగనన్న ఇళ్ల పట్టాలు (కనీసం రూ. 2.5 లక్షల నుండి రూ. 15 లక్షల దాకా విలువ, ఆయా ప్రాంతాన్ని బట్టి) | 31,19,000 | 77,975 (కనీస విలువ రూ.2.5 లక్షలు మాత్రమే తీసుకున్నా) |
| జగనన్న గోరు ముద్ద | 21,63,391 | 1,795 |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ | 35,70,675 | 6,688 |
| జగనన్న విద్యా కానుక | 25,12,423 | 1,784 |
| **Total Non-DBT** | | **90,267** |
| **DBT + Non DBT మొత్తం** | | **2,79,786** |



"వైఎస్సార్ ఈబీసీ నేస్తం" ద్వారా 45 నుండి 60 ఏళ్లలోపు ఉన్న రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసీ వర్గాలకు చెందిన పేద అక్కచెల్లెమ్మలకు (ఈబీసీ) ఏటా రూ.15,000 చొప్పున **అదే అక్కచెల్లెమ్మలకు 3 ఏళ్లలో మొత్తం రూ. 45,000 ఆర్థిక సాయం చేస్తూ,** స్వంత వ్యాపారాలు చేసుకుని వారి కాళ్ల మీద వారు నిలబడేట్టుగా తోడ్పాటు అందిస్తున్న మన ప్రభుత్వం...





**ఈ 58 నెలల్లో వివిధ పథకాల (DBT+Non DBT) ద్వారా అక్కచెల్లెమ్మలకు మన ప్రభుత్వం అందించిన లబ్ధి రూ. 2,79,786 కోట్లు..**

జగనన్నకు చెబుదాం
1902
టోల్ ఫ్రీ నంబర్

నేడు అందిస్తున్న రూ. 629.37 కోట్లతో కలిపి ఇప్పటివరకు కేవలం "వైఎస్సార్ ఈబీసీ నేస్తం" ద్వారా మన ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 1,876.97 కోట్లు.. ఒక్కో అక్కచెల్లెమ్మకు కేవలం ఈ ఒక్క పథకం ద్వారా మూడేళ్లలో అందించిన మొత్తం సాయం రూ. 45,000..

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా జగన్నాథగట్టుపై 14 మార్చి, 2024 నాడు ఉదయం 10 గంటలకు నేషనల్ "లా" యూనివర్సిటీకి భూమి పూజ చేస్తారు.. అనంతరం "వైఎస్సార్ ఈబీసీ నేస్తం" ఆర్థిక సాయాన్ని నంద్యాల జిల్లా బనగానపల్లెలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు..

శ్రీ. చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ
వెనుకబడిన తరగతుల సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు & సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే మూడు పార్టీల పొత్తు

- 2047 నాటికి 'వికసిత్ భారత్' • 'కలలకు రెక్కలు' ద్వారా ప్రభుత్వం నుంచి విద్యార్థినుల చదువుకు వడ్డీలేని సాయం • టిడిపి అధినేత చంద్రబాబునాయుడు
- బాబు సమక్షంలో 'కలలకు రెక్కలు' వెబ్‌సైట్‌లో పేర్లు నమోదుచేసుకున్న విద్యార్థినులు



చంద్రబాబు సమక్షంలో 'కలలకు రెక్కలు' వెబ్‌సైట్‌లో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న విద్యార్థినులు

**అమరావతి, మార్చి 13, ప్రభాతవార్త :** ప్రజలు గెలవాలి... రాష్ట్రం గెలవాలి అనేదే టిడిపి, జనసేన, బిజెపిల అజెండా అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. జగన్‌రెడ్డి విధ్వంస పాలనతో నష్టపోయిన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ సాయం అవసరం అని చంద్రబాబుపేర్కొన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే మూడు పార్టీలు పొత్తుపెట్టుకుని కలిసి పోటీ చేస్తున్నాయని తెలిపారు.. ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున 'కలలకు రెక్కలు' అనే కార్యక్రమానికి నారా భువనేశ్వరి శ్రీకారం చుట్టారు.. బుధవారం ఉండవల్లిలో విద్యార్థినులతోకలిసి 'కలలకురెక్కలు.కామ్' సైట్ ద్వారా రిజిస్ట్రేషన్‌ను చంద్రబాబు ప్రారంభించారు.. ఈసందర్భంగా పలువురు విద్యార్థినులు తమ పేర్లను రిజిస్టర్ చేసుకున్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడారు.. రాష్ట్రంలోజగన్ విధ్వంసం సృష్టించారని, దీంతో 30 ఏళ్ల రాష్ట్రం వెనక్కివెళ్లిపోయిందని అన్నారు. దీన్ని పునర్నిర్మించాలంటే కేంద్రం సాయం అవసరం అని అన్నారు. విధ్వంసాలు చేసేవాళ్లు రాజకీయాలకు అనర్హులు అని అన్నారు. అన్ని రంగాల వారు రాష్ట్రంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.. నేను వేసిన పునాదికి నా తర్వాత వచ్చినవారు అడ్డుకట్ట వేసి ఉంటే హైదరాబాద్ అభివృద్ధి అయ్యేది కాదని అన్నారు.. అమరావతి నిర్మించి, పోలవరం పూర్తిచేసి ఉంటే నేడుమనం మంచి స్థితిలో ఉండేవాళ్లమని చెప్పారు. మనం భూములు కేటాయించటం వల్ల అమరావతిలో అంతర్జాతీయ విద్యా సంస్థలైన విట్, ఎస్ఆర్ఎం, అమృత్ యూనివర్సిటీలు వచ్చాయని తెలిపారు.. ప్రజలు గెలవాలంటే, వైసిపి పోవాల్సిందే అన్నారు.. చిలకలూరిపేట నుంచి మంత్రి రజనీని ట్రాన్స్‌ఫర్ చేశారని, మల్లెల రాజేష్ అనే వ్యక్తిని తీసుకొచ్చారన్నారు. అతని దగ్గర మంత్రి రజనీ రూ.6.5 కోట్లు డబ్బులు తీసుకున్నారని, దానికి 'సజ్జల' మధ్యవర్తిత్వం చేశారన్నారు. మళ్లీ అతన్ని మార్చి కావటి మనోహర్‌ను పంపారన్నారు. దీంతో నా డబ్బుల కథ ఏంటని రాజేష్ నాయుడు అడుగుతున్నారని, ఇలాంటి రాజకీయాలు ఊహించారా? అని అన్నారు.

**'విభజన' కంటే జగన్‌తోనే ఎక్కువ నష్టం:**

తక్కువ సీట్లు తీసుకున్నారని 'జనసేన'ను రెచ్చగొడుతున్నారని, పెద్ద పార్టీ తక్కువ సీట్లు ఎలా తీసుకున్నారని బిజెపిని అంటున్నారని అన్నారు.. వైసిపి విముక్త రాష్ట్రం కోసం పనిచేయటానికి మేం పొత్తు పెట్టుకుంటున్నాం. ప్రజాహితం కోసం, భవిష్యత్ తరాల కోసం మేం రాజీపడ్డామన్నారు.. గతంలో ఇక్కడ ఎకరా అమ్మితే హైదరాబాద్‌లో 5 ఎకరాలు కొనవచ్చని, కానీ ఇపుడు అక్కడ ఎకరా అమ్మితే ఇక్కడ వంద ఎకరాలు కొనవచ్చన్నారు. చట్టాలు చేయాల్సిన వారే తప్పుడు కేసులు పెట్టి హింసిస్తున్నారని అన్నారు. కొండలు తవ్వుతున్నారని, పర్యావరణం పాడైతే మంచి గాలి ఎలా వస్తుంది? అని అన్నారు.

**సొంత పత్రిక లేదంటారు. నిత్యం విషపు రాతలు రాయిస్తారు:**

తనకు సొంత పత్రిక లేదని జగన్‌చెబుతాడని, ప్రతి రోజు ఆ పత్రికలో అబద్ధాలే రాయిస్తారన్నారు. రాష్ట్ర విభజన కంటే జగన్ వల్లే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగిందన్నారు. 'సిద్ధం' సభలకు బస్సులు పెడుతూ, వందలకోట్లు ఖర్చుచేస్తున్నారని, పొత్తులో భాగంగా సీట్లు కేటాయించటంతో పార్టీలో కొంతమంది కష్టపడినవాళ్లకు సీట్లు రాలేదన్నారు. కానీ కేంద్రం, రాష్ట్రంలో అధికారంలోఉంటామని అన్నారు. ఎన్డీయేతో పొత్తు కొత్తగా పెట్టుకున్నది కాదని, నాడు వాజ్‌పేయి ఉన్నపుడు ఒక్క మంత్రి పదవి కూడ తీసుకోకుండా మద్దతు తెలిపామని గుర్తుచేశారు. రైల్వేజోన్‌కు ఈ ప్రభుత్వం భూములు ఇవ్వలేదని, కేసులు కోసం తిరిగి వాళ్ల లాభపడ్డారన్నారు.. ప్రజాహిత, రాష్ట్ర భవిష్యతన కోసమే నేను పనిచేస్తానని, గాడి తప్పిన పాలను గాడిన పెడతామని చంద్రబాబు పేర్కొన్నారు.

**2047 నాటికి 'వికసిత్ భారత్':**

1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, ఆ సంస్కరణలు దేశానికి శ్రీరామ రక్షగా మారాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ సంస్కరణలవల్లే మన దేశాన్ని ప్రపంచం గుర్తించిందని అన్నారు. నేను సిఎం అయిన కొత్తలో ఎపుడు కరెంట్ పోతుందో.. వస్తుందో తెలీదని, ఎండాకాలం వేస్తే రైతులు వచ్చి హైదరబాద్ విద్యుత్ సౌధ వద్ద ధర్నాలు చేసేవారని అన్నారు. అందుకే 1999లో రెగ్యులేటరీ కమిషన్‌ను తెచ్చి సంస్కరణలకు నాంది పలికామని తెలిపారు.. ఇప్పటికీ మనకు కొన్ని సమస్యలు ఉన్నాయని, 2047 నాటికి వికసిత్ భారత్ అవుతుందన్నారు. భారతీయులు ప్రపంచంలో నెంబర్ 1 స్థానంలో ఉంటారన్నారు. దీనికి కారణం మనం తీసుకునే ఆర్థిక సంస్కరణలే అని అన్నారు.

**'కలలకు రెక్కలు' ద్వారా విద్యార్థినుల చదువుకు వడ్డీలేని రుణం:**

ఆడిపిల్లల ఉజ్వల భవిష్యతన కోసం అనుకున్నవి సాకారం చేసేందుకే 'కలలకు రెక్కలు' అనే కార్యక్రమానికి శ్రీకారంచుట్టామన్నారు. మేం అధికారంలోకి వచ్చాక ఇంటర్మీడియెట్ తర్వాత వివిధ ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరే విద్యార్థినులకు ప్రభుత్వం దారా బ్యాంకు ఒప్పందంతో వడ్డీలేని రుణాలు, ఇపుడు కలలకు రెక్కలు' అనే కార్యక్రమాన్ని వినూత్నంగా తీసుకొచ్చామన్నారు.. కలలు కనండి.. వాటిని నిజం చేసుకోండి..అని అబ్దుల్ కలాం చెప్పారని చంద్రబాబు గుర్తుచేశారు.. ఇంటర్ ద్వారా చదువకుని పెద్ద ప్రోత్సాహం లేకపోవటం, ఆర్థిక ఇబ్బందులతో మానేస్తున్నారని, వారు వివిధ కోర్సుల్లో చేరటానికి బ్యాంకుల్లో లోన్ తీసుకోవచ్చని అన్నారు.. దీనికి వడ్డీ ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. ఆడపిల్లలకు చదువుపరంగా ఇపుడు ఏ పథకాలు అయితే ఉన్నాయో అవి కొనసాగుతాయని చెప్పారు.. ఇది కొత్తగా తీసుకొచ్చామని, మీ నాలెడ్జ్ పెంచుకోవటానికి, ఏ కోర్సులకు అయినా పథకం వర్తిస్తుందని తెలిపారు.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:13/03/24

| DAY - SINGAM SERIES Dr No:230 | DAY - KUIL SERIES Dr No:230 |
|---|---|
| 1st Prize Rs.100000/- 378542 | 1st Prize Rs.100000/- 611810 |
| 2nd Prize Rs.7000/- 79093 | 2nd Prize Rs.7000/- 74342 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21474 23479 37804 41865 48414 | 10972 13693 27500 53856 68269 |
| 60247 66426 74364 75377 79910 | 70934 78425 78585 87021 95301 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0379 1709 1926 2294 3160 3225 3514 | 2043 2389 2471 3391 3611 5502 5837 |
| 4123 5719 8776 | 7276 8288 9467 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0595 0862 1750 2058 3655 5863 7262 | 0340 0498 1762 3244 3988 5852 7609 |
| 7761 9640 9738 | 7950 7970 8494 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0083 1618 2893 4140 5384 6623 8779 | 0051 1103 2626 4073 6090 7999 9272 |
| 0207 1676 3023 4199 5471 6739 8792 | 0054 1109 3027 4326 6098 8015 9305 |
| 0211 1680 3080 4394 5526 6786 8843 | 0061 1142 3093 4391 6289 8130 9334 |
| 0366 1716 3214 4530 5812 7058 9004 | 0089 1181 3207 4447 6511 8233 9354 |
| 0422 1772 3261 4661 5942 7146 9146 | 0136 1375 3313 4483 6566 8264 9412 |
| 0442 1821 3511 4690 5981 7187 9306 | 0190 1388 3333 4685 6950 8672 9636 |
| 0445 1838 3597 4786 6043 7368 9685 | 0263 1512 3436 4730 7006 8734 9721 |
| 0633 1855 3613 4912 6112 7557 9697 | 0308 1981 3443 4871 7104 8751 9806 |
| 0689 1943 3720 4951 6283 7591 9710 | 0329 2068 3499 4994 7191 8763 9824 |
| 0718 1991 3760 5037 6408 7935 9998 | 0331 2101 3675 5254 7222 8863 9970 |
| 0728 2063 3986 5096 6435 8031 | 0617 2141 3683 5582 7389 8947 |
| 0901 2267 4014 5123 6436 8298 | 0634 2350 3763 5742 7468 8956 |
| 1177 2463 4061 5180 6475 8671 | 0926 2442 3990 5756 7581 8971 |
| 1344 2501 4087 5210 6587 8689 | 0933 2575 3994 5865 7744 9130 |
| 1406 2565 4094 5344 6612 8768 | 1031 2576 4062 5962 7758 9226 |

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:13/03/24

| DAY - ROSA SERIES Dr No:230 | DAY - DEAR SERIES Dr No:230 |
|---|---|
| 1st Prize Rs.100000/- 995681 | 1st Prize Rs.100000/- 134617 |
| 2nd Prize Rs.7000/- 98219 | 2nd Prize Rs.7000/- 31028 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17892 32704 43337 49212 51275 | 00473 02947 07927 22890 23217 |
| 79312 81541 84495 93698 94499 | 32629 41687 51169 56709 76595 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2101 2351 2778 5054 5456 5653 7630 | 0514 1668 3700 4356 5496 6014 6320 |
| 7698 8759 8940 | 8361 9234 9705 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0096 0401 3626 3691 4889 5275 6199 | 0973 4350 4618 5425 5793 6782 7399 |
| 6315 9230 9910 | 7416 7541 9600 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0031 1428 2665 4135 5851 7684 9416 | 0030 1495 2615 4273 5918 7505 9227 |
| 0099 1576 2697 4216 5899 7715 9587 | 0059 1496 2838 4485 6050 7513 9341 |
| 0129 1640 2843 4402 5973 7867 9662 | 0250 1617 3088 4865 6051 7615 9465 |
| 0139 1688 2853 4437 6318 7958 9737 | 0265 1896 3133 4919 6102 7683 9569 |
| 0421 1719 2978 4500 6438 8044 9766 | 0410 1925 3152 4944 6115 7765 9669 |
| 0477 1746 3001 4731 6560 8304 9851 | 0543 1977 3295 5069 6240 7830 9681 |
| 0537 1872 3270 4768 6722 8345 9854 | 0681 2058 3312 5442 6352 7848 9763 |
| 0682 2007 3338 5003 6787 8364 9863 | 0746 2064 3338 5520 6553 7890 9854 |
| 0736 2144 3412 5210 6810 8403 9944 | 0853 2079 3554 5585 6698 8069 9886 |
| 0810 2160 3496 5446 6972 8448 9961 | 0967 2202 3666 5717 6875 8241 9982 |
| 1009 2225 3672 5592 7136 8536 | 0991 2247 3695 5753 7013 8328 |
| 1012 2234 3800 5687 7143 8789 | 1006 2249 3951 5754 7197 8671 |
| 1325 2412 3845 5716 7177 8798 | 1115 2290 4050 5781 7342 8784 |
| 1396 2485 3908 5780 7360 9078 | 1192 2320 4105 5855 7404 8895 |
| 1424 2586 3953 5816 7594 9168 | 1278 2488 4186 5902 7486 9062 |

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:13/03/24

| DAY - THANGAM SERIES Dr No:230 | DAY - VAIRAM SERIES Dr No:89 |
|---|---|
| 1st Prize Rs.100000/- 465323 | 1st Prize Rs.50000/- 583728 |
| 2nd Prize Rs.7000/- 15587 | 2nd Prize Rs.7000/- 27815 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09305 09470 24452 37537 40898 | 10593 38418 48914 55919 57275 |
| 64480 69108 88458 88939 97150 | 61987 72618 84419 93203 95189 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2569 3794 4203 4805 5415 5922 6423 | 0366 1319 4531 4970 5165 5430 6094 |
| 6788 7494 9450 | 7324 8034 8760 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0025 1300 3374 3395 6936 7168 7876 | 1937 2841 3041 3144 4426 6188 8127 |
| 8669 9347 9738 | 9029 9454 9828 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0091 1369 2781 4304 5437 7194 9055 | 0041 1455 2912 4368 5773 7539 9323 |
| 0175 1496 3173 4339 5514 7453 9301 | 0079 1493 3000 4549 5857 7709 9436 |
| 0206 1579 3326 4359 5868 7699 9376 | 0108 1648 3176 4590 5941 7713 9455 |
| 0294 1773 3328 4440 5925 7757 9391 | 0113 1912 3220 4686 5962 7857 9484 |
| 0316 1785 3493 4472 5998 7866 9487 | 0427 2096 3353 4811 6440 7919 9656 |
| 0342 1841 3602 4675 6158 7898 9528 | 0621 2171 3364 4889 6478 7937 9681 |
| 0400 1844 3748 4696 6179 7984 9742 | 0644 2187 3389 5085 6538 8105 9687 |
| 0530 2043 3755 4838 6195 8244 9784 | 0728 2190 3684 5091 6805 8144 9715 |
| 0647 2110 3881 4888 6240 8519 9788 | 0806 2338 3701 5121 6899 8553 9958 |
| 0745 2180 3906 5056 6340 8585 9799 | 0908 2354 3816 5191 6987 8579 9986 |
| 0855 2349 3912 5127 6750 8738 | 0943 2466 3854 5259 7008 8593 |
| 1078 2408 3966 5288 6834 8755 | 1063 2656 3978 5349 7323 8726 |
| 1088 2529 4078 5293 6939 8810 | 1108 2710 4137 5491 7383 8983 |
| 1257 2545 4227 5312 6971 8818 | 1179 2812 4174 5515 7454 8991 |
| 1337 2724 4269 5372 7039 8922 | 1429 2853 4359 5575 7474 9275 |

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:13/03/24

| DAY - NALLANERAM SERIES Dr No:230 | DAY - MANI SERIES Dr No:89 |
|---|---|
| 1st Prize Rs.50000/- 251278 | 1st Prize Rs.50000/- 859656 |
| 2nd Prize Rs.7000/- 23211 | 2nd Prize Rs.7000/- 06386 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07249 11240 20982 52102 55833 | 49417 54341 55554 56049 61902 |
| 56992 69212 81263 93208 99572 | 70723 81499 91927 94533 95439 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0338 0844 3881 5559 5656 8019 8146 | 1271 3861 4176 4657 4808 5475 8279 |
| 8627 8671 8953 | 9361 9921 9995 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1744 3076 3184 5862 6242 6929 7965 | 0307 1100 1135 2903 3505 6978 7391 |
| 9283 9583 9987 | 9369 9557 9815 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0153 1561 2985 4538 6363 7657 9276 | 0325 1779 2607 4120 5112 7173 8415 |
| 0198 1741 3286 4589 6496 7812 9334 | 0349 1811 2695 4204 5332 7223 8587 |
| 0355 1752 3322 5138 6537 7881 9372 | 0426 1872 2698 4332 5396 7336 8952 |
| 0448 1832 3448 5388 6545 8076 9420 | 0504 1981 2760 4478 5405 7337 9035 |
| 0742 1917 3742 5389 6575 8099 9455 | 0510 2016 3010 4512 5486 7695 9072 |
| 0753 1938 3748 5450 6622 8260 9636 | 0554 2057 3057 4601 5561 7697 9264 |
| 0768 1968 3762 5495 6651 8324 9698 | 0848 2084 3090 4673 5598 7726 9313 |
| 0848 2113 3785 5574 6820 8395 9738 | 0901 2159 3325 4704 5736 7839 9343 |
| 1124 2327 4004 5764 6833 8494 9880 | 0928 2354 3445 4724 5981 7892 9416 |
| 1265 2454 4059 5809 6838 8611 9940 | 0982 2394 3467 4741 6218 8009 9827 |
| 1384 2464 4063 6019 6845 8702 | 0985 2439 3591 4766 6241 8031 |
| 1386 2813 4162 6143 6869 8718 | 1192 2454 3713 4812 6682 8084 |
| 1414 2829 4429 6187 6887 8744 | 1470 2471 3746 4842 6749 8124 |
| 1451 2951 4451 6240 7117 8746 | 1533 2473 4035 4894 6791 8328 |
| 1473 2970 4501 6262 7571 9102 | 1744 2497 4113 5001 6856 8331 |

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:13/03/24

| DAY - KUMARAN SERIES Dr No:230 | DAY - VISHNU SERIES Dr No:230 |
|---|---|
| 1st Prize Rs.50000/- 723747 | 1st Prize Rs.50000/- 234526 |
| 2nd Prize Rs.7000/- 39948 | 2nd Prize Rs.7000/- 52465 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02866 12935 17184 20182 25338 | 22831 43149 53978 54845 70813 |
| 62164 71576 85132 98354 99769 | 71307 77046 93300 93729 97622 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2067 2512 2959 3687 3698 5894 6141 | 0261 0559 0924 1240 3614 4170 4463 |
| 7943 8588 9031 | 5672 6139 9990 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0482 1433 1735 3802 4166 4770 7612 | 0910 1819 3675 4534 5454 6247 7029 |
| 9225 9284 9528 | 7308 8534 9210 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0027 1617 3689 5295 6291 7405 8690 | 0037 1377 3159 4255 6041 7795 9086 |
| 0267 1949 3744 5346 6645 7433 8718 | 0069 1686 3165 4280 6131 7842 9131 |
| 0345 2101 3820 5402 6847 7547 8870 | 0109 1703 3314 4309 6155 7921 9161 |
| 0406 2180 3877 5477 6864 7559 8908 | 0131 1984 3323 4362 6321 7928 9232 |
| 0451 2287 4026 5519 6905 7610 9044 | 0215 2053 3417 4615 6338 8007 9558 |
| 0583 2429 4324 5595 7075 7928 9098 | 0255 2361 3670 4757 6355 8136 9763 |
| 0721 2498 4355 5704 7102 7970 9642 | 0297 2505 3698 4781 6376 8273 9798 |
| 0777 2782 4397 5723 7194 7972 9646 | 0372 2598 3733 4887 6976 8292 9870 |
| 0943 2983 4601 5936 7207 8181 9921 | 0580 2684 3795 5042 7050 8424 9885 |
| 0964 3044 4722 5938 7213 8214 9938 | 1060 2820 3801 5094 7121 8665 9931 |
| 0999 3110 4872 5968 7226 8233 | 1140 2978 3830 5322 7263 8718 |
| 1051 3111 4876 6074 7254 8297 | 1173 2981 3945 5358 7427 8886 |
| 1156 3241 4904 6181 7274 8312 | 1253 2994 3948 5401 7649 8933 |
| 1242 3367 4942 6274 7383 8353 | 1273 3101 4160 5669 7656 8971 |
| 1612 3594 5039 6277 7384 8535 | 1296 3117 4163 5699 7706 9016 |

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:13/03/24

| SWARNALAXMI SERIES Dr No:230 | DAY - LION SERIES Dr No:89 |
|---|---|
| 1st Prize Rs.50000/- 527735 | 1st Prize Rs.50000/- 237103 |
| 2nd Prize Rs.7000/- 62129 | 2nd Prize Rs.7000/- 48877 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16659 16963 27854 38503 49122 | 15622 26710 37607 48498 59372 |
| 51591 73176 73908 84402 95333 | 61445 61851 72574 83460 94464 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0286 1680 1996 3964 5882 5961 7052 | 0140 0403 1229 2612 3899 4197 4242 |
| 7245 7475 9244 | 5070 6073 9603 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0635 3888 4680 5265 5662 5959 6242 | 0286 0433 2267 4539 4637 6087 6280 |
| 7624 8429 8996 | 6597 7030 9297 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0094 1818 3119 4654 6290 7366 9112 | 0022 1372 3208 4314 6545 8096 9126 |
| 0347 2179 3295 4688 6494 7424 9173 | 0055 1383 3210 4449 6568 8118 9133 |
| 0368 2238 3301 4897 6529 7468 9219 | 0084 1670 3282 4554 6591 8143 9182 |
| 0399 2342 3360 5015 6555 7555 9351 | 0298 1859 3416 4614 6734 8167 9186 |
| 0628 2647 3492 5144 6577 7796 9430 | 0478 1886 3509 4822 6859 8187 9296 |
| 0863 2662 3543 5545 6650 7804 9435 | 0497 2042 3549 4910 6870 8295 9356 |
| 0946 2700 3647 5604 6699 7844 9442 | 0540 2257 3569 5289 6952 8467 9474 |
| 1077 2747 3649 5653 6742 8153 9619 | 0559 2333 3600 5455 7109 8482 9529 |
| 1082 2814 3698 5691 6797 8322 9668 | 0703 2536 3801 5462 7164 8499 9616 |
| 1114 2868 3727 5856 6923 8323 9988 | 0751 2564 4016 5466 7171 8709 9686 |
| 1120 2909 4088 5922 6937 8500 | 0810 2629 4083 5582 7489 8803 |
| 1213 2920 4291 5984 7055 8738 | 1043 2751 4107 5654 7779 8815 |
| 1418 2928 4356 6062 7073 8757 | 1163 2889 4132 5933 7851 8883 |
| 1443 2993 4565 6125 7082 8798 | 1182 3052 4259 6190 7856 9014 |
| 1734 3067 4581 6187 7179 8849 | 1209 3111 4272 6395 7895 9073 |



బుధవారం మారిషస్‌లోని పోర్టులూయిస్‌లో గల యునెస్కో వారసత్వ సంపద 'అప్రవాసి ఘాట్'ను సందర్శించిన రాష్ట్రపతి ముర్ము

## తెలుగు కవయిత్రి మొల్లమాంబకు నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ,మే13,ప్రభాతవార్త:** తెలుగు కవయిత్రి, మొల్ల రామయాణం రచయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి సందర్భంగా సిఎం క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు సాహిత్యంలో మొల్ల రచనలు అత్యంత ప్రాచుర్యం పొందాయని సిఎం జగన్ ఈ సందర్భంగా శ్లాఘించారు. ఆమె జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వవిప్‌లు వరదు కల్యాణి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎపి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తంలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ముందంజ వేశాం

>> నుండి బ్రీడ్ కన్జర్వేషన్ అవార్డును అందు కుంది. వ్యవసాయ మార్కెట్ కమిటీలలో షెడ్యూల్ కులాల, తెగల, వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించిన ఏకైక రాష్ట్రం మనదేనన్నారు. జాతీయ ఆహారభద్రతా చట్టం అమలులో మన రాష్ట్రం మూడవ స్థానంలో ఉంది. మన రాష్ట్రం నేడు అంకుర సంస్థల అభి వృద్ధికి దోహదపడే వాతావరణాన్ని కలిగి ఉంద న్నారు. కొత్త సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల రిజిస్ట్రేషన్‌లు 2020 సంవత్సరంలో 65,174 నమోదు కాగా, ఇవ్వాళ లెక్కలను అనుసరించి 2023 సంవత్సరంలో ఈ రిజిస్ట్రేషన్లు 7లక్షల 20వేలకు పెరిగాయి.

దేశంలో 5శాతం వాటాతో మహిళల యాజమా న్యంలోని సూక్ష్మ,చిన్న, మధ్య తరహా సంస్థల అభివృద్ధి పరంగా మన రాష్ట్రం 7వ స్థానంలో ఉంది. 2017 సంవత్సరానికి 1లక్ష17వేల మంది సూక్ష్మ,చిన్న, మధ్యతరహా సంస్థల్లోఉపాధి పొందు తుండగా, ఉద్యమ్ పోర్టల్ కింద ఈ ఉపాధి కల్పన 2023 సంవత్సరం నాటికి గణనీయంగా పెరిగిందన్నారు. ఈ తరహా సంస్థలలో 27,45 లక్షల మంది ఉద్యోగులు ఉపాధిని పొందుతు న్నారు. లబ్ధిదారులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నుంచి ఉత్తమ గృహనిర్మాణ అవార్డును అందుకున్నారు. మైక్రో సాఫ్ట్, జిందాల్, రిలయన్స్,అదానీ, లారస్ సింధసిస్ టీసీఎస్, ఇన్ఫోసిస్,హీరో మోటో క్రాప్,యాకోమా, గ్రాసిం ఇండస్ట్రీస్,గ్రీన్‌కో ఎనర్జీ వంటి అనేక దిగ్గజ పరిశ్రమలు గత నాలుగేళ్లలో మన రాష్ట్రంలో గణనీయంగా పెట్టుబడులు పెట్టాయన్నారు. మన రాష్ట్రం 2022 సంవత్సరానికిగాను,అత్యంత ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాల జాబితాలో 3వ స్థానాన్ని పొందిందన్నారు. విశాఖ రుషికొండ బీచ్ అత్యంత పర్యావరణ అనుకూలమైన బీచ్‌గా బ్లూ ఫ్లాగ్ లేబుల్‌ను పొందింది. 2023 సంవత్సరానికిగాను ఉత్తమ పర్యాటక గ్రామంగా లేపాక్షి గ్రామానికి కేంద్ర ప్రభుత్వ అవార్డు పొందింది. మన రాష్ట్రం స్వచ్ఛత,హరిత పునరుత్పాదక ఇంధనం ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ప్రోత్సహించడం, పునరుత్పాదక ఇంధనంద్వారా సుస్థిరఅభివృద్ధి లక్ష్యాలను ప్రోత్సహించడం,పునరుత్పాదక విద్యుత్తు కొనుగోలు బాధ్యతలను నెరవేర్చటం వంటి అంశాల ఆధారంగా-2023 కింద మూడు అవార్డులు గెలుచుకుంది. అయిదేళ్లలో మనం అత్యంత బాధ్యతగా శ్రద్ధతో వ్యవహరించామన్నారు. కోవిడ్ కారణంగా మనకు రెండేళ్ల ఇబ్బంది కలిగిందన్నారు. అయినా అభివృద్ధిని సాధించామన్నారు. దేవుని దయ, ప్రజల చల్లని దీవెనలతో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తున్నాం, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మనతోనే ఉంటారన్నారు.

## బొప్పూడి సభతో కొత్త అధ్యాయం

### 17వ తేదీ సభకు భూమిపూజ చేసిన లోకేష్

**అమరావతి, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జగన్‌రెడ్డి అరాచకపాలనను అంతమొందించి, 5 కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంతో ఏకతాటిపైకి వచ్చిన తెలుగుదేశం- జనసేన- బిజెపి కూటమి రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోందని కూటమి నేతలు పేర్కొన్నారు.. ఈనె 17న పల్నాడుజిల్లా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వేదికగా నిర్వహించే భారీ బహిరంగసభ రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు దశ,దిశ నిర్దేశించబోతోందని అన్నారు.. నభూతో నభవిష్యత్ అనేవిధంగా బొప్పూడిలో నిర్వహించబోయే సభా ప్రాంగణం వద్ద బుధవారం ఉదయం టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ భూమిపూజ చేసి ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు.. ప్రాంగణం వద్ద పనులను ఆయన ప్రారంభించారు.

పొత్తు కుదిరిన తర్వాత నిర్వహిస్తున్న మొదటి సభ కావటంతో మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. 2014లో కూడ మూడు పార్టీలు కలిసి గుంటూరు జిల్లా నుంచే ఎన్నికల ప్రచారం ప్రారంభించి, విజయ దుందుభి మోగించాయి.. అదే సెంటిమెంట్‌తో ఇపుడు ఉమ్మడి గుంటూరు గడ్డపై నుంచి కూటమి శంఖారావం పూరించనుంది. ప్రధాని మోడీ, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ హాజరుకాబోతున్న సభకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాదిమంది ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తరలిరానున్న నేపథ్యంలో లోకేష్ నేతృత్వంలో మూడు పార్టీ ముఖ్యనేతలు , వివిధ కమిటీలతో భేటీ అయ్యి సభ ఏర్పాట్ల గురించి చర్చించారు.. సభా స్థలాన్ని టిడిపి, జనసే, బిజెపి నేతలతో కలిసి లోకేష్ పరిశీలించారు. 200 ఎకరాల సువిశాల ప్రాంగణంలో నిర్వహించే ఈ భారీ బహిరంగసభకు వచ్చే లక్షలాది ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపిఅధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణ, ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనంద్‌బాబు, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, బిజెపి నేతలు పాతూరి నాగభూషణం, యడ్లపాటి రఘునాధబాబు, వల్లూరి జయప్రకాష్,. లంకా దినకర్, శ్రీమన్నారాయణ, జనసేనపార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణం శివ శ్రీనివాస్, ఉమ్మడి కృష్ణా. గుంటూరు, ప్రకాశం జిల్లాల అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, గాదె వెంకటేశ్వరరావు, షేక్ రియాజ్, టిడిపి సీనియర్ నేతలు జీవి ఆంజనేయులు, నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌న, రామరాజు, పెందుర్తి వెంకటేష్, సత్యనారాయణ రాజు, మూడు పార్టీల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

**జగన్ సర్కారుకు కూకటివేళ్లతో పెకలిస్తాం: ప్రత్తిపాటి పుల్లారావు**

మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, టిడిపి-జనసేన-బిజెపి కూటమి జగన్ అరాచక ప్రభుత్వాన్ని కూకటివేళనతో పెకలిస్తుందని అన్నారు.. 17న జరగనున్న భారీ బహిరంగసభ కోసం యావత్ రాష్ట్ర ప్రజలు అతృతతో ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈసభలో రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఇవ్వటానికి ప్రధాని మోడీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ దిశానిర్దేశం చేస్తారని అన్నారు. కేంద్ర సహకారం లేనిదే రాష్ట్ర అభివృద్ధి జరగదని, అందుకే టిడిపి -బిజెపి-జనసేన కలవాలని ప్రజలు కోరుకుంటున్నారనిచెప్పారు.

బహిరంగ సభకు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు హాజరవుతారని బొప్పూడి సభ దేశంలోనే అతిపెద్ద భారీ బహిరంగ సభ కానుందని అన్నారు.

## నేడో.. రేపో షెడ్యూలు

>> ప్రధాన ఎన్నికల కమిషనర్ పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికల సంసిద్ధతపై సమీక్షనిర్వహించిన తర్వాత ఆయన మీడియాతోమాట్లాడారు. సుప్రీం ఆదేశాలను అనుసరించి 12న ఎస్‌బిఐ ఎన్నికల బాండ్ల డేటాను ఎన్నికల సంఘానికి అందించింది. 2019 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 15వరకూ మొత్తం 22,217 ఎన్నికల బాండ్లను జారీచేసామని, అందులో 22,030 బాండ్లను పలు రాజకీయ పార్టీలు ఎన్‌క్యాష్‌చేసుకుని నిధులు తీసుకు న్నా యని, మిగిలిన 187 బాండ్లను నిబంధనలప్రకారం రిడీమ్‌చేసి ప్రధాన మంత్రి జాతీయ సహాయనిధిలో నగదు జమచేసినట్లు ఎస్బీఐ వెల్లడించింది.

### వారం - వర్జ్యం

తేది: 14-03-2024,గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
పంచమి రా 11:27 , భరణి సా 4:55,
వ,తె 04:31 -6:04,
దు:1) ఉ 10:25 - 11:13, 2) మ 3:13-4:01
శుభసమయం ఉ.7:45-8:20,
రాహుకాలం - మ . 01:30-3:00 వరకు

### వార్తాఫలం

- **మేషం**:పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.
- **వృషభ**: ఋణాలు కొంత వరకు తీరుస్తారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.
- **మిథునం**:క్రయవిక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.విలువైన వస్తువులు జాగ్రత్త అవసరం.
- **కర్కాటకం**: వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. సూటిగా నడుచుకుంటారు.
- **సింహం**: క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. శుభకార్యాలు ఘనంగా చేస్తారు.
- **కన్య**: మిత్రుల నుండి కీలక సమాచారం అందుతుంది.వాహన భద్రత అవసరం.
- **తుల** : భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి. వస్త్ర, ఆభరణాలు, కొనుగోలు చేస్తారు.
- **వృశ్చికం**:నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.వాహన భద్రత అవసరం.
- **ధనుస్సు**: దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది.కీళ్లనొప్పులుబాధిస్తాయి.
- **మకరం** :రాజకీయ, కళా రంగాల, వారికి ప్రభుత్వం నుంచి ఆహ్వానాలు అందుతాయి.
- **కుంభం**:పనులు సజావుగా సాగుతాయో లేదో అన్న అభద్రతాభావం ఉంటుంది.
- **మీనం** :జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## నేడు టిడిపి రెండో జాబితా

>>కోసం అంతా రాజీపడ్డామని చంద్రబాబు పేర్కొంటూ, ఇది సమాజ హితం తప్పస్వార్థం కోసం కాదని అన్నారు. కలిసి నూతన ఒరవడిని సృష్టించాలనే పొత్తు పెట్టుకున్నామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఇదిలా ఉండగా, తమ తొలి జాబితాలో 94 మంది అభ్యర్థులను ప్రకటించటం జరిగిందన్నారు. టిడిపి, బిజెపి, జనసేన పొత్తులో భాగంగా సీట్లు సర్దుబాటు ఇప్పటికే పూర్తిస్థాయిలో కొలిక్కి వచ్చిందని తెలిపారు.

బిజెపికి 10 అసెంబ్లీ, 6 లోక్‌సభ, జనసేన పార్టీకి 2 పార్లమెంట్, 21 అసెంబ్లీ స్థానాలు ఖరారయ్యాయని తెలిపారు. కాగా, సుమారు 50 అసెంబ్లీ, 17 లోక్‌సభ స్థానాలకు టిడిపి తమ అభ్యర్థులను ప్రకటించనుంది.

ఎన్.హెచ్. చట్టం, 1956లోని సెక్షన్ 3G క్రింద అవార్డును ప్రకటించిన తర్వాత CALA ద్వారా జారీ చేయబడే రెండవ పబ్లిక్ నోటీసు యొక్క నమూనా

### పబ్లిక్ నోటీసు

**భూమి యజమానులు / దానిపై ఆసక్తి ఉన్న వ్యక్తుల కోసం పరిహారం మొత్తాన్ని చెల్లించడం మరియు జాతీయ రహదారి నిర్మాణం కోసం సేకరించిన భూమిని స్వాధీనం చేసుకోవడంలో ప్రచురించబడిన పబ్లిక్ నోటీసు**

భూయజమానులు / ఆసక్తి గల వ్యక్తులందరి దయతో కూడిన శ్రద్ధను ఆహ్వానిస్తున్నాము.ఈ క్రింది వార్తా పత్రికల వారికి తెలియజేస్తాము.

- అవార్డు నం. 12/2023 డిటి 7.7.2023 (సజ్జలదిన్నె గ్రామం)
  అవార్డు నం. 14/2023 డి.టి 7.7.2023 (చుక్కలూరు గ్రామం)
  అవార్డు నం. 15/2023 డిటి 19.7.2023 (పులి ప్రొద్దుటూరు గ్రామం)
  అవార్డు నం. 16/2023 డిటి 19.7.2023 ( కావేరి సముద్రం గ్రామం)
- 60 రోజుల వ్యవధిలో పరిహారం మొత్తాన్ని వసూలు చేయమని వారిని కోరడం, మరియు
- కింద సంతకం చేసిన వారికి సబ్జెక్టు భూమిని స్వాధీనం చేసుకోవాలని భూ యజమానులను అభ్యర్థించడం.

| క్ర.స. | ప్రచురించబడిన వార్తా పత్రిక పేరు | వార్తా పత్రిక యొక్క తేది |
|---|---|---|
| 1. | వార్త (తెలుగు) | 28.12.2023 |
| 2. | హన్స్ ఇండియా (ఇంగ్లీషు) | 28.12.2023 |

60 రోజుల నిర్దేశిత సమయం 25.02.2024న ముగిసింది.

తమ బ్యాంకు ఖాతా వివరాలను అందించిన భూ యజమానులకు సంబంధించి పరిహారం మొత్తం వారి సంబంధిత ఖాతాలకు జమ చేయబడింది. ఇంకా, ఈ సమయంలో అనంతపురంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని సంప్రదించిన వారికి కూడా చెక్కు చెల్లింపులు జరిగాయి. మిగిలిన భూ యజమానులకు పరిహారం మొత్తం చెల్లింపుకు సంబంధించి, పబ్లిక్ నోటీసు తేది : 20.12.2023 మరియు 25.12.2023 తేదీల ప్రకారం మొత్తము ఇప్పటికే టెండరు చేయబడింది. కాబట్టి వీలైనంత త్వరగా తమ చెల్లింపులను పొందడానికి అనంతపురంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని సంప్రదించవలసిందిగా వారికి మళ్లీ సూచించబడింది.

దీని ప్రకారం, భూ యజమానులు / ఆసక్తిగల వ్యక్తులందరూ స్వాధీనం చేసుకున్న భూమిని తక్షణమే అనంతపురంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి అప్పగించవలసిందిగా కోరుతున్నారు. లేని పక్షంలో ఎన్.హెచ్. చట్టం, 1956, సెక్షన్ ఈ, సబ్ సెక్షన్ (2) ప్రకారం పోలీసుల సహాయం తీసుకుంటారు.

**CALA & Joint Collector, ANANTHAPURAMU**

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తిరుపతి  fb.com/vaartha

Published from Tirupathi, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

14-3-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 43 పేజీలు: 10+4 వెల: 6.50


వెంకన్న ఆలయంలో ద్వారపాలకుల తలుపులకు బంగారుమలాం 6లో

'సీమ'లో ట్రాక్ మరమ్మతులతో పలు రైళ్ల రద్దు






# నేడో.. రేపో షెడ్యూలు



**●లోక్‌సభ ఎన్నికలకు రెడీ: సిఇసి రాజీవ్ కుమార్ ● గడువులోగా ఎన్నికల బాండ్ల డేటా విడుదల**

**జమ్ము,మార్చి 13:** ఎలక్టోరల్ బాండ్ల వివరాలను గడువులోపు బహిర్గతం చేస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ తెలిపారు. ఎస్‌బిఐనుంచి ఆ సమచారం అందిన అంశాన్ని ఆయన ధృవీకరించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి ఈనెల 15 సాయంత్రంలోగా వీటిని ఇసి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలి. ఇందుకు సంబంధించి ఎస్‌బిఐ ఇప్పటికే మొత్తం డేటాను ఎన్నికల సంఘానికి అందించింది. 2024 లోక్‌సభ ఎన్నికలు నిర్వహించేందుకు మేం సిద్ధంగా ఉన్నామని, స్వేఛ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికలు జరిగేలా చూస్తామని, ఈప్రజాస్వామ్య పండగలో ప్రతి ఒక్కరూ ఎంతో ఆసక్తిగా పాల్గొనాలని జమ్ముకాశ్మీర్‌తో సహా దేశవ్యాప్తంగా ఉన్న ఓటర్లందరికీ విజ్ఞప్తిచేస్తున్నట్లు రాజీవ్‌కుమార్ చెప్పారు. తప్పుడు వార్తలపై స్పందించేందుకు ప్రతి జిల్లాలో ఒక సోషల్‌మీడియా సెల్ ఏర్పాటుచేస్తున్నామని, అభ్యర్థులందరికీ సరైన భద్రతతోపాటు కేంద్ర బలగాలను కూడా మోహరింప చేస్తున్నట్లు తెలిపారు. జమ్ముకాశ్మీర్‌లో ఆన్‌లైన్ నగదు బదిలీపైనా పర్యవేక్షణచేస్తామన్నారు. ఈనెల 12నాటికి ఎస్‌బిఐ ఎన్నికల బాండ్ల డేటా అందించాల్సి ఉందని, ఆ వివరాలు మాకు చేరాయని, ప్రజలకు అన్ని వివరాలు వెల్లడిస్తామని, కమిషన్ అనేది పారదర్శకతకు ఎప్పుడూ అనుకూలమే. గడువులోగా దాన్ని బహిర్గతం చేస్తామని >>2

# జాతీయ స్థాయిలో ముందంజ వేశాం

- అన్ని రంగాలలో సమాంతర అభివృద్ధి, జాతీయ స్థాయిలో గుర్తింపు
- ప్రాధాన్యతా రంగాలలో పలు అవార్డులు
- వ్యవసాయ వృద్ధిలో ఆరోస్థానంలో రాష్ట్రం: సిఎం జగన్



**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్త :** రాష్ట్ర చరిత్రలోనే ఒక రికార్డుగా అయిదేళ్ల కాలంలో దాదాపు అన్ని ప్రాధాన్యతా రంగాల్లో జాతీయ స్థాయిలో ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్ ముందంజన నిలిచిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వాస్తవానికి అధికారం చేపట్టిన ఏడాది లోపలే కోవిడ్ ద్వారా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నా, సమర్ధవం తంగా ముందుకు అడుగులు వేసామన్నారు.ప్రతి రంగాన్ని సమాంతరంగా అభివృద్ధి చేస్తూ వచ్చామన్నారు. అన్ని రంగాలపైన ప్రత్యేక దృష్టిని పెట్టి మనం చేపట్టిన కార్యచరణ మంచి ఫలితాలను చూపించిందన్నారు. 2018-19 సంవత్సరంలో 11శాతం రాష్ట్ర స్థూల ఉత్పత్తి రేటుతో 14వ స్థానంలో ఉండగా, 2023 సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి రేటు 16.2 శాతానికి పెరగడం జరిగిందన్నారు. ఇప్పుడు మన రాష్ట్రం దేశంలో స్థూల ఉత్పత్తి నాలుగవ స్థానం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం సాధించిన పలు విజయాలపై సిఎం జగన్ అధికారులతో ప్రత్యేకంగా ప్రస్తావిం చారు. మనం సాధించిన విజయాలన్ని రాష్ట్ర ప్రజలందరికి తెలియాలన్నారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో జరిపిన వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక ప్రకారం. సులభతర వాణిజ్యంలో మన రాష్ట్రం 'అగ్రస్థానం' కైవసం చేసుకుందన్నారు. 2018-19 సంవత్సరంలో మన రాష్ట్ర వ్యవసాయ రంగ సమ్మిళిత వార్షిక వృద్ధిరేటు 8.3శాతంతో 12వస్థానంలో ఉండగా, ఈరోజున మన రాష్ట్రంలో 13శాతం వ్యవసాయరంగ సమ్మిళిత వార్షిక వృద్ధి రేటుతో 6వ స్థానంలో ఉందన్నారు. డాక్టర్ వైఎ స్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని రైతులం దరికి వర్తింపచేసిన మొదటి, ఏకైక రాష్ట్రం మన రాష్ట్రమేనన్నారు.13.05లక్షల మంది రైతులకు సేవలను అందిస్తూ మన రైతు భరోసా కేంద్రాలు ప్రపంచ బ్యాంకుచే ప్రశంసలు అందుకున్నాయి. సూక్ష్మనీటి పారుదల పద్ధతి అమలులో మన రాష్ట్రం రెండవ స్థానంలో ఉంది.దేశంలోని మొదటి 15 జిల్లాల్లో 6 జిల్లాలు మన రాష్ట్రం నుంచే ఉన్నాయి. భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐసిఎఆర్)- జాతీయ అరటి పరిశోధన సంస్థల నుండి ఎగుమతి కార్యకలాపాలకు గాను ఉత్తమ రాష్ట్ర అవార్డును మన రాష్ట్రం గెలుచుకుంది.2019 సంవత్సరానికి ముందు 387 మెట్రిక్ టన్నుల అరటిని ఎగుమతి చేయగా,నేడు 1.67లక్షల మెట్రిక్ టన్నుల అరటిని ఎగుమతి చేస్తున్నా మన్నారు. మన రాష్ట్రం మొత్తం చేపల ఉత్పత్తిలో 30శాతం వాటా,సముద్ర ఆహార ఎగుమతిలో దేశంలోనే ముందంజన నిలిచిందన్నారు. అందుకు ఫలితంగానే 2023 సంవత్సరంలో కేంద్ర ప్రభు త్వంచే ఉత్తమ సముద్రతీర అవార్డు ఏపికి దక్కింది. పుంగనూరు పశువులను సంరక్షిస్తు న్నందుకుగాను, శ్రీ వెంకటేశ్వర పశువిశ్వవిద్యాలయం, తిరుపతి భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐసి ఎఆర్) >>2

# వైఎస్సార్సీ జాబితా రెడీ

## 16న ఇడుపుల పాయలో విడుదల చేయనున్న సిఎం జగన్

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్త:**సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి,జనసేనతో కూడిన టిడిపి మహాకూటమిని దీటుగా ఎదుర్కోనే రీతిలో వైకాంగ్రెస్ వ్యవస్థాపకుడు, సిఎం జగన్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు.ఇప్పటి వరకు 12 జాబితాలుగా 71 మందికిపైగా అసెంబ్లీల అభ్యర్థులను 13మందికిపైగా ఎంపీ అభ్యర్థులు(సమన్వయకర్తలు)తో సిఎం జగన్ జాబితాలను విడుదల చేసారు.ఈ క్రమంలో మొత్తం 25 ఎంపి,175 అసెంబ్లీ అభ్యర్థుల తుది జాబితాన ఈ నెల 16న విడుదల చేసే దిశలో సిఎం జగన్ కసరత్తు పూర్తి చేసారు.తుది జాబితాను సిఎం జగన్ కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్దను విడుదల చేస్తారని వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది.ఈ జాబితాలో మార్పులు,చేర్పుల అనంతరం అభ్యర్థుల ఖరారైన వివరాలు ఉంటాయని తెలిపింది.తుది జాబితా సిద్ధమైన నేపథ్యంలో సిఎం జగన్ మార్పులు, చేర్పులు అనంతరం చోటు చేసుకున్న పార్టీలోని అసంతృప్తులపై దృష్టి పెట్టారు. నగిరి, సత్తెనపల్లి, నరసరావుపుటతో పాటు, గుంటూరు,ప్రకాశం జిల్లాల్లోని నాలుగు ఎస్సీ నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చిన అనంతరం పరిణామాలను ఆయన విశ్లేషిస్తున్నారు.మంత్రి ఆదిమూలపు సురేష్ కొండెపి నుంచి,అక్కడ సీటుపై నమ్మకం పెట్టుకున్న అశోక్‌బాబు వేమూరు నుంచి సమన్వయ కర్తలుగా ఉన్నారు.వీరికి స్థానికంగా ఉన్న నాయకత్వ శ్రేణులనుంచి మద్దతు లభింపచేసే దిశలో జగన్ ఆలోచన చేస్తున్నారు.మంత్రులు ఆర్కే రోజా,అంబటి రాంబాబులను వెన్నంటి ఉంటున్న అసమ్మతి సెగను చల్లార్చే దిశలో సిఎం జగన్ ప్రయత్నాలు చేస్తున్నారు.ఒంగోలు నుంచి పార్టీని వీడి టిడిపిలో చేరతానని ప్రకటించిన మాగుంట శ్రీనివాసులరెడ్డికి దీటుగా ఇప్పటికే అక్కడ అభ్యర్థిగా ఉన్న వైకాంగ్రెస్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి సునాయాస విజయానికి సీఎం జగన్ పావులు కదుపుతున్నారు.నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా నిలిచిన మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించిన వారిని ఇప్పటికే సిఎం జగన్ బుజ్జగించారు. అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించడానికి ముందు అభ్యర్థులందరికి సిఎం జగన్ ఆయా నియోజకవర్గాలో బలం, బలహీనతలకు సంబంధించి సమగ్ర సమాచారం అందిస్తారు.
అక్కడ మనం ఎలా గెలుస్తున్నామనే అంశాన్ని వివరిస్తారు.ఉత్తరాంధ్ర శ్రీకాకుళంలో మంత్రి ధర్మాన ప్రసాదరావుకు సంబంధించిన పలు అంశాలను సిఎం జగన్ ప్రస్తుతం చర్చిస్తున్నారు.ఈ జిల్లా నుంచి టిడిపి ఎంపీ అభ్యర్థి రామ్మోహననాయుడిపై గురిపెట్టి సిఎం జగన్ వ్యూహరచన కొనసాగుతుంది.విశాఖ అర్బన్ ప్రాంతంలో పార్టీ ఓటింగ్ శాతం ఎక్కువగానే ఉందని, గత ఎన్నికల్లో కన్నా మనకు ఇక్కడ ఓటింగ్ రావడమే కాకుండా అర్బన్, రూరల్ ప్రాంతాల్లో స్వీప్ చేస్తామనే ఆశాభావాన్ని సిఎం జగన్ వ్యక్తం చేసారు. రాష్ట్రంలో ఈ సారి ఎన్నికల్లో వైఎస్సార్సీ 52శాతానికి పైగానే ఓటింగ్ సాధిస్తుందని,అంతకన్నా ఎక్కువ రావడానికి వీలుగా ఇంటింటికి అయిదు సార్లు తక్కువ కాకుండా పర్యటించాలని సీఎం జగన్ క్యాడర్‌కు ఇప్పటికే కీలకాదేశాలు జారీ చేసారు.

# నేడు టిడిపి రెండో జాబితా

## మరో పదేళ్లు కేంద్రంలో బిజెపి అధికారం ఖాయం

### టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు వ్యాఖ్య



**అమరావతి, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన టిడిపి అభ్యర్థుల రెండో జాబితాను గురువారం విడుదల చేయనున్నట్టు టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రకటించారు. గురువారం సాయంత్రానికి తమ పార్టీ నుంచిపోటీచేసే అభ్యర్థుల రెండో జాబితాను ప్రకటిస్తామని బాబు వెల్లడించారు. అదేవిధంగా వీలైనంత వరకు ఎంపి స్థానాలనుంచి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను కూడ వెల్లడించనున్నట్టు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా, టిడిపి రెండో జాబితాలో ఎవరెవరికి చోటు దక్కుతుందో అనేది రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది.. రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన, బిజెపితో కలిసి పోటీ చేయనుందనే విషయం తెలిసిందే. ఇప్పటికే టిడిపి విడుదల చేసిన జాబితాల్లో 94 మంది అభ్యర్థులను ప్రకటించింది.. కాగా బిజెపి, టిడిపి, జనసేన కూటమిలో ఎవరి జాబితాను వారు ప్రకటిస్తారని చంద్రబాబు పేర్కొన్నారు. కాగా తాజాగా టిడిపి అధినేత చంద్రబాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ, యువత భవిష్యత్ బాగుండాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పాటుకావటం ఎంతో అవసరమని వ్యాఖ్యానించారు. ప్రజలు గెలవాలంటే, వైఎస్సార్సీ ఓడిపోవాల్సిందే అని అన్నారు. రాష్ట్ర హితం కోసమే పొత్తు పెట్టుకుని ఇచ్చి పుచ్చుకునే విధంగా వ్యవహరించినట్టు చంద్రబాబు పేర్కొన్నారు. మూడు పార్టీల్లో ఒకరు ఎక్కువైనా, మరొకరు తక్కువకాదని అన్నారు. సీట్లు రానివారు ఆశావహులు నిరాశచెందకుండా పొత్తు ధర్మాన్ని పాటించి సహకరించాలనిఅన్నారు. కష్టపడిన అందరికీ న్యాయం చేస్తామని, టిడిపికి ఎన్డీఏలో భాగస్వామిగా ఉండటం ఈ నాటిది కాదన్నారు.
కేంద్రంలో పదేళ్ల అధికారంలో ఉన్న బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తుందని చంద్రబాబు అన్నారు. వైఎస్సార్సీ విముక్త ఆంధ్రప్రదేశ్ ఏర్పాడాలనే లక్ష్యంకోసం పవన్‌కల్యాణ్ నిలబడ్డారన్నారు. ప్రజల కోసం, రాష్ట్ర భవిష్యత్ >>2

# టిడిపి రాజకీయం హాట్.. హాట్..

## విజయవాడ చేరిన కీలక నేతలు

**అనంతపురం, మార్చి 13 ప్రభాతవార్త బ్యూరో :** తెలుగు దేశం పార్టీతరుపున ఎన్నికల బరిలో దిగే అభ్యర్థుల రెండో జాబితాను గురువారం ప్రకటిస్తున్న నేపథ్యంలో టికెట్లు ఆశించే పలువురు టిడిపి నేతలు విజయవాడలో మకాం వేశారు. టికెట్ల కోసం ఎవరి స్థాయిలో వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి 14 శాసనసభ స్థానాల్లో 9 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. మరో ఐదు శాసనసభ స్థానాలకు, రెండు ఎంపి స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. రెండో జాబితాలో కొన్ని స్థానాలకైనా అనంతపురం జిల్లాకు సంబంధించి ప్రకటించే అవకాశం ఉంది. హిందూపురం లేదా అనంతపురం లోక్ సభ స్థానానికి బికె.పార్థసారథి పేరును రెండో జాబితాలో ప్రకటించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఎక్కువశాతం హిందూపురం లోక్ సభకే బికె.పేరును ఖరారు చేసే అవకాశం ఉంది.
అనంతపురం లోక్ సభ స్థానంకు సంబంధించి వాల్మీకి సామాజిక వర్గానికి సంబంధించిన అంబికా లక్ష్మినారాయణ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అంబికా లక్ష్మినారాయణ పేరుతో ఐవిఆర్ సర్వే కూడా తెలుగుదేశం నిర్వహించింది. బుధవారం అంబికా లక్ష్మినారాయణతోపాటు ఒక ఎస్కే యూనివర్సిటీ ప్రొఫెసర్ పేరు,మరో ఇద్దరు పేర్లు కూడా పరిశీలనకు వచ్చాయి. ఇక శాసనసభ స్థానం విషయాలకు వస్తే పుట్టపర్తికి పల్లె రఘునాథరెడ్డి కుటుంబంలో ఒకరికి పార్టీ అధిష్టాన వర్గం ఇవ్వనుంది. రెండో జాబితాలో పుట్టపర్తి స్థానం కూడా ప్రకటించడం ఖాయంగా కనిపిస్తోంది. తనకే టికెట్ కావాలని పల్లె రఘునాథరెడ్డి అడుగుతున్నట్లు, యూత్‌కు అవకాశం ఇవ్వాలన్నకారణంతో పల్లె రఘునాతరెడ్డి కోడలు పల్లె సింధూర లేదా ఆయన కుమారుడు కృష్ణ కిషోర్‌రెడ్డి పేరును టిడిపఅ ధిష్టాన వర్గం ప్రకటించే అవకాశంక నిపిస్తోంది. కదిరి శాసనసభ స్థానానికి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ లేదా ఆయన సతీమణి యశోధమ్మ పేరును కూడా రెండో జాబితాలో పార్టీ అధిష్టాన వర్గం అధికారికంగా ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. గుంతకల్లు శాసనసభ స్థానానికి మాజీ మంత్రి గుమ్మనూరు జయరామ్ పేరును ఖరారు చేసినట్లు కనిపిస్తోంది. జయరామ్ గుంతకల్లు స్థానిక నేతలు ఎక్కువగా వ్యతిరేకిస్తున్నప్పటికీ కర్ణాటకకు చెందిన కొందరు రాజకీయ ప్రముఖుల ప్రమేయంతో గుమ్మనూరు జయరామ్‌పేరును రెండో జాబితాలో ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. ధర్మవరం స్థానాన్ని టిడిపి తరుపున యువనాయకుడు పరిటాలశ్రీరామ్ ఆశిస్తున్నప్పటికీ ఆ స్థానం బిజెపికి కేటాయించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకే బిజెపి ధర్మవరం టికెట్టు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అనంతపురం అర్బన్ స్థానానికి మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వైకుంఠంప్రభాకర్‌చౌదరికి టికెట్టు ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రభాకర్ చౌదరి పేరును పార్టీ అధిష్టాన వర్గం ఆమోద ముద్రవేసినట్లు టిడిపి వర్గాలు చెబుతున్నాయి. ప్రభాకర్‌చౌదరి పేరు కూడా రెండో జాబితాలోనే వచ్చే అవకాశం ఉంది. అనంతపురం అర్బన్‌స్థానానికి అర డజన్ మంది టిడిపి నాయకులు టికెట్టు ఆశిస్తున్నప్పటికీ ప్రభాకర్‌చౌదరి పేరే అగ్రభాగాన ఉంది.

# 2018 గ్రూప్-1 రద్దు

## అప్పీలు చేస్తామన్న ఎపిపిఎస్సీ

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్(ఎపిపిఎస్సీ) 2018లో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీ క్షను ఎపి హైకోర్టు రద్దుచేసింది.ఈ మేరకు మెయిన్స్ మళ్లీ ఆరునెలల్లోపు నిర్వహించాలంటూ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. 2018లో 167 పోస్టులతో గ్రూప్ వన్ నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. ఎపిపిఎస్సీ.డిజిటల్ ఎవాల్యూయేషన్ తరువాత రెండు సార్లు మూల్యాంకన చేసారంటూ హైకోర్టుని ఆశ్రయించిన కొందరు అభ్యర్దులు.తాము నిబంధనల ప్రకారమే మూల్యాంకనం నిర్వహించామని ఎపిపిఎస్సీ వాదించింది.ఇరువర్గాల వాదనల అనంతరం మళ్లీ మెయిన్స్ నిర్వహించాల్సిందేనని జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఆదేశాలు ఇచ్చారు. ఈ సింగిల్ జడ్జితీర్పుపై అప్పీల్‌కు వెళ్లాలని ఎపిపిఎస్సీ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# ఎన్నికల విధుల్లోకి వలంటీర్లను రానీయొద్దు

## రాష్ట్ర సిఇఒకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికలు ఆసన్నమవడంతో గ్రామ,వార్డు వాలంటీర్లపై రాజకీయ పార్టీలు గురిపెట్టాయి.వీటికి వత్తాసుగా నిలిచే స్వచ్ఛంధ సంస్థలు ఆ దిశలో న్యాయపోరాటాలుచేస్తున్నాయి. ఎన్నికలకు వాలంటీర్లను వినియోగిస్తున్నారంటూ హైకోర్టులో మాజీ ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ సారధ్యంలోని సిటిజెన్ ఫర్ డెమోక్రసీ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ ఈరోజు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చింది.విచారణ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాదులు తమ వాదనలనువిన్పిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను ఇచ్చినా ప్రభుత్వం అమలు చేయడం లేదని హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు. పిటిషనర్ వాదనలపై స్పందిస్తూ ఈ అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఆదేశాలు జారీ చేస్తున్ననట్లు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తెలిపింది.

# బిజెపి రెండో జాబితాలో 72 మంది




**న్యూఢిల్లీ, మార్చి 13:** భారతీయమ జనతాపార్టీ లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల రెండో జాబితాను బుధవారం విడుదలచేసింది. అనేకమందిప్రముఖులు, కేంద్రమంత్రులు ఈ జాబితాలో ఉన్నారు. కేంద్రమంత్రులు నితిన్ గడ్కరీ, పియూష్‌గోయల్, అనురాగ్‌ఠాకూర్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తదితరులు ఈ జాబితాలో ఉన్నారు. మొత్తం 72 మంది పేర్లతో బిజెపి హైకమాండ్ జాబితానుప్రకటించింది. ఈ జాబితాలో పదిరాష్ట్రాలకు సంబంధించిన అభ్యర్థులున్నారు. వీరిలోకర్ణాటక, గుజరాత్; మహారాష్ట్ర అభ్యర్థులను కూడా కొందరినిప్రకటించింది. కర్ణాటక మహారాష్ట్రలనుంచి 20 మంది చొప్పున ప్రకటిస్తే గుజరాత్‌లో ఏడుస్థానాలు, హర్యానా, తెలంగాణ రాష్ట్రాల్లో ఏడు స్థానాల చొప్పున ప్రకటించింది. మధ్యప్రదేశ్‌లో ఐదు, ఢిల్లీ, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో రెండేసి స్థానాలు, త్రిపుర, దాద్రా నాగర్ హవేలి, డామన్ దయ్యూ స్థానాల్లో ఒక్కొక్కరు చొప్పున అభ్యర్థులను బిజెపి ప్రకటించింది. గతవారంలోనే బిజెపి 195 మంది అభ్యర్థులతో తొలిజాబితానుప్రకటించింది. తర్వాత రెండోసారి విస్తృత మదింపు తర్వాత జాబితాను బుధవారం విడుదలచేసింది. ప్రధానిమోడీ రెండోసారి కూడా వారణాసినుంచే పోటీచేస్తారు. అమిత్‌షా గుజరాత్‌లోని గాంధీనగర్‌నుంచి పోటీలో ఉంటారు. పార్టీ ఇప్పటివరకూ యుపిలో 51స్థానాలు, పశ్చిమబెంగాల్‌లో 20, మధ్యప్రదేశ్‌లో 24, గుజరాత్; రాజస్థాన్‌లో 15 చొప్పున విడుదలచేసింది. కేరళలో 12, తెలంగాణలో తొమ్మిది, అస్సాంలో 11, జార్ఖండ్, ఛత్తీస్‌ఘర్‌లలో 11 స్థానాలు చొప్పున ప్రకటించగా ఢిల్లీలోఐదు, జమ్ముకాశ్మీర్‌లో రెండు, ఉత్తరాఖండ్‌లోమూడు, అరుణాచల్‌ప్రదేశ్‌లో రెండు, గోవా, త్రిపుర, అండమాన్ నికోబార్, డామన్ దయ్యూల్లో ఒక్కొక్కస్థానం ప్రకటించింది. ముఖ్యమంత్రిపదవికి రాజీనామాచేసిన హర్యానా సీఎం తన శాసనసభ్యత్వానికి కూడా రాజీనామాచేసారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కర్నాల్ లోక్‌సభ స్థానంనుంచి పోటీచేస్తారు. పియూష్‌గోయల్ ముంబయినార్త్, అనురాగ్‌ఠాకూర్ హిమాచల్‌లోని హమీర్‌పూర్‌స్థానాల్లో పోటీచేస్తారు. ఇక బిజెవైఎం చీఫ్ తేజస్విసూర్య బెంగళూరుసౌత్, పార్టీ జాతీయ కార్యదర్శి పంకజ ముండే మహారాష్ట్రలోని బీడ్ నుంచి పోటీలో ఉంటారు. ఇక కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ నాగ్‌పూర్‌నుంచి కర్ణాటక మాజీ సీఎం బసవరాజ్‌బొమ్మై హావేరినుంచి పోటీచేస్తారు. అలాగే తూర్పు ఢిల్లీనుంచి హర్ష్ మల్హోత్రాను ప్రకటించింది.

వార్త

కోపం తెలివి తక్కువ తనంతో ప్రారంభమై, పశ్చాత్తాపంతో అంతం అవుతుంది.

-పైథాగరస్

# మిస్టరీగానే మిస్సింగ్ కేసులు


దేశంలో రోజురోజుకుపెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల సంఖ్యపట్ల ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ కేసుల దర్యాప్తుల్లో సంబంధిత అధికారులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు వెల్లువుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. భారత్‌లో అదృశ్యమవుతున్న వారిలో అధికసంఖ్యలో పిల్లలు, మహిళలు ఉండడం ఆందోళన కలిగించే అంశం. మహిళలను పూజ్యభావంతో చూసి, గౌరవించే భారతావనిలో గత మూడేళ్లలో పదిలక్షల అరవైవేల మంది మహిళలు, పిల్లలు అదృశ్యమయ్యారని ఇటీవలరాజ్యసభలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వివరించారు. ఒక గౌరవ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ విస్తుపోయే విషయా లు బయటపెట్టారు. జాతీయ నేర రికార్డుల బ్యూరో గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా గత మూడేళ్లలో రెండు లక్షల ఇరవైఒక్కవేల మంది బాలికలు అదృశ్యమైనట్లు మంత్రి వెల్లడించారు. తెలంగాణలో 2019-2021 వరకు ముప్పైనాలుగు వేల నాలుగు వందల మహిళలు, ఎనిమిది వేల మంది బాలికలు అదృశ్యమయ్యారు.ఇక ఆంధ్రప్రదేశ్ లో ఇరవైరెండువేల రెండువందల డెబ్బైఎనిమిది మంది మహిళలు, ఏడువేల తొమ్మిది వందల మంది బాలికలు అదృశ్యమయ్యారు. అదేకాదు అంతకుముందు పరిశీలించినా యేడాది యేడాదికి ఈ అదృశ్యాలు పెరిగిపోతున్నాయి. 2015-16 మధ్యకాలంలో బాలలు అదృశ్యమైన సంఘటనలు పదహారు శాతం పెరిగినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. అయితే కేంద్ర మంత్రి రాజ్యసభలో వివరించిన వివరాలు విబేధిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ కొంతమేరకు వివరణ ఇచ్చారు. అదృశ్యమైన వారిలో అధిక శాతం తిరిగి వస్తున్నారని, వారు అలా తిరిగి వచ్చిన విషయాన్ని బాధిత కుటుంబాలు పోలీసులకు తెలియచేయకపోవడం వల్ల రికార్డుల్లో అదృశ్యాల సంఖ్య అంతగా పెరిగిపోతున్నదని వివరించారు. అంకెలు అంత వాస్తవం కాకపోయినా మిస్సింగ్ కేసులు పెరిగిపోతున్న మాట మాత్రం వాస్తవం. అందుకు రకరకాల కారణాలున్నాయి. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితులను అర్థం చేసుకున్న దేశంలోని అనేక హైకోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నా యి. అదృశ్యమైన వారికోసం ఆ కుటుంబ సభ్యులు ఏళ్లతరబడి కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నారు. అనారోగ్యంతోనో, ప్రమాదాల్లోనూ ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కానీ కాలం గడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర ఒత్తిడులతో క్రమేపీ ఆ బాధ మరిచిపోతారు. ఆ వ్యక్తి లేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ ఆ వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్ని వర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుచుకొని కార్యక్రమాలు చేసుకుంటుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైపోతే నెలల తరబడి, ఏళ్ల తరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతన మాటల్లో వర్ణించలేం. చనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు. ఎలాంటి కష్టాల్లో ఉన్నారో, తిరిగి వస్తారో, రారో తదితర ఆలోచనలతో ఆ కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎందరో అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాలు దాటిపోతున్నా ఆచూకీ దొరకకుండా పోతున్నది. గుడులు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతి స్వామికి, బాబాకు మొక్కుతున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. ఇందుకు ఎంత డబ్బు వెచ్చిస్తున్నారో చెప్పలేం. ఎన్నో కేసులు పోలీసుల దృష్టికి రాకుండాపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో యువతులు అదృశ్యమైనప్పుడు తమ కుటుంబ ప్రతిష్టకు ఎక్కడ భంగం కలుగుతుందోననే భయంతో పక్కవారికి కూడా తెలియకుండా జాగ్రత్తలు పడుతున్న సంఘటనలు కోకొల్లలు. యువతి అదృశ్యమై తిరిగి వచ్చినా వివాహ తదితర విషయాల్లో సమస్యలు వస్తాయని నోరు విప్పలేకపోతున్నారు. అయితే నమోదు అయిన కేసుల్లో కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడం లేదు. వారికి ఉన్న పనులు, ఒత్తిడి, ప్రాధాన్యత దృష్ట్యా వీటిపై దృష్టి సారించలేకపోతున్నారు. అసలే సిబ్బంది కొరతతో ఉన్న పోలీసు విభాగానికి ముఖ్యంగా నేరాలతోపాటు విఐపి భద్రత లాంటి కార్యక్రమాలు పెరగడంతో వీటిపై శ్రద్ధచూపలేకపోతున్నారు. విఐపి కుటుంబ సభ్యులు ఎవరైనా మిస్స్ అయినప్పుడు పట్టించుకొని దర్యాప్తు చేస్తున్నా ఫలితం రావడం లేదు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకట స్వామి మనువడు అదృశ్యమైన కేసులో రాష్ట్ర పోలీసు కానీ, సిబిఐ అధికారులు కూడా ప్రతిష్టాకరంగా తీసుకొని దర్యాప్తు చేసినా ఇప్పటికీ చిన్న క్లూ కూడా కనుగొనలేకపోయారు. ట్రాన్స్‌పోర్టు విభాగంలో పదవీ విరమణ చేసిన అడిషనల్ కమిషనర్ సైదులు అదృశ్యమైపోయారు. ఇప్పటికీ ఆచూకీ లేదు. అంతకుముందు కరీంనగర్ జిల్లాలో ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్ కుమారుడితోసహా అదృశ్యమైపోయారు. ఇలా ఎందరో అదృశ్యమైపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరం అనుకుంటే చట్టంలో మార్పులు చేయాలి. పోలీసు శాఖలో దీనికో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా వ్యవస్థపైనే విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది.

వాస్తవికత లేని కల మూర్ఖుల స్వర్గం లాంటిది. నిద్రపోతూ ఉన్నంతవరకూ అక్కడ ఏదైనా సాధ్యమే.



లోవెల్

చదువుకు క్రమశిక్షణ కూడా తోడైతే బంగారానికి తావి అబ్బినట్లుగా ఉంటుంది.



సర్వేపల్లి రాధాకృష్ణన్

## ప్రజావాక్కు



### అరుణాచల్‌పై చైనా పాత పాట

ఇదేదో పని గట్టుకొని ఆడేనాటకంలా ఉంది.ఒకపక్క పాక్ ఏమో కాశ్మీర్ మాదే అంటుంది. ఇంకో పక్క చైనా ఏమో అరుణాచల్‌ప్రదేశ్ మాదేఅంటుంది.రెండు దేశాలు భారత్‌ను టార్గెట్ చేశాయా అనిపిస్తోంది. భారత్‌లోని ఇరవై తొమ్మిది రాష్ట్రాలు భారత్ భుభాగమే. ఈ విషయాన్ని రెండు దేశాలు గమనిస్తే చాలు. అసలు ఎందుకు వాటికి ఇటువంటి బుద్ధిపుడుతుందో చెప్పలేం. భారత్ స్థితిని చూసి ఓర్వలేక ఇటు ప్రచ్ఛన్న యుద్ధం చేస్తున్నాయా అనే విషయం తెలియ లేక ఉంది. కాశ్మీర్ కోసం పాక్, భారత్‌తో యుద్ధం చేసి తగిన మూల్యం చెల్లించుకుంది. ఇక చైనా తనపంచశీల ఒప్పందాన్నే నీరుగార్చింది. వాస్తవంగా ఈ రెండు దేశాలకు బుద్ధిలేదు. భారత్ అంటే గిట్టనట్లుగా కనిపిస్తున్నాయి. ఆసియా ఖండంలో ఉంటూనే సఖ్యత,సహకారం పెంపొందించుకోవాల్సిందిపోయి వివాదాలు సృష్టిస్తున్నాయి. పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పినా తన తీరు మార్చుకోకపోవడం శోచనీయం.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

### బొగ్గు కార్మికుల పెన్షన్ పెంచాలి

దేశవ్యాప్తంగా దాదాపు ఆరు లక్షలమంది బొగ్గు పెన్షన్ దారులకు కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం-1998 ప్రకారం కనీస పెన్షన్‌రూ.350 నిర్ణయించబడింది.ఇరవైనాలుగు సంవత్సరాల నుంచి జాతీయ కార్మిక సంఘాలు, బొగ్గు విశ్రాంత ఉద్యోగులసంక్షేమ సంఘాల ఆందోళనలఫలితంగా కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ వారి ట్రస్ట్ బోర్డు ప్రతిపాదనమేరకు కనీసపెన్షన్ రూ.1,000లకు కేంద్ర ప్రభుత్వంఆమోదంతెలిపింది.నేటికాలంలో వెయ్యి రూపాయలతో పెన్షన్ దారుల కనీస అవసరాలు తీరేనా? ఇట్టి పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించే వృద్ధాప్య పెన్షన్ రెండువేల రూపాయల కన్నా తక్కువ ఉండటం విస్మయం కలిగిస్తుంది.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### రైతు సమస్యలను పట్టించుకోండి

ప్రపంచవ్యాప్తంగా రైతులు ఎందుకు రోడ్డు ఎక్కుతున్నారు అని ఆలోచించుకోవాల్సిన సందర్భం ఇది. ఐరోపాలో ఒకప్పుడు కూరగాయల సంక్షోభంఒకవైపు, యుద్ధమేఘాలు మరోవైపు, భారతదేశవ్యాప్తంగా 30నెలలపాటు సాగిన మహారైతు ఆందోళన తెలియపరిచేది ఏమిటి? రైతుల డిమాండ్లను నెరవేర్చి వారి సమస్యలను వెంటనే తీర్చాలి.

-ఎన్.సూర్యప్రకాశ్, నల్గొండ జిల్లా

### ఒంటిపూట బడులు నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒంటిపూట బడులపై స్పష్టత ఇంకా రాలేదు. తెలంగాణరాష్ట్రంలో మార్చి15వ తేదీ నుంచి ఒంటిపూట బడులు ప్రారంభమవుతున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పటి నుంచి అనే చర్చ మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఒంటిపూట బడులపై అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు.ఒంటిపూట బడుల గురించిపూర్తిస్థాయిలో స్పష్టత రావాల్సి ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఎండలు పెరుగుతుండడంతో విద్యార్థులు వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉంది. వెంటనే ఒంటిపూట బడులునిర్వహించాలని పలు ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు అధికారులకు వినతి పత్రం అందచేశారు.ప్రభుత్వం విద్యార్థుల క్షేమం గురించి ఆలోచించాలని, ఒంటిపూట బడులపై వెంటనే ప్రకటన చేయాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### మంచినీళ్ల వ్యాపారం పేరిట అక్రమ దందా

రాష్ట్రంలో మినరల్ వాటర్ పేరిట కోట్ల రూపాయల అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. పల్లెలు, పట్టణాలు, నగరాలలో గుర్తింపు లేని వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకువచ్చి ప్రజలఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్లవ్యాపారం నడుస్తుంది. అధికారులు కూడా మామూళ్లకి ఆశపడి ఈ వాటర్ ప్లాంట్లవైపు చూడడంలేదు. ఒక్కో వాటర్ క్యాన్‌కి రూ.20 నుండి ర.30 వరకు వసూలు చేయడం జరుగుతుంది. మినరల్ నీళ్ల తాగడం వల్ల కీళ్ల నొప్పులు, అనారోగ్యం బారిన పడుతున్నారు. వాటర్ క్యాన్‌లను శుభ్రం చేయకపోవడం వల్ల అడుగుభాగంలో నాచు లాంటి పచ్చని పదార్థం పేరుకుపోయి ఈ నీళ్ల ప్రజలు తాగడానికి వాడడం వలన విరోచనాలు కావడం జరుగుతుంది.

–కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రోడ్ల దుస్థితి

రాష్ట్రంలో రోడ్లు ఎంతో అధ్వాన్నంగా, దారుణంగా ఉన్నాయి. ప్రమాణాలు పాటించని నాణ్యతలేని రోడ్ల నిర్మాణాలు కారణంగా రోడ్లన్నీ కంకర తేలిపోయి గుంతలతో నిండిపోయాయి. ద్విచక్ర వాహనచోదకులు,ఆటో ప్రయాణికులు నరకాన్ని చూస్తున్నారు. మంచి ప్రమాణాలతో ఆధునిక సాంకేతికతను జోడించి రోడ్ల నిర్మాణం, విస్తరణ జరిగినప్పుడే ప్రజలకు ఊరట.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# తాయిలాలు కాదు గెలవడానికి నిజాయితీ ముఖ్యం

*కళ్లకు గంతలతోటే న్యాయదేవత పనిచేస్తున్నట్లు అనిపిస్తుంది కానీ, న్యాయం చేయడంలో లోపం ఎక్కడా చేయదు. ఓటర్ కూడా ఏమీ చూడనట్లే ఉంటాడు కానీ, ఓటు వేసేటప్పుడు నిస్సారిన కళ్లతో తాను కోరుకున్న పార్టీకో నాయకుడికో ఓటు వేసి నిజాయితీగా ఉండే రీతితో ఉండటం ఎన్నోసార్లు చూశాం. అందుకే గెలవబోతున్నట్లుగా ఉన్న వాతావరణాన్ని ఎన్‌డిఎ ఆర్భాటపు ప్రచారాలతో చెడగొట్టుకోకూడదు. అదేవిధంగా ఇండియా కూటమి వచ్చిన అవకాశాలను ప్రతిసారి జారవిడుచుకొని పరుగుపందెంలో వెనకబడకూడదు. గెలవటం ముఖ్యం కాదు. గౌరవ ప్రదంగా ప్రజల విశ్వాసాన్ని రెట్టించిన రీతిలో గెలిచినప్పుడే ఎవరు గెలిచినా, దేశం దేదీప్యమానంగా వెలిగిపోతూనే ఉంటుంది.*



రావులపాటి సీతారాంరావు

రాబోయే లోక్‌సభ ఎన్నికలు అనుకున్నట్లు సజావుగా ప్రధానిగా మోడీనే ఎన్నిక చేసేట్లు జరిగితే ఇండియా ప్రకాశవంతంగా వెలుగుతుంది అనుకోటానికి ఆస్కారం ఉంది. ఇప్పటి అంచనాలు సర్వేలూ అన్నీ మోడీకి, ఎన్.డి.యేకే అనుకూలంగా ఉన్నాయి. కనీసం 370 సీట్లయిన తప్పకుండా రావాలి అని ఎన్‌డియే ప్రభుత్వం పదేపదే చెప్పటంలోనే కొంచెం తేడా కొట్టున్నది. నిజానికి ఇండియా ప్రతిపక్ష కూటమి కకావికలంతో సతమతమవుతున్నది. ఆయారామ్, గయారామ్‌ల ప్రతినిధి బీహార్ నితీష్‌కుమార్ పోనూ పోయాడు, మళ్లీ ఎన్‌డియేలోకి రానూ వచ్చాడు. వెస్ట్‌బెంగాల్ మమతా బెనర్జీకి ప్రతిపక్షాలకు సపోర్టు అంటూనే తన పనేదో తను చేసుకొనిపోతూ సీట్ల విషయంలో అన్నీ నావే అంటున్నది. శివసేనకు ఒకప్పుడు కంచుకోట అయిన మహారాష్ట్ర బీటలు వారి నాయకులు తలా ఒకదారి పట్టారు. ఎవరు ఎక్కడ ఎప్పుడు జంప్ చేస్తారో ఊహించటం కష్టం. శరద్‌పవార్ గాలి మోడీ ఆధ్వర్యంలోని బిజెపి తీసేయటంతో విస్తుపో యిన అతను చిన్నాభిన్నమయిన పార్టీతో బిజెపి కూటమికి సవాలుగా మారే పరిస్థితి లేనేలేదు. ఢిల్లీలోని ఆప్ పార్టీ ఇ.డి, సిబిఐలను ఎదుర్కోలేక సతమతమవుతున్నది. బిజెపి ప్రతిపక్షంగా ఉన్న ఇలాంటి పార్టీల ప్రస్తుత పరిస్థితి ఎన్‌డియె కూటమికి అనుకూలంగానే ఉన్నట్లు కనపడుతున్నది. అయినా సరే ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి, టిడిపి, జనసేనలతో కలిసి కూటమిగా ఏర్పడటం, ఒరిస్సాలో అదే రకమైన ఆలోచనలతో ఉండటం, తెలంగాణా కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలలో మాదిరి ప్రతికూల గాలి వీస్తుందేమోనన్న శంకతో ఈ మధ్యకాలంలో మరింత తమకూటమిని బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తున్నది.మా టార్గెట్ 400, ప్రస్తుతం 370 సీట్లు పక్కా అంటున్న ఎన్‌డిఎ విశ్వాసం దెబ్బతీసే సూచనలు పసిగట్టి ఆ విధంగా వారి నాయకులు అంటున్నారా అన్న అనుమానం నిత్య సందేహపరులకు కలుగుతున్నది. కొందరు విదేశీ జర్నలిస్టులు పనిగట్టుకొని మోడి విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నంలో ఉన్నట్లు ఈ కింది రాతలు చూస్తే అర్థం అవుతుంది. దేనియల్ మార్కే ఫారిన్ ఎఫైర్స్ జర్నల్‌లో (2023 జులై, ఆగస్టు సంచికలో) రోల్ మోడల్‌గా లార్జెస్ట్ డెమా క్రసీ, థర్డ్ వరల్డ్ కంట్రీస్‌కు వున్న ఇండియా గత పది సంవత్సరాల నుంచి ఎలక్టోరల్ ఆటోక్రసీగా మారుతున్నది. మోడీ భారతీయ జనతాపార్టీ ఇండియాతో ముడిపడి ఉన్న 'లిబరిలజమ్' పోనుపోను సందేహాస్పదంగా (డూబియస్)గా




మారుస్తున్నది అని విశ్లేషించడం నిస్సందేహంగా మోడీ ఇమేజీని దెబ్బతీసే ప్రయత్నంలో ఒక భాగంగా చెప్పక తప్పదు. కావాలని పనిగట్టుకొని పార్లమెంటును రబ్బర్ స్టాంప్‌గా మార్చారని, బ్యూరోక్రాట్లను పొలిటిసైజ్ చేస్తున్నారని దుష్ప్రచారం కావిస్తుండటం గమనార్హం. అయోధ్యలో శ్రీరామ దేవాలయ నిర్మాణంతోపాటు పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ) అమలులోకి తేవటాన్ని కూడా ప్రభుత్వంలో ఉన్నపార్టీకి ఇబ్బంది కలిగించే రీతిలో ప్రచారం చేయబూనుకోవడం చూస్తుంటే ఫారిన్ జర్నలిస్టులకు ఊపందించే కార్యక్రమంలో మతపరమైన శక్తులు పార్టీలు ఉన్నాయా అన్న అనుమానం ఎవరికైనా కలుగక మానదు.బహుశా ఇలాంటి పరిణామాలను దృష్టిలో పెట్టుకొని మరింత బలపడే ప్రయత్నం చేయడం ఎన్.డి.ఎ చేస్తుండొచ్చు. ప్రతిపక్షాలు ఇలాంటి సందర్భాలలోనే ఎన్నికల పోరాటం వేరు కానీ జాతిగా మేమంతా ఒకటే అన్న ప్రగాఢమైన సంకేతాలు ఇచ్చినప్పుడే దేశభద్రతకు ముప్పు ఉండదు. ఎన్నికలు వస్తాయి,పోతాయి గెలుపు ఓటుములు ప్రతీసారి ఒకే పక్షాన ఉండవు అన్న దూరదృష్టితో ఎన్నికలలో తమశక్తియుక్తులను అటు విపక్షాలూ, ఇటు ప్రభుత్వంలోని పక్షాలూ ప్రయోగించినప్పు డే జాతికి గౌరవం ఉంటుంది. భారతదేశం శక్తివంతంగా మారుతుంది. కొత్తగా గ్యారంటీల పథకాల ప్రకటనలతో ఏ పార్టీ ముందుకొచ్చినా ప్రజలు తేలిగ్గా నమ్మరు.ప్రభుత్వంలో ఉన్న పార్టీ ఏవిధంగా అంతకుమునుపు ఇచ్చిన హామీలు పూర్తి కావించింది అని ఇటు రాష్ట్రాలలోనైనా, అటు కేంద్రపరంగా అయినా నిశితంగా గమనించి, నిర్ధారించిన తర్వాతనే ఓటు హక్కును వినియోగించుకుంటారన్న సంగతి విస్మరించకూడదు. నమ్మబలకడం వేరు, నమ్మకంగా చేయడం వేరు.ఆ తేడాను గమనించకుండా పార్టీలు ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తే ఇవ్వాలగాకపోయినా రేపైనా ప్రజలు ఉట్టుట్టి ప్రచారాలు డొల్లతనాన్ని సమయం,సందర్భం చూసి తిప్పి కొట్టారు. తాయిలాలు ఎన్నితీసుకున్నా సగటు ఓటర్ ఇంగి తజ్ఞానాన్ని ఓటు వేసేటప్పుడు కోల్పోడు.నిన్నగాక మొన్న జరిగిన కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను, 2004లో 'ఇండియా షైనింగ్' నినాదంతో ఎన్నికలలోకి వెళ్లినఎన్.డిఏ ఎదురు దెబ్బలు తినటం చూసాం. అదేవిధంగా 2014లో యు.పి.ఏ కూటమి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలలో కోలుకో లేని దెబ్బతినడం కూడా చూశాం. కళ్లకు గంతలతోటే న్యాయదేవత పనిచేస్తున్నట్లు అనిపిస్తుంది కానీ, న్యాయం చేయడంలో లోపం ఎక్కడా చేయదు.ఓటర్ కూడా ఏమీ చూడనట్లే ఉంటాడు కానీ, ఓటు వేసేటప్పుడు నిస్సారిన కళ్లతో తాను కోరుకున్న పార్టీకో నాయకుడికో ఓటు వేసి నిజాయితీగా ఉండే రీతితో ఉండటం ఎన్నోసార్లు చూశాం. అందుకే గెలవబోతున్నట్లుగా ఉన్న వాతావరణాన్ని ఎన్‌డిఎఆర్భాటపు ప్రచారాలతో చెడగొట్టుకోకూడదు. అదేవిధంగా ఇండియా కూటమి వచ్చిన అవకాశాలను ప్రతిసారి జార విడుచుకొని పరుగుపందెంలో వెనకబడకూడదు. గెలవటం ముఖ్యం కాదు. గౌరవ ప్రదంగా ప్రజల విశ్వాసాన్ని రెట్టిం చిన రీతిలో గెలిచినప్పుడే ఎవరు గెలిచినా, దేశం దేదీప్యమానంగా వెలిగిపోతూనే ఉంటుంది. •

# ఉపశమనం లేని ఉద్దానం కిడ్నీ విషాదాలు

బద్రి కూర్మారావు

గత 25 ఏళ్లుగా శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంత కిడ్నీ వ్యాధి మరణాలతో సతమతమౌతుంది. ఒకప్పుడు వామపక్ష ఉద్యమాల త్యాగాలతో తడిచిన నేల, నిత్యం పేదరికంతో పొట్టకూటి కోసం దేశవిదేశాలకు వలసపోతున్న ఈ ప్రాంత వాసులు నేడు కిడ్నీ వ్యాధుల బారినపడి వేల సంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఇచ్చట నుండి అండమాన్ దీవులు, గుజరాత్, భిలాయిలకు వలసపోయిన వారిని కూడా ఈ వ్యాధి విడిచిపెట్టడం లేదు. ఇది ఉద్దానం అంతా నిశ్శబ్ద మరణ శాసనంగా మారింది. ఉద్దానంలో పిల్లలు, పిల్లను కోల్పోయిన తల్లి దండ్రులు ఇలా 7 సంవత్సరాల వయస్సు నుండి 60 సంవత్సరాల పైబడినవారు స్త్రీ,పురుష బేధం లేకుండా నిత్యం చావు డప్పు మోగుతూనే ఉంది.ఈ వ్యాధిని 'క్రోనిక్ కిడ్నీ డీసీజుగా'ను 'ఉద్ధానం నెఫ్రొపతి'గాను పిలుస్తున్నారు. ప్రజాసంఘాలు, రచయితలు, స్వచ్ఛంధ సంస్థల అవగాహన సదస్సులు, పత్రికలు,మీడియా, ప్రజానాయకులు వంటివారి రాకతో ప్రభుత్వంలో కదలికవచ్చి జాతీయ, అంతర్జాతీయ వైద్యుల పరీక్షలు చేసిన కారణాలేమి ఇదమిద్దంగా ఇప్పటికీ తెలియడం లేదు. త్రాగేనీరా? బి.పి.,షుగర్ వ్యాధులా? పంటలకు కొట్టే పురుగుమందులా? ఆహారమా?ఏదీ నిజ నిర్ధారణ కాలేదు. అటు ఇచ్ఛాపురం నుండి ఇటు టెక్కలి మండలం వరకు గల ఉద్ధానం గ్రామాలలో ఈ సమస్య తీవ్రతరంగా ఉంది. గత 25సంవత్సరాలుగా 35 వేల మరణాలు సంభవించాయని సర్వేలు చెబుతున్నాయి. సాక్షాత్తు టెక్కాలి నియోజకవర్గ శాసనసభ్యులు రేవతీపతి, పాలాసనియోజకవర్గ యువ శాసనసభ్యులు జుత్తు జగన్నాయకులు మరికొంత మంది సర్పంచ్‌స్థాయి నుండి మిగతా స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు,కళాకారులు కూడా బాధితుల్లో ఉన్నారు. భర్త కోసం భార్యలు కిడ్నీదానం చేసినా దక్కని భర్తలు, కొడుకు కోసం కిడ్నీ దానం చేసినా ప్రాణాలు దక్కించుకోని తల్లిదండ్రులు ఉన్నారు. ఇటీవల ప్రభుత్వాలు స్పందించి ఉద్దానం సుజలధార (మంచినీటి పథకం)తో పాటు పలాసలో కిడ్నీ వ్యాధుల పరిశోధన కేంద్రం నెలకొల్పారు. కవిటి,




సోంపేట, హరిపురం, పలాస, టెక్కాలి,పాలకొండ, పార్వతీపురంలో డయాలసిస్ కేంద్రాలు నెలకొల్పినా అచ్చట పూర్తిస్థాయి వైద్యులు లేరు. వ్యాధి ముదిరి మంచాన పడిన డయాలిసిస్ రోగులకు ఉచిత మందులు నెలకు రూ. 10,000/-లు ఇస్తున్నా ఇది వారి మరణాన్ని నివారించలేకపోతున్నది. ఇటీవల ఈ వ్యాధి రాష్ట్రంలో పార్వతీపురం, మన్యం జిల్లా (సీతానగరం, నిడగల్లు) అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం కొండపాలెం, ఎన్.టి.ఆర్. జిల్లా ఎ. కొండూరు, తిరువూరు, గంపల గూడెం, మైలవరం వంటి ప్రాంతాలలోని దళితవాడలు, గిరిజన తండాలలోను,ప్రకాశం జిల్లా కనిగిరి వంటి ప్రాంతాలలో వ్యాపించి నిత్యం మరణ మృదంగం మోగిస్తుంది. ఈ వ్యాధి బారిన పడి నిత్యం సగటున రోజుకొకరు, వారానికికొకరు కొన్ని గ్రామాలలో నెలకు ఒకరు చొప్పున మరణిస్తూనే ఉన్నారు. కవిటి మండలం,సహలాలు పుట్టుగ, కపాసకుద్ది, బి.గొణగపుట్టుగ, డి. గొణగ పుట్టుగ, రాజపురం, మందసా మండలం లోహరి బంద, లింబిగాం. బహడపల్లి, నారాయణపురం, భేతాళ పురం, పలాసమండలం, గురుదాసుపురం, రంగోయి, బొడ్డుపాడు, గొల్ల మాక్నపల్లి, వజ్రపు కొత్తూరు మండలం అక్కుపల్లి, గునుపల్లి, బైపల్లి, సైనూరు. మురహరిపురం గ్రామాలలో నిత్యం మరణాలతో మండుతున్న ఈ ప్రాంతంలో ప్రభుత్వంశాశ్వత చర్యలు ఇప్పటివరకు చేపట్టలేదు. రాబోయే తరాలను ఈ వ్యాధి నుండి కాపాడడానికి తీసుకొనే చర్యలేమిటో తెలియడం లేదు. ఎంతమంది ఈ వ్యాధితో బాధపడుతున్నారో సర్వేచేపట్టలేదు.కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్ధానం ప్రాంతంలో ప్రతి గ్రామంలో వ్యాధిగ్రస్తులను గుర్తించాలి. పరీక్షలు జరిపించి ముందుగానే ఈ వ్యాధిబారిన పడకుండా చర్యలు చేపట్టాలి.సీరమ్ క్రియాటిన్ రేటు తక్కుగాఉన్నవారికి కూడా ఉచితంగా పౌష్టికాహారం, మందులు ఇస్తే వారి ఆయుర్ధాయం పెరుగుతుంది. అలాగే మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. పరిశోధనకేంద్రంలో వెంటనే పరిశోధనలు ప్రారంభించి వ్యాధికి కారణాలు తెలియజేయాలి. ఈ ప్రాంతంలో ఈ సమస్య పూర్తిగా తొలిగిపోయేంత వరకు ప్రజలలో నిత్యం అవగాహన సదస్సులు నిర్వహించి భావితరాలను కాపాడాలి. సమస్య వచ్చిన తరువాత ఇచ్చిన ఆర్థిక సహాయాలు కంటే సమస్య రాకుండా ముందుగానే మేల్కొవాలి. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని తీవ్రమైన విషయంగా పరిగణించాలి. ఈ ప్రాంతం మరో శ్రీలంకలా కాకుండా చూడాలి. •

# ఉద్యోగుల సమస్యలకు సరైన పరిష్కారమేది?

మేకిరి దామోదర్

ప్రభుత్వాల పాలనను ప్రజలచెంతకు చేర్చుకుంటూ అభివృద్ధి, సంక్షేమ పాలనా విధానాల అమలులో కీలక భూమిక పోషిస్తూ, పారదర్శక పనితీరుకు ఈ సమాజమనే శారీరక వ్యవస్థకు గుండెకాయ లాంటి వారుగా వ్యవహరిస్తారు ఉద్యోగులు.వారి సమస్యలను గత ప్రభుత్వం హామీ ఇచ్చికూడా, ఏ ఒక్కటి పరిష్కరించకుండా అణచివేత, ఒత్తిడి పెంచింది.అంతేకాదు ప్రజల్లో ఉద్యోగులకు ఎక్కువ జీతాలు ఇస్తున్నామని దుర్మార్గంగా దుష్ప్రచారానికి తెర లేపింది. ఆ వేళ ప్రతిపక్షంగా ఉన్న నేటిపాలకులు ఉద్యోగుల అన్ని సమస్యలు మొమ అధికారం చేప్టిన వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారం చేపట్టగానే ప్రభుత్వ ఉద్యోగులందరికీ, పెన్షనర్లు అందరికీ నాలుగేళ్ల తర్వాత ఫిబ్రవరి నెల వేతనాలను ఒకటో తారీకు చెల్లించడం అభినందనీయం. అయినప్పటికీ ఇంకా ఉద్యోగుల చాలా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సతమతమవుతున్నారు. జనవరితో కలిపితే నాలుగు (4) కరవు భత్యం (డీఏ)లు పెండింగ్లో ఉన్నాయి. వాటికోసం ఏడాదికి పైగా ఎదురు చూస్తున్నారు. అదే విధంగా ట్రెజరిల్లో ఆమోదం పొంది రెండేళ్లుగా ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న జిపిఎఫ్, టిఎస్జీఎల్ఐ,పిఆర్సి బకాయిలు, మెడికల్ రీయింబర్స్మెంట్, పెన్షన్ తదితర బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాల్సి ఉంది. పెండింగ్లో ఉన్న మూడు డీఏలతో పాటు ఇకపై డీఎ సకాలంలో ప్రకటించి నేరుగా చెల్లిస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మాట నిలుపుకోలేకపోతున్నారు. మరోవైపు ఉద్యోగుల సమస్యలు అసలు సమస్యలేకావనట్టుగా, ఇది ప్రభుత్వాలకు ప్రజలకు చెందిన సమస్య కాదన్నట్టు వ్యవహరిస్తున్నారు. ఉద్యోగుల సేవలను తక్కువ చేసి చూపించడం,సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల ఊసెత్తకుండా వాటి పరిష్కారం పట్ల నేటికీ ఉలుకు పలుకలేదు. నిత్యావసర ధరలు పెరిగిన దరిమిలా యధాలాపంగా రావలసిన డీఏలు నాలుగు ఇవ్వకుండా ప్రభుత్వం ఇంకా కాలాయాపనచేయడం సబబు కాదు. ప్రభుత్వానికి సంఘాలు విన్నవించినప్పుడు గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసింది. మాకు కొంత సమయం ఇవ్వండి అంటూ సాగదీస్తుంది. ఎన్నికల హామీ ఇచ్చే ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మేరకు హామీలు ఇవ్వాలి కదా! ఉద్యోగుల సమస్యల పరిష్కారమనగానే బడ్జెట్ లోటు గుర్తుకొస్తుంది. ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించండి. వీరి సేవలే లేకపోతే దేశం, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం స్థానం ఎక్కడ? పాలకుల ప్రతిష్ట ఏమౌతోంది. ఫ్రెండ్లీ గవర్నమెంట్ అనే కల్లబొల్లి మాటలు కాదు, సమాజంలో ఉద్యోగుల పనితీరు వల్లనే పాలకుల విలువ మెరుగుపడుతుంది.కానీ గత కొన్నాళ్ళుగా పాలకుల నిర్లక్ష్యంతో ఉద్యోగ, ఉపాధ్యాయులంటేనే! జీతాలు సకాలంలో రావని సమాజంలో చులకన భావం ఏర్పడి రుణాలు పొందలేని దీన పరిస్థితి, వారి పిల్లలకు సంబంధాలు కుదరడంలేదు. సొంతంగా ఒక ఇల్లు కట్టుకోలేకపోతున్నారు. పరపతి పోయి, పరువు పోయి ఇటు



కుటుంబంలో అటు సమాజంలో ఉద్యోగులను తక్కువ చేసి చూడటానికి ముమ్మాటికి ఈ ప్రభుత్వాల దుష్ప్రచార విధానాలే కారణం. నిష్ఠూరం అయినా యదార్థాన్ని పరిశీలించండి. సేవ చేస్తామనే పేరుతో వచ్చిన ప్రజాప్రతినిధులకు అయ్యే ఖర్చు ఎంతో? వాటి జీతభత్యాలు, అలవెన్స్‌లు, పెన్షన్లు ఇష్టానుసారంగా పెంచుకుంటున్నారు ప్రజా ప్రతినిధులు. ఇది నిజం కాదా! ఎవరిది సేవ, ఎవరిది త్యాగం, ధనం ఎవరికి పోతుంది. ప్రజల్లో బదనాం చేసేది ఎవరిని? ఉద్యోగులకు హక్కుగా రావలసిన జీతాలు, డిఏలు, పెండింగ్ బిల్లుల విషయానికి వచ్చేసరికి బడ్జెట్ లేదనడం ఎంత వరకు సమంజసం. ఇలా ప్రజలను తప్పుదోవ పట్టించడం మంచి పద్ధతి కాదు. వాస్తవాలు గుర్తించి ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఉద్యోగ సంఘాలు పాలకుల భజనలు చేస్తూ పదవి కోసమో,పైరవీ కోసమో బానిసలయ్యారు. ఎన్నో యేళ్లుగా పోరాడి సాధించుకున్న హక్కుల పాలకుల వద్ద తాకట్టు పెట్టిన (భజన సంఘాల) తీరుతో ఒక్కొక్కటిగా హక్కులను కోల్పోతున్నారు. చివరకు ఉద్యోగులు జీవిత కాలం పొదుపు చేసుకున్న డబ్బులు నిత్యవసరాలకో, కష్టకాలంలోనో, ఆడపిల్ల పెళ్లికో అక్కర కొస్తాయన్న ఆశతో పెట్టుకున్న బిల్లులు కూడా మంజూరు చేయకుండా పెండింగ్ పెట్టింది గత ప్రభుత్వం. నేడు కూడా విడుదల కావడం లేదు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రభుత్వాలు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించక పోవడంతో గుట్టలుగా పేరుకుపోతున్నాయి. అయినా ప్రభుత్వాలకు ఏం పరిష్కరించాలనే చిత్తశుద్ధి ఉంటేనే కదా? సమస్యలు తగ్గేది. మరోవైపు పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ నేడు ప్రభుత్వాలు తాత్సారం వీడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి. ఈ సమస్యలు మళ్లీ అపరిష్కృతంగా మిగిలిపోతాయని ఆందోళన చెందుతున్నారు. ఈ లోపు రాష్ట్ర ప్రభుత్వం డిఏలు, పెండింగ్ బిల్లుల విడుదలపై నిర్ణయం తీసుకోవాలి? తీసుకోవాల్సిన అవసరం, బాధ్యత వారిపై ఉంది. ఎన్నికల కోడ్ వస్తే ఫలితాలు వచ్చే దాకా డీఏ, పెండింగ్ బిల్లుల కోసం ఎదురు చూడాల్సి ఉంటుంది. ఈ లోపు డీఏలు ప్రకటించాలి. ఉద్యోగ, ఉపాధ్యాయసంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నప్పటికీ, ప్రభుత్వాలు కాల యాపన చేస్తున్నాయి. అంతేకాకుండా సిపిఎస్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నప్పటికీ, ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నారు. అంతేకాకుండా సిపిఎస్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యవస్థకు గుదిబండగా మారిన నేపథ్యంలో ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దాన్ని కూడా పరిష్కరించాల్సి ఉంది. ఆరునెలల్లో పిఆర్సీ సిఫారసులు అమలు చేస్తామన్న హామీలు కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంది. ఇలా ఎన్నికల షెడ్యూలు ముంచుకొస్తున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం కోసం ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. కావున ప్రభుత్వం వెంటనే డిఏల విడుదల కోసం ప్రకటన జారీ చేయాలి. పెండింగ్ బిల్లుల విడుదల చేయాలి. సిపిఎస్ రద్దు చేస్తామన్న మాట నిలబెట్టుకోవాలి. ప్రభుత్వాల, ప్రజల సమస్యల పరిష్కారానికి గుండెకాయలాంటి ఉద్యోగుల పాలన వ్యవస్థకు సమస్యలు వస్తే ఆ సమాజం కూడా సమస్యల్లో ఉండిపోతుందనే సామాజిక స్పృహతో ప్రభుత్వ విధానాల అమలులో, పాలనలో వేగం, పారదర్శకత అందించి ప్రభుత్వాలకు పేరు ప్రతిష్టలు తెచ్చే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. •

# గత ఐదేళ్లలో 22,217 ఎన్నికల బాండ్ల జారీ




## సుప్రీంకు ఎస్‌బిఐ అఫిడవిట్

**న్యూఢిల్లీ, మార్చి 13:** రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చిన ఎన్నికల బాండ్ల వివరాలను భారతీయ స్టేట్ బ్యాంకు బుధవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు ఈ డేటాను ఎస్‌బిఐ మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘానికి అందచేసిన విషయం విదితమే. తాజాగా దీనిపై బ్యాంకు సర్వోన్నత న్యాయస్థానానికి అఫిడవిట్ సమర్పించింది. ఏప్రిల్ 1, 2019 నుంచి ఈ యేడాది ఫిబ్రవరి 15 వరకు మొత్తంగా 22,217 ఎన్నికల బాండ్లను జారీచేసినట్లు వెల్లడించింది. 'కోర్టు ఆదేశాల మేరకు గత ఐదేళ్లలో మేం జారీ చేసిన ఎన్నికల బాండ్లకు సంబంధించిన అన్ని వివరాలను మార్చి 12న ఇసికి ఇచ్చాం. ఈ బాండ్లను ఎవరెవరు ఎంత కొనుగోలు చేశారు? ఏ పార్టీలు ఎంత ఎన్‌క్యాష్ చేసుకున్నాయి? వంటి వాటిని అందించాం' అని ఎస్‌బిఐ ఛైర్మన్ దినేశ్ కుమార్ అఫిడవిట్ సమర్పించారు. గత నెల ఎన్నికల బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసిన విషయం విదితమే. 2019 ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 15, 2024 వరకు మొత్తం 22,217 ఎన్నికల బాండ్లను దాతలు కొనుగోలుచేసినట్లు ఎస్‌బిఐ తమ అఫిడవిట్‌లో పేర్కొంది. ఇందులో 22,030 బాండ్లను పలు రాజకీయ పార్టీలు ఎన్‌క్యాష్ చేసుకుని నిధులు తీసుకున్నట్లు తెలిపింది. మిగతా 187 బాండ్లను నిబంధనల ప్రకారం రిడీమ్ చేసి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధిలో డబ్బు జమ చేసినట్లు వెల్లడించింది. అయితే వీటితో ఏ పార్టీకి ఎన్ని నిధులు దక్కాయన్నదానిపై ప్రస్తుతానికి పూర్తి స్పష్టత లేదు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల ప్రకారం, ఈ నెల 15 సాయంత్రం 5 గంటల్లోగా ఇసి ఈ సమాచారాన్ని వెబ్‌సైట్‌లో బహిరంగపరచాల్సి ఉంది.

కేంద్ర ప్రభుత్వం 2019లో ఎన్నికల బాండ్ల పథకాన్ని తీసుకొచ్చినప్పటి నుంచి ఈ యేడాది ఫిబ్రవరి వరకు 30 విడతల్లో ఎస్‌బిఐ వీటిని విక్రయించింది. వ్యక్తులు/సంస్థలు వీటిని కొనుగోలు చేసి అర్హత కలిగిన రాజకీయ పార్టీలకు నిధుల కింద అందించాయి. నిబంధనల ప్రకారం, జారీ అయిన తేదీ నుంచి 15 రోజుల వరకే ఇవి చెల్లుబాటవుతాయి. ఆలోగా రాజకీయ పార్టీలు వాటిని ఎన్‌క్యాష్ చేసుకోవాలి. గడువు ముగిసిన తర్వాత మిగిలిపోయిన బాండ్లకు చెందిన నగదును పిఎం రిలీఫ్ ఫండ్‌కు జమ చేస్తారు.



## విశ్వాసపరీక్షలో నెగ్గిన హర్యానా కొత్త సిఎం సైనీ

**ఛండీఘర్, మార్చి 13:** హర్యానా కొత్తముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ అసెంబ్లీలో నిర్వహించిన విశ్వాస పరీక్షలో నెగ్గారు. బిజెపి, దుష్యంత్ చౌతాలా జెజెపి పార్టీల బ్రేకప్‌కారణంగా ఏర్పడిన కొత్తప్రభుత్వంలో సిఎంకు 48 మంది ఎమ్మెల్యేల మద్దతు లభించింది. వాస్తవానికి మెజార్టీ మార్కు 46 అయినా 48 మంది మద్దతిచ్చారు. మనోహర్‌లాల్‌ఖట్టర్ ఆకస్మిక రాజీనామాతో కొత్త సిఎంఎంపిక, కొత్తప్రభుత్వం ఏర్పాటు అనివార్యం అయింది. బుధవారం జరిగిన అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో విశ్వాసపరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. విప్ జారీచేసిన ఎమ్మెల్యేలతోపాటు జెజెపికి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు జోగిరామ్‌సిహాగ్, ఈశ్వర్‌సింగ్; రామ్‌కుమార్ గౌతమ్, దేవేంద్ర బబ్లిలు అసెంబ్లీకి వచ్చారు. ఆ తర్వాత నలుగురు జెజెపి ఎమ్మెల్యేలు, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే బాల్‌రాజఖ్ కుందులు సభను వీడి వెళ్లిపోయారు. 90 మంది అసెంబ్లీలో బిజెపికి 41 మంది సభ్యులున్నారు. మొత్తం ఏడుగురు స్వతంత్ర ఎమ్మెల్యేల్లో ఆరుగురి మద్దతు లభించింది. హర్యానా లోక్‌హిత్ పార్టీ ఎమ్మెల్యే గోపాల్ కందా మద్దతును కూడా సాధించారు. జెజెపికి అసెంబ్లీలో పది మంది ఎమ్మెల్యేలున్నారు. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీకి 30 మంది ఎమ్మెల్యేలున్నారు.

ఐఎన్‌ఎల్డీకి ఒక ఎమ్మెల్యే ఉన్నారు. ఉదయం పదిగంటలకే అసెంబ్లీప్రత్యేక సమావేశం ప్రారంభించారు. ఖట్టర్ ఇతర బిజెపి ఎమ్మెల్యేలు ఈ కీలక సమావేశానికి హాజరయ్యారు. మాజీ హోం మంత్రి ఆరుపర్యాయాలు ఎమ్మెల్యేగా నిలిచిన అంబాలా కంటోన్మెంట్ ఎమ్మెల్యే అనిల్‌విజ్‌కు కొత్త కేబినెట్‌లో బెర్త్ లభించలేదు. అంతే కాకుండా సిఎం సైనీ ప్రమాణస్వీకారానికి కూడా రాలేదు. 54 ఏళ్ల ఒబిసి నేత హర్యానా బిజెపి చీఫ్ సైనీచేత గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రమాణంచేయించారు. రానున్నలోక్‌సభ ఎన్నికల్లో ఖట్టర్‌ను ఏదో ఒక నియోజకవర్గంనుంచి పోటీచేయిస్తారని తెలుస్తోంది. జెజెపి రాష్ట్రంలోని పది లోక్‌సభ స్థానాలు, 90 అసెంబ్లీ స్థానాలకు కూడా తమ పార్టీ పోటీచేస్తుందని ప్రకటించింది.

## ప్రముఖ నవలారచయిత అరుణ్‌గోస్వామి కన్నుమూత

**గువాహతి, మార్చి 13:** ప్రముఖ నవల, లఘుకథా రచయిత ఆరుణ్‌గోస్వామి(80) కన్నుమూసారు. సుదీర్ఘకాలంగా ఆయన అస్వస్థతతో బాధపడుతున్నారు. జోర్హాట్‌లోని మిషన్ ఆసుపత్రిలో చేర్చిన గోస్వామి చికిత్స పొందుతూనే కన్నుమూసినట్లు గోస్వామి కుటుంబ సభ్యులు తెలిపారు. అస్సాంలోని డేర్గాంవ్‌లో జన్మించిన గోస్వామి తన పొట్టికథలకు, నవలలకు ఎంతో ప్రాచుర్యం లభించింది. పదివేల పేజీలతో రచించిన పుస్తకానికి ఆయనకు ప్రపంచ రికార్డుకూడా లభించింది. ఆయన రచనలన్నీ కూడా సామాజిక బాధ్యతతో కూడుకుని ఉంటాయి. అస్సాంలో నెలకొన్న కల్లోలిత సమస్యపైనే ఆయన ఎక్కువ రచనలుచేసారు. ఆయన రచనల్లో కలక్షణ, శలాంతా బిబోరిని వంటివి మంచి గుర్తింపు పొందాయి. తన సాహితీ రచనలతోపాటు గోస్వామి రాజకీయ విశ్లేషకునిగా కూడా పేరుపొందారు. ఆయన చేసిన విశ్లేషణలకు రాజకీయనాయకులుసైతం విస్మయం వ్యక్తంచేసేవారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆయన చేసిన విశ్లేషణలు విస్తృత ప్రాచుర్యం పొందాయి.

# లోక్‌సభ ఎన్నికలలో పోటీకి ఖర్గే విముఖత

## వయసు మీదపడిందని వాఖ్య



**న్యూఢిల్లీ, మార్చి 13:** కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఒక్కొక్కరుగా ప్రత్యక్ష ఎన్నిలకు దూరమవుతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. పార్టీ అధినేత మల్లికార్జునఖర్గే సహా సీనియర్లు దిగ్విజయ్‌సింగ్, అశోక్‌గెహ్లాట్, హరీశ్‌రావత్, కమల్‌నాథ్, రాజస్థాన్ మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ వంటి సీనియర్ నేతలు లోకసభ ఎన్నికల్లో పోటీచేయవద్దని నిర్ణయించుకున్నట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వెలువడ్డాయి. అయితే ఈ వార్తలను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే తాజాగా తోసిపుచ్చారు. మీతో సహా సీనియర్ నాయకులు లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటున్నారు కదా? అని ఖర్గేని మీడియా ప్రశ్నించింది. అందుకు ఖర్గే వయసు కారణంగా చెప్పారు. సీనియర్లు పోటీ నుంచి తప్పుకుంటున్నారన్న వార్తల్లో నిజం లేదని, తనవయసు ఇప్పుడు 83యేళ్లని, వయోభారం కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అయితే కార్యకర్తలు కనుక పోటీచేయాల్సిందేనని పట్టుబడితే మాత్రం చెయ్యక తప్పదని పేర్కొన్నారు. ఇప్పుడు నా వయసు 83 యేళ్లు. మీరు 65 యేళ్లకే రిటైర్ అవుతారు. అలాగే నేను 83 యేళ్ల వయసులో ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. ఒకవేళ ఈసారి ఎన్నికల్లో దిగితే సొంత నియోజకవర్గం గుల్బర్గా నుంచి పోటీ చేస్తారా? అని మీడియా ప్రశ్నించగా అధిష్టానం ఆదేశిస్తే తప్పకుండా అని బదులిచ్చారు. పార్టీ కార్యకర్తలు ఒత్తిడి చేస్తే మాత్రం బరిలోకి దిగక తప్పదు. కొన్నిసార్లు పార్టీని ముందుండి నడిపిస్తే, మరికొన్నిసార్లు వెనుక నుండి నడిపించాల్సి ఉంటుంది. తమకు అందిన జాబితాలో ఒకేస్థానం నుంచి పోటీకి పదేసిమంది రెడీగా ఉన్నారు. అని ఖర్గే అన్నారు. కాగా, ఖర్గే 2009, 2014 లోక్‌సభ ఎన్నికల్లో గుల్బార్గా నుంచి ఎంపిగా పోటీకి దిగు గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో మాత్రం ఓటమి పాలయ్యారు. తాజా ఎన్నికల్లోసోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ నేతలను సంప్రదించిన తర్వాతే ఎన్నికల్లో పోటీచేయాలా వద్దా అనే అంశంపై ఖర్గే తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



# సిఎఎతో భారత్‌లోకి వలసలు పెరుగుతాయి

## ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, మార్చి 13:** పౌరసత్వ సవరణ చట్టం అమలుపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఎన్నికలకు ముందు ఓటు బ్యాంకు రాజకీయాలే లక్ష్యంగా కేంద్రం సిఎఎను అమల్లోకి తెచ్చిందని విమర్శించారు. ఇదో మురికి ఓటు బ్యాంకు రాజకీయ. పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన వలసదారులకు పౌరసత్వం ఇచ్చిన వారికి బిజెపి బలహీనంగా ఉన్న నియోజకవర్గాల్లో ఆశ్రయం కల్పిస్తుంది. దీనివల్ల భవిష్యత్‌లో బిజెపికి ఓటు బ్యాంకు పెరుగుతుంది. వారిరాజకీయ ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మండిపడ్డారు. ఇప్పటికే దేశంలో ఉన్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం సమస్యలను పరిష్కరించకుండా కేంద్రం సిఎఎగురించి మాట్లాడుతోంది. 2014కు ముందు భారత్‌కు వచ్చిన వారికి పౌరసత్వం ఇస్తామంటున్నారు. కాని ఒకసారి తలుపులు తెరిచిన తరువాత మిగిలిన వారు ఊరుకుంటారా, పెద్ద సంఖ్యలో వలసదారులు భారత్‌లోకి రావడం ప్రారంభిస్తారు. మూడు దేశాల్లో 30 మిలియన్లకు పైగా మైనారిటీలు నివసిస్తున్నారు. 15 మిలియన్ల మంది భారత్‌కు వచ్చినా వారు ఎక్కడ స్థిరపడతారు. వారికి ఉద్యోగాలు ఎవరు ఇస్తారు. ఇది దేశానికి ప్రమాదకరం. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలు ప్రభావితం అయ్యే అవకాశముందన్నారు. ఇప్పటికే బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసదారులు రావడం వల్ల అస్సాం ప్రజల భాష, సంస్కృతి ఇబ్బందుల్లో పడ్డాయని, ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వలసదారులకు పౌరసత్వం ఇవ్వడం వల్ల దేశంలోని యువతకు అందాల్సిన ఉద్యోగావకాశాలు వారికి దక్కుతాయి. వారికి ఉద్యోగాలు ఇస్తారు. ఇళ్లు కట్టిస్తారు. మరి మన దేశ పౌరుల పరిస్థితేంటి అని కేజ్రీవాల్ కేంద్రాన్ని ప్రశ్నించారు. పాకిస్థానీయులను మన దేశంలో స్థిరపరచడానికి బిజెపి ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. మనదేశ అభివృద్ధికి ఉపయోగించాల్సిన ప్రభుత్వ డబ్బును కేంద్రం పాకిస్థానీయుల స్థిరీకరణకు ఖర్చు చేయాల్సి వస్తుందని విమర్శించారు.




## బెంగళూరు బాంబు పేలుడు కేసులో కీలక వ్యక్తి అరెస్టు

**బెంగళూరు, మార్చి 13:** రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసులో కీలక వ్యక్తిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అరెస్టు చేసింది. బుధవారం కర్ణాటకలోని బళ్లారి జిల్లాలో కస్టడీలోకి తీసుకున్నట్లు ఎన్ఐఎ అధికారి తెలిపారు. నిందితుణ్ని షబ్బీర్‌గా గుర్తించారు. ప్రస్తుతం రహస్య ప్రదేశంలో విచారిస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ అరెస్టుపై ఎన్ఐఎ అధికారిక ప్రకటన చేయలేదు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వ్యక్తికి ఇతను సహరించినట్లు తెలిసింది. ఈ నెల ఒకటో తేదీన బెంగళూరులోని బ్రూక్‌ఫీల్డ్‌లో ఉన్న రామేశ్వరం కెఫేలో బాంబు పేలిన ఘటనలో 9 మంది గాయపడ్డారు. ఈ కేసులో కర్ణాటక హోంశాఖ ఎన్ఐఎకు అప్పగించింది. సిసిటివి ఫుటేజీ ఆధారంగా నిందితుడి చిత్రాలను విడుదల చేశారు. అతడి ఆచూకీ చెప్పిన వారికి రూ.10లక్షల నగదు రివార్డును ఎన్ఐఎ ప్రకటించింది. ఈ కేసులో నిందితుడు ఆర్‌డిఎక్స్ ఉపయోగించాడని నిపుణులు గుర్తించారు. ఇప్పటికే ఈ కేసులో పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ క్రమంలోనే తొలి అరెస్టుచేశారు.

# ఇసిల నియామకాలపై 15న సుప్రీం అత్యవసర విచారణ



**ఢిల్లీ, మార్చి 13:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సిఇసి, ఇసిల నియామకాల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ప్రధాన ఎన్నికల అధికారి, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొత్తగా తీసుకొచ్చిన చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్ల అత్యవసర విచారణ చేపట్టాలని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఎడిఆర్) తాజాగా అభ్యర్థించింది. ఇందుకు అంగీకరించిన సర్వోన్నత న్యాయస్థానం, శుక్రవారం విచారణ జరుపుతామని వెల్లడించింది. కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీ అయిన కమిషనర్ల పోస్టులను ఈ నెల 15వ తేదీలోగా భర్తీ చేసేందుకు కేంద్రం సిద్ధమవుతున్న వేళ, ఈ పరిణామం చోటు చేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. గత నెల ఒక కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. ఇటీవల మరో కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. ఈ క్రమంలోనే ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్రం కసరత్తు మొదలుపెట్టింది.

ప్రధాని మోదీ, కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ ఛౌదరి, కేంద్రమంత్రి సభ్యులుగా ఉన్న ఎంపిక కమిటీ మార్చి 15లోగా కొత్త కమిషనర్ల పేర్లను ఖరారు చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజా నియామకాలను సవాల్ చేస్తూ ఇటీవల కాంగ్రెస్‌కు చెందిన ఓ నేత సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. దీన్ని కూడా శుక్రవారం విచారించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల కమిషనర్ల నియామకాలపై పార్లమెంటులో చట్టం చేసేవరకు ప్రధానమంత్రి నేతృత్వంలో లోక్‌సభలో విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికసిలి సిఇసి, ఇసి నియామకాలు చేపట్టాలని 2023 మార్చిలో అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. అయితే ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకం, వారి సర్వీసు నిబంధనలకు సంబంధించి గతేడాది డిసెంబరులో కేంద్రం కొత్త చట్టం అమల్లోకి తెచ్చింది. దాని ప్రకారం, ఇసిల నియామక బాధ్యలను సెర్చ్, ఎంపిక కమిటీలు నిర్వహించనున్నాయి. ఎంపిక కమిటీలో సిజెఐ స్థానంలో ప్రధాని సూచించిన కేంద్రమంత్రిని చేర్చింది. దీన్ని సవాల్ చేస్తూనే సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.

# అణు యుద్ధానికి సిద్ధం: పుతిన్



**మాస్కో, మార్చి 13:** అమెరికా సైన్యాన్ని పంపితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. యుద్ధం మరింత పెరుగుతుందని చెప్పారు. బుధవారం రష్యాలో ఓ టెలివిజన్ ఛానల్‌కు పుతిన్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా రష్యా అణు యుద్ధానికి సిద్ధంగా ఉందా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, అణుయుద్ధానికి పూర్తి సన్నద్ధతతో ఉన్నామని, కానీ ఆ ప్రయోగానికి ఇప్పుడు తొందరేం లేదన్నారు. రష్యా సార్వభౌమాధికారాన్ని దెబ్బ తీయాలని చూస్తే మాత్రం కచ్చితంగా వాటిని ప్రయోగిస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఉక్రెయిన్‌లో యుఎస్ దళాలను మోహరిస్తే ఏం జరుగుతుందో అమెరికాకు ఇప్పటికే అర్థమైందని తెలిపారు. అణు యుద్ధం చేయడంలో ఇబ్బందేం లేదని, అయితే ఉక్రెయిన్‌లో వాటిని ఉపయోగించాల్సిన అవసరం ఏమీ లేదని స్పష్టం చేశారు. రష్యా ప్రజలు తనకు మరో ఆరేళ్ల అధికారం ఇవ్వడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. 'రష్యా-అమెరికా సంబంధాలలో అనేకమంది నిపుణులు ఉన్నారు. కాబట్టి అణు ఘర్షణ పరిస్థితులు తలెత్తుతాయని భావించట్లేదు. కానీ అనుకోని పరిస్థితులు ఎదురైతే మాత్రం వెనుకడుగు వేయబోము'అని పుతిన్‌తెలిపారు. ఉక్రె యిన్‌లో పోరాడటానికి దళాలను పంపితే పశ్చిమ దేశాలు అణు యుద్ధాన్ని రెచ్చగొట్టే ప్రమాదం ఉందని పుతిన్ గతంలోనూ హెచ్చరించారు. దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి తమ ప్రభుత్వం ఎవరినీ అనుమతించదన్నారు.

# విశ్వాసపరీక్షలో నెగ్గిన నేపాల్‌ప్రధాని పుష్పకమల్

**ఖాట్మండు, మార్చి 13:** నేపాల్‌ప్రధాన మంత్రి పుష్పకమల్‌ధహల్ పార్లమెంటులో నిర్వహించిన విశ్వాసపరీక్షలో విజయం సాధించారు. మూడోసారి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన వారం రోజుల తర్వాత పార్లమెంటులో నిర్వహించిన విశ్వాసపరీక్షలు ఆయన నెగ్గారు. లిబరల్ కమ్యూనిస్టుల ఆధిపత్యంతో మరోసారి ధమాల్‌ప్రభుత్వం కొనసాగిస్తున్నారు. మాజీ మావోయిస్టు గెరిల్లా నాయకుడు అయిన దహల్ చైనా, భారత్‌లమధ్య ఉన్న హిమాలయ దేశంలో ప్రముఖంగా పేరుపొందారు. నేపాలి కాంగ్రెస్ పార్టీ మరికొన్ని చిన్న పార్టీలతోకలిసి ఆయన గత ఏడాది సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసారు. అయితే కూటమిలో తనకు స్వేచ్ఛ ఇవ్వడంలేదని ఆయన మిత్రపక్షాలను కూడా మార్చేసారు. కొత్తకేబినెట్‌లో లిబరల్ నేపాల్ కమ్యూనిస్టు పార్టీతోపాటు మరికొన్ని చిన్నగ్రూప్‌లు వచ్చాయి. 2022 ఎన్నికల తర్వాత యుఎంఎల్‌పార్టీతో కలిసి సంకీర్ణప్రభుత్వం కూడా దహల్ నడిపారు. 275మంది సభ్యులున్న పార్లమెంటులో 110 మంది దహల్‌కు వ్యతిరేకంగా ఓటువేసారు. 157 మంది దహల్‌కు మద్దతుపలికారు. మెజార్టీ 138 మార్కుకంటే దహల్‌కు ఎక్కువ ఓట్లు రావడంతో స్పీకర్ దేవ్‌రాజ్ ఘిమిరే పుష్పకమాల్ దహల్ నెగ్గినట్లు ప్రకటించారు. 2006లో జరిగిన శాంతి ఒప్పందానికి ముందు 1996 నుంచి కూడా దహల్ నేపాల్‌లో కల్లోలానికి కారకుడని మావోయిస్టు గెరిల్లా నేతగా పేరుపడ్డారు. ఈ కల్లోలంలోనే 17వేలమందికి పైగా మరణించారు. ఆ తర్వాత ఐక్యరాజ్య సమితి శాంతి ఒప్పందం చేసిన తర్వాత జనజీవన స్రవంతిలోకి దహల్ వచ్చారు. వరుసగా మూడోసారి ఆయన ప్రధానిగా వచ్చారు.

అయితే ఎప్పుడూ కూడా ఆయన ఐదేళ్ల పూర్తికాలం కొనసాగలేదు. 2008లో నేపాల్ రాజరికవ్యవస్థ రద్దయిన తర్వాత ఇప్పటివరకూ 13 ప్రభుత్వాలు ఏర్పాడ్డాయి. 40 బిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థ ఉన్న నేపాల్‌లో ఆర్థిక అస్థిరత కారణంగా అనేకమంది నేపాల్ యువత మధ్యప్రాచ్యం, దక్షిణకొరియా, మలేసియా దేశాలకు వలసపోతున్నారు.

## ఢిల్లీ హైకోర్టులో కాంగ్రెస్‌కు షాక్

### ఐటినోటీస్‌పై స్టేకు నిరాకరణ

**న్యూఢిల్లీ, మార్చి 13:** కాంగ్రెస్ పార్టీ పన్ను బకాయిలు 100 కోట్లు వసూలుచేసేందుకు ఆదాయపు పన్నుశాఖ జారీచేసిన నోటీస్‌పై స్టే ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. జస్టిస్ యశ్వంత్‌వర్మ, పురుషేంద్రకుమార్ కౌరవ్‌లతో కూడిన బెంచ్ ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ ఉత్త ర్వుల్లో జోక్యంచేసుకునేందుకు ఎలాంటి కారణం కనిపించడంలేదని చెప్పింది. కాంగ్రెస్ పార్టీ ఐటాట్ ఉత్తర్వులపై ఢిల్లీ హైకోర్టును ఆశ్రయిం చిన సంగతి తెలిసిందే. గతనెల 13వ తేదీ ఐటిశాఖ ఇచ్చిన నోటీసుపై స్టే మంజూరుచేయా లనికోరింది. ఐటిఅసెస్‌మెంట్ అధికారి రూ.100కోట్ల ట్యాక్స్ డిమాండ్ నోటీస్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ తరపున వాదించిన కౌన్సెల్ తనవాదనల్లో పార్టీకి ఈసమయంలో ఇలాంటి ఉత్తర్వులు కొంత నష్టంచేస్తాయని, అందువల్ల తాత్కాలిక స్టేమంజూరు చేయాలని కోరారు. ఐటిశాఖ కౌన్సెల్ తన వాదనల్లో వాస్తవ డిమాండ్ 102 కోట్లుగా ఉందని, వడ్డీతో కలిపితే 135.06 కోట్లు వరకూ ఉందని, ఇప్పటివరకూ 65.94 కోట్లు రికవరీ అయిందని తెలిపారు. ఈపరిస్థితుల్లో ఐటిశాఖ జారీచేసిన నోటీసులపై జోక్యం అవసరమని భావించడం లేదని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

# హిందూ మహా సముద్రంలో నౌక హైజాక్..

**ఢాకా, మార్చి 13:** హిందూ మహాసముద్రంలో సముద్రపు దొంగలు మళ్లీ రెచ్చిపోయారు. బంగ్లాదేశ్ జెండాతో ఉన్న ఓ కార్గో నౌకను హైజాక్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగినట్లు నౌక యాజమాన్యం బుధవారం వెల్లడించింది. బంగ్లాదేశ్‌లోని కబీర్ స్టీల్ అండ్ రీరోలింగ్ మిల్ గ్రూప్‌నకు చెందిన 'అబ్దుల్లా' అనే కార్గో నౌక మొజాంబిక్ దేశం నుంచి బొగ్గు తీసుకుని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు బయల్దేరింది. ఈ నౌక మంగళవారం హిందూ మహా సముద్రంలో ప్రయాణిస్తుండగా సముద్రపు దొంగలు అందులోకి చొరబడ్డారు. ఆయుధాలతో సిబ్బందిని బెదిరించి నౌకను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. అందులో 23 మంది సిబ్బంది ఉన్నారని, వారిని సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. దుండగులు నౌకను తమ అధీనంలోకి తీసుకున్నారని, అయితే సిబ్బంది మాత్రం సురక్షితంగానే ఉన్నారని పేర్కొంది. ప్రస్తుతం దాన్ని సోమాలియా తీరం దిశగా తీసుకెళ్తున్నట్లు తమకు సమాచారం అందిందని వెల్లడించింది. బంగ్లాదేశ్ చరిత్రలో తమ ఓడలు హైజాక్‌కు గురవడం ఇది రెండోసారి. 2010లో ఇలాగే ఓ నౌకను అరేబియా సముద్రంలో సముద్రపు దొంగలు అడ్డగించి తమ అధీనంలోకి తీసుకున్నారు. అందులోకి 25 మంది సిబ్బందిని బందీలుగా చేసుకుని దాదాపు 100 రోజుల తర్వాత విడిచిపెట్టారు. తాజా ఘటన ఎవరు చేశారన్నది ఇంకా తెలియరాలేదు.

## ఉత్తరాఖండ్ ఉమ్మడి పౌరస్మృతి బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం!

**న్యూఢిల్లీ,మార్చి 13:** ఉత్తరాఖండ్ అసెంబ్లీలో ఫిబ్రవరి7న ఆమోదించి ఉమ్మడి పౌరస్మృతి బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము బుధవారం ఆమోద ముద్ర వేశారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. మతంతో సంబంధం లేకుండా వివాహాలు, విడాకులు, భూములు, ఆస్తులు, వారసత్వ చట్టాలు అందరికీ ఒకే రీతిలో వర్తించేందుకు ఉద్దేశించిన ఈ బిల్లును ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామి గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టగా, బిల్లు సభామోదం పొందింది. వివాహాలు, విడాకులు, వారసత్వం, లివ్-ఇన్ రిలేషన్ షిప్, సంబంధిత అంశాలకు ఉద్దేశించి ఈ చట్టం రూపొందింది. యూసీసీ ప్రకారం సహజీవనం సాగించడాన్ని కూడా రిజిస్టర్ చేయించుకోవాలి. బాల్యవివాహాలపై సంపూర్ణ నిషేధం ఉంటుంది. విడాకులకు సంబంధించి యూనిఫాం విధానం అమల్లోకి వస్తుంది. అన్నిమతాల్లోని మహిళలకు ఆస్తిలో సమాన హక్కులను ఈ చట్టం కల్పిస్తుంది. యూసిసీ చట్టం ప్రకారం యువతుల వివాహాల రిజిస్ట్రేషన్ అన్నిమతాల వారికి తప్పనిసరి. రిజిస్ట్రేషన్ జరగకుంటే ఆ వివాహం చెల్లదు. ఏడాది తర్వాత మాత్రమే పిటిషన్లను అనుమతిస్తారు.

# కెనడాలో మళ్లీ రెచ్చిపోయిన ఖలిస్థానీ మద్దతుదారులు

## నిజ్జర్ హత్యలో భారత్ పాత్ర ఉందని ఆరోపణలు

**ఒట్టావా, మార్చి 13:** కెనడాలో మళ్లీ ఖలిస్థానీ మద్దతుదారులు రెచ్చిపోతున్నారు. భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అక్కడ ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఇక గతేడాది కెనడాలో హత్యకు గురైన ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ విషయంలో భారత్‌పై ఆరోపణలు రావడం, ఖలిస్థానీ మద్దతుదారుల నిరసనలు మరింత పెరిగాయి. హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ ఏజెంట్ల పాత్ర ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వివాదాస్పదవ్యాఖ్యలు, రెండు దేశాల మధ్య ఉన్న సత్సంబంధాలను దెబ్బతీశాయి. అప్పటి నుంచి ఖలిస్థాన్ మద్దతుదారులు భారత్‌పట్ల, భారత రాజకీయ నేతలు లక్ష్యంగా తీవ్ర బెదిరింపులకు దిగిన ఘటనలు ఉన్నాయి. కెనడా అల్బెర్టాలోని ఎడ్మోంటన్ ప్రాంతంలో భారీగా ఖలిస్థానీ మద్దతుదారులు చేరుకుని తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు. కత్తులు, ఈటెలు, ఇతర మారణాయుధాలు తీసుకువచ్చి తీవ్ర కలకలం రేపారు. ఈ క్రమంలోనే ఖలిస్తానీ మద్దతుదారులను అడ్డుకునేందుకు, వారిని చెదరగొట్టేందుకు ఎడ్మోంటన్ పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. ఇక భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ వాహనం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన ఖలిస్తానీ మద్దతుదారులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉందని కెనడా ప్రధాని చేసిన ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. అవన్నీ అబద్ధాలని ఇప్పటికే చాలాసార్లు స్పష్టం చేసింది. ఖలిస్తాన్ ఉగ్రవాది అయిన హర్దీప్‌సింగ్ నిజ్జర్‌ను కెనడాలోని ఓ గురుద్వారా వద్ద గత యేడాది జూన్ 18న గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపారు. హర్దీప్‌సింగ్ నిజ్జర్‌ను భారత్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదిగా అంతకుముందు ప్రకటించింది.

## అరుణాచల్ 60 స్థానాలకు బిజెపి అభ్యర్థులు వెల్లడి

**ఇటానగర్, మార్చి 13:** లోక్‌సభ ఎన్నికలతోపాటే అసెంబ్లీకి సైతం ఎన్నికలు జరగనున్న అరుణాచల్‌ప్రదేశ్‌లో బిజెపిహైకమాండ్ మొత్తం 60స్థానాలకు అభ్యర్థులనుప్రకటించింది. ముఖ్యమంత్రి పెమాఖండూ ముక్తోస్థానంనుంచి పోటీచేస్తున్నట్లుప్రకటించారు. అరుణాచల్ బిజెపి చీఫ్ బియూరమ్ వాఘే కూడా పక్కేకెస్సంగ్ ఎస్టీ స్థానంనుంచి పోటీచేస్తుంటే డిప్యూటి సిఎం చౌనా మైయిన్ చౌకన్‌ఎస్టీస్థానంనుంచి పోటీచేస్తున్నారు. కొత్తగావచ్చిన రాటు టెచ్చి సగాలీ స్థానం నుంచి పోటీచేస్తారు. ప్రస్తుతం ఈస్థానంనుంచి మాజీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నం.201/TO/EE(R&B)GDR/2023-24 తేది: 11.03.2024
తిరుపతి జిల్లా గూడూరు (R&B) డివిజన్‌లో రూ. 20.00 లక్షల విలువతో 1 పని కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్‌లు కోరబడుతున్నవి. టెండర్లు 14.03.2024 మ॥ 1.00గం॥ నుండి 21.03.2024 మ॥ 3గం॥ వరకు స్వీకరించబడును. తదుపరి వివరాలకు www.apeprocurement.gov.in దర్శించండి.
DIPR.No.13469/CL/Advt/1/1/2022-23 తేది:13.03.2024 సం/-.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, గూడూరు.



# అవినీతి సొమ్ముతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్న సిఎం

-'సజ్జల' చీకటి మాఫియాను వెలుగులోకి తెచ్చిన వైఎస్సార్సీ నేత మల్లెల రాజేష్

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం

**అమరావతి, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** రాబోయే ఎన్నికల్లో జగన్‌రెడ్డికి ఓటమి ఖాయమని టిక్కెట్ల దుకాణానికి తెరలేపారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు.. సీట్లు అమ్ముకుంటూ కోట్లు వెనకేసుకుంటున్నారని అన్నారు. అవినీతి సొమ్ముతో నెగ్గకురావచ్చని పగటి కలలు కంటున్నారని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.. ఒకవైపు ఓటర్లకు గిఫ్టులు పంచుతూ, మరోవైపు అభ్యర్థుల వద్ద నుంచి డబ్బులు గుంజుతూ ఎన్నికల వ్యవస్థను ప్రహసనంలా మార్చేస్తున్నారని ఆరోపించారు.. 'సజ్జల' లాంటి వారిని పెట్టుకుని జగన్‌రెడ్డి కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని, కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు, పైరవీలు, సెటిల్‌మెంట్లకు కేరాఫ్ అడ్రస్‌గా 'సజ్జల' మారారని దుయ్యబట్టారు.. మధ్యవర్తి పనులు చేస్తూ , డబ్బులు వసూలుచేసి తాడేపల్లి ప్యాలెస్‌కు తరలించేందుకు ఆయన్ని ప్రభుత్వ సలహాదారునిగా జగన్‌రెడ్డి పెట్టుకున్నారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. చిలకలూరిపేట వైసిపి అభ్యర్థిగా మల్లెల రాజేష్‌నాయుడును నియమించినందుకు మంత్రి రజనీ, సజ్జల రూ.6.5 కోట్లు తీసుకోవటం సిగ్గుచేటని , అంటే ఒక్కో అభ్యర్థి నుంచి ఇంత వసూలు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థుల నుంచి రూ.వెయ్యికోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కు చేరవేసిన సలహాదారుపై, మంతి రజనీపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# టిడిపి-జనసేన-బిజెపి బహిరంగ సభ ఆహ్వాన కమిటీ నియామకం

**అమరావతి, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 17న చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలోని బొప్పూడి గ్రామంలో జరగనున్న టిడిపి-జనసేన-బిజెపి బహిరంగ సభకు సంబంధించి, టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశానుసారం ఆహ్వాన కమిటీ సభ్యులను నియమించటం జరిగిందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ప్రకటన చేశారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, వర్ల రామయ్య, ఎంఏ షరీఫ్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, జనసేన పార్టీనేతలు గాదె వెంకటేశ్వరరావు, పోతిన వెంకట మహేష్, బండ్రెడ్డి రామకృష్ణ, నేరెళ్ల సురేష్,, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వటుకూరి సూర్యనారాయణ రాజు, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి, బిజెపి రాష్ట్ర మైనారిటీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ ఆహ్వాన కమిటీలో సభ్యులుగా నియమితులైనట్టు అచ్చెన్నాయుడు తెలిపారు.

# ప్రత్తిపాటి శరత్‌ను పోలీసు కస్టడీకి అనుమతించేందుకు హైకోర్టు నిరాకరణ

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సీనియర్,మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌ను పోలీసు కస్టడీకి ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించింది పోలీసులు వేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది.డొల్ల కంపెనీలు సృష్టించి వాటి ద్వారా పెద్ద ఎత్తున సొమ్ము దారి మళ్లించారనే ఆరోపణలతో ఇటీవల ప్రత్తిపాటి శరత్‌ను పోలీసులు అరెస్ట్ చేసారు.అవెక్సా కంపెనీ బ్యాంకు ఖాతా నుంచి ఎల్లో స్టోన్ ఎస్టేట్స్ ప్రైవేటు లిమిటెడ్.ప్రత్తిపాటి ఎస్టేట్స్ ప్రైవేటు లిమిటెడ్ ఖాతాలకు పెద్ద మొత్తంలో లావాదేవిలు జరిగినట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు.ఈ సంస్థల్లో ప్రతిపాటి స్వాతి., ప్రతిపాటి వెంకాయమ్మ.ప్రత్తిపాటి శరత్ డైరెక్టర్లుగా ఉన్నారు.ఈ క్రమంలో శరత్‌ను కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఇటీవల పోలీసులు పిటిషన్ దాఖలు చేసారు.బుధవారం ఈ పిటిషన్ హైకోర్టు కొట్టివేసింది.దీంతో పోలీసులకు శరత్‌ను కస్టడీలో విచారించే అవకాశం లేకుండా పోయింది.శరత్ అరెస్ట్ రాజకీయంగా సంచలనం సృష్టించింది.ఎన్నికలకు ముందు పత్తిపాటి పుల్లారావు మనో ధైర్యాన్ని దెబ్బతీయడానికి ప్రభుత్వం ఈ కుట్ర చేసిందని,శరత్ అరెస్ట్ సమయంలో విపక్షాలు ఆందోళన చేసాయి.పుల్లారావు కుమారుడు తన అరెస్ట్ చట్ట విరుద్ధమంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.పోలీసులు శరత్‌ను తాము కస్టడీ విచారించేందు వీలు కల్పించాలని ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై కస్టడీలో శరత్‌ను విచారించే అవసరంలేదని న్యాయస్థానం తెల్చిచెప్పింది.

# వెంకన్న ఆలయంలో ద్వారపాలకుల తలుపులకు బంగారుమలాం

-రూ.1.69కోట్లతో తాపడం పనులు చేపట్టేందుకు ప్లానింగ్



**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలి యుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన బంగారువాకిలిలో ద్వారపాలకులుగా ఉన్న జయవిజయుల తలుపులు బంగారుతాపడం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకోసం అవసరమైన ప్రణాళిక రూపొందించి వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తిచేసేందుకు ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే తిరుమలేశుని ఆలయంలోపల మహాద్వారం వాకిలి, గోపురం, ఆనందనిలయం బంగారు మయం వంటి బంగారుతాపడం పనులు చేపట్టాలని గతంలో అనేక పాలకమండళ్ళు నిర్ణయించినా ఆ దిశగా ఇప్పటివరకు పనులు మొదలుకాలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల టిటిడి పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి బంగారువాకిలిలో ఉన్న జయవిజయుల తలుపులు బంగారుతాపడం చేయాలని భావించారు. ఇందుకోసం అవసరమైన 1.69కోట్ల రూపాయలు వెచ్చించేందుకు నిర్ణయించారు. ఇందుకు అవసరమైన బంగారు కూడా ఖజానా నుండి సేకరిస్తారా ,దాతల సహకారం కోరుతారా అనేది కూడా తెలియాల్సి ఉంది. ఈ పనులు పూర్తయితే ఆలయంలోపల బంగారువాకిలి తరహాలో జయవిజయులు కొలువైన తలుపులు కూడా మరింత తళతళ మెరిసిపోనుంది. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సేవకులుగా, భక్తులుగా పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సేవాభావంతో పలు అభివృద్ధి పనులు చేపట్టి తరిస్తున్నారు. ఇప్పుడు సాక్షాత్తు వేంకటేశ్వరుడికి ద్వారపాలకులుగా ఉన్న జయవిజయులు కొలువైన తలుపులకు బంగారుమయం చేస్తే మరింతగా ఆలయ పవిత్రత పెరుగుతుంది. ప్రస్తుతం దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తులు అన్ని రకాల దర్శనాలలో మహాలఘు విధానం జయవిజయుల వరకే అనుమతిస్తున్నారు. భక్తులు తదేకంగా గోవిందా...గోవింద నామాలతో కులశేఖరపడికి సమీపంలో కొలువైన దివ్యమంగళరూపాన్ని వీక్షించి తమ జీవితం ధన్యంచేసుకుంటున్నారు. రోజువారీగా 90వేలమంది వరకు భక్తులు ఆ వేంకన్న దర్శనం చేసుకోగలుగుతున్నారు. వీరంతా కూడా జయవిజయుల వరకే అనుమతించబడుతున్నారు. ఇక్కడ తలుపులు కూడా కొంత బంగారుపూత తగ్గిందనేది భక్తుల సమాచారం. ఈ నేపథ్యంలో ఈ తలుపులు బంగారుతాపడం చేపట్టి మరింతగా స్వామివారి సేవలో తరించాలనేది ఆ ఇద్దరు ప్రగాఢవిశ్వాసం.

**- మహాద్వారం-బంగారువాకిలి స్వర్ణమయం ఏదీ!?:** బంగారుస్వామిగా కీర్తింపబడుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ద్వారాలు బంగారుతాపడం మయం చేయాల్సిన పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయనేది భక్తుల్లో వినిపిస్తున్న ప్రశ్నలు. రెండేళ్ళక్రిందట అప్పటి పాలకమండలి తీర్మానం చేసినా ఈ పనులు నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. వెంకన్న ఆలయంలో మహాద్వారం నుంచి బంగారువాకిలి, గోపురం బంగారుతాపడం చేయాలని ,ఈ పనులు వైఖానస ఆగమోక్తంగానే చేపట్టేందుకు కూడా పాలకమండలి నిర్ణయించింది. ప్రధానమైన మహాద్వారం ప్రవేశం నుంచి వెండివాకిలి, బంగారువాకిలి, ఆలయ గోపురాలు ముఖ్యమైనవి, ఇందులో మహాద్వారం గడపలకు, తలుపులు ఎప్పుడో కొన్ని దశాబ్దాల క్రిందట బంగారుతాపడం చేశారు. దీంతో ఇప్పుడు ఇవి చూడటానికి కొంత పేలవంగా కనిపిస్తున్నాయి. అలాగే మూలవిరాట్టు శ్రీవారు కొలువైఉన్న బంగారువాకిలిని కూడా స్వర్ణమయం చేయాలని టిటిడి నిర్ణయం తీసుకుంది.

# షెడ్యూల్ కంటే ముందే వేడెక్కిన రాజకీయం

**రాయచోటి టౌన్,మార్చి13,ప్రభాత వార్త :** ఎన్నికల షెడ్యూల్ వెలువడక ముందే పార్టీల ప్రచారంతో రాజకీయ వేడి మొదలైంది. వైనాట్ 175 అంటూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, వైనాట్ పులివెందుల అంటూ ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో రాజకీయ వేడి రాజేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటికే 95 మంది అభ్యర్థులతో మొదటి జాబితా విడుదల చేయగా రెండవ జాబితా ప్రకటించనుంది. వైయస్ఆర్ పార్టీ ఇప్పటి వరకు 10 విడతలుగా కొంత మంది నియోజకవర్గ సమన్వయ కర్తలను ప్రకటించారు. ఈ నెల 16వ తేదీన మొత్తం ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల జాబితాను ఇడుపల పాయలో విడుదల చేయ నున్నారు. ఈ లోపు జనసేన పార్టీ తమ అభ్యర్థులను టిడిపి,జనసేన బిజెపి పార్టీలో తమ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. 2019 ఎన్నికల సమయంలో షెడ్యూల్ కంటే ముందే ఇడుపులపాయలో ఒకేసారి వైకాపా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల జాబితాను జగన్ ప్రకటించారు. ఈ సారి మాత్రం అశ్యర్థుల ఎంపికలో తర్జన బర్జన పడుతున్నారు. ఇప్పటికి రెండు రోజుల్లో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు పూర్తి చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున సిద్ధం సభలను నిర్వహించి పార్టీ కేడర్లో జోష్ నింపారు. విశాఖ జిల్లా భీమిలి, పశ్చిమగోదావరి జిల్లా దెందలూరు, అనంతపురం జిల్లా రాప్తాడు బాపట్ల జిల్లా మేదరమిట్టలో నాలుగు బహిరంగ సభలు నిర్వహించి సత్తా చాటారు. లక్షల సంఖ్యలో హాజరైన జనసందోహం వైసిపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపింది. గడచిన ఐదేళ్లలో తాము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు జరుగుతున్న మేలును ఈ సందర్భంగా వివరించారు. మరోసారి తనకు అవకాశం కల్పిస్తే మరింత మేలు చేస్తామని భరోసా కల్పిసూ ప్రచార వేగం పెంచారు. దీనికి దీటుగా చంద్రబాబు నాయుడు రా కదలిరా సభలతో బారీ సభలు నిర్వహించి ప్రచారంలో దూసుకు పోతున్నారు. జనసేనతో జతకట్టడం ద్వారా ఎన్నికల్లో తమకు అనుకూల ఫలితాలు వస్తాయని వచ్చేది తమ ప్రభుత్వమేనని ప్రచారం చేపట్టారు. మరోప్రక్క టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ శంఖారావం పేరుతో సభలు నిర్వహిస్తూ ప్రచారం చేపట్టారు. ఇలీవల మంగళగిరిలో జయహో బిసి సభ నిర్వహించి బిసి డిక్లరేషన్ ప్రకటించారు. తద్వారా బిసిలంతా ఈ సారి తమకు మద్దతిస్తారని చంద్రబాబు ధీమాగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీతో పొత్తు కట్టేముందే బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రచారం మొదలు పెట్టారు. జనసేన పవన్ కళ్యాణ్ కోస్తా జిల్లాలో ప్రచారం ముమ్మరం చేసి వైసిపి సిద్ధం లంటే తాము యుద్ధం చేస్తామని ప్రకటించారు. అధికార పార్టీనీ ఎలాగైనా గద్దె దించాలని అందుకే టిడిపితో పొత్తు పెట్టుకున్నామని ఎన్ని సీట్లు అన్నది ముఖ్యం కాదని, టిడిపి బిజెపి జనసేన కూటమి అధికారంలోనికి రావడమే లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ కార్యకర్తలను దిశ నిర్ధేశం చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. వైసిపి టిడిపి పార్టీలు ఇంకా మ్యానుఫ్యాస్టర్ ప్రకటించాల్సి ఉంది. 16న ఇడుపల పాయలో అభ్యర్థులను ప్రకటించడంతో పాటు సియం జగన్‌మోహన్ రెడ్డి మ్యాన్‌పోస్టర్ ను విడుదల చేసే అవకాశం ఉంది. ఒకప్రక్క ఎండల వేడి, మరోప్రక్క పార్టీల ప్రచారంతో రాష్ట్రంలో ఎన్నికల వేడి పెరుగుతోంది.

## సిద్ధం సభలతో వైఎస్సార్సీలో జోష్

## దీటుగా రా కదలిరా సభలతో దూసుకుపోతున్న చంద్రబాబు



# అచ్చెన్నాయుడు సమక్షంలో టిడిపిలో చేరిన వైఎస్సార్సీ నేతలు

**అమరావతి, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సమక్షంలో పలువురు వైసిపినేతలు టిడిపిఓల చేరారు. గుడివాడ వైసిపి నాయకులు లోయ శివాజీ, ఎం.పాండురంగయాదవ్, మెరుగుమల రవికుమార్ యాదవ్, ఆగోళ్ల బాలాజీ యాదవ్, మత్తి సూర్యచంద్ర యాదవ్‌తదితరులు టిడిపిలో చేరారు. అచ్చెన్నాయుడు వీరికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి-జనసేన-బిజెపి కూటమి విజయానికి కృషిచేయాలని సూచించారు.

# రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం:

'జనసేన' నేత జుత్తుగ నాగరాజు

**అమరావతి, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** అయిదేళ్లుగా రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సర్వనాశనం చేశారని ఉండి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త జుత్తుగ నాగరాజు విమర్శించారు.. బుధవారం బొప్పూడిలో కూటమి బహిరంగ సభ ప్రాంతాన్ని మూడు పార్టీల నేతలతో కలిసి పరిశీలించి, భూమిపూజల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా నాగరాజు మాట్లాడారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రజలంతా కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు.. లక్షలాది మంది ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

# ఎసిబి మాజీ డిఎస్పీలు శరత్, శ్రీనివాస్ మరికొందరు ఇన్‌స్పెక్టర్ల సస్పెన్షన్


**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్త:** అవినీతి శాఖాధికారుల ముసుగులో అక్రమాలకు పాల్పడు తున్నరనే ఏసీబీ పూర్వపు డీఎస్పీలు శరత్, శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు కృపానందం, శివకుమార్ .కానిస్టేబుల్ సురేష్‌లను ప్రభుత్వం సస్పెండ్ చేసింది.వీరంతా విజయవాడ ఏసీబీ రేంజీ పరిధిలో పనిచేసిన వారే!.లంచగొండుల. అవినీతి పరుల ఆట కట్టించాల్సిన ఈ అధికారులే తమ ఉద్యోగ ధర్మాన్ని దుర్వినియోగం చేసారు. ఏసీబీలో ఉంటూ నాలుగేళ్ళ పాటు మానవ రూప జలగలా ధనదాహంతో వ్యవహ రించారు. వీరు ఒక ముఠాగా ఏర్పడి అవినీతికి సంబంధించి వచ్చే ఫిర్యాదులపై చర్యలు తీసు కోకుండా తొక్కి పట్టేవారు. ఎవరిపై అయితే అవినీతి ఆరోపణలు వచ్చాయో వారికి ముందుగానే సమాచారం అందించేవారు.వారు జాగ్రత్తపడిన తరువాత నామ మాత్రంగా దాడులు చేసేవారు. ఇందుకుగాను మధ్యవర్తుల ద్వారా దండి సొమ్ము దండుకునే వారు.తనిఖీలు ,ట్రాప్,ఆదాయానికి మించి ఆస్తులు కేసులో సోదాలకు వెళ్ళే సమయంలోను అవినీతి అధికారులకు ముందు గానే సమాచారం చేర వేసేవారు.పలు సందర్భాల్లో వచ్చిన ఫిర్యాదులపై నామమాత్రపు చర్యలతో సరిపెట్టేసేవారు.వీరి వ్యవహార శైలితో విసుగెత్తిన ఫిర్యాదుదారు ఏసీబీలోని సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్(సీ ఐయూ)కు సమాచారం ఇచ్చేవారు. సీఐయూ దాడులకు వచ్చిన సందర్భాల్లోను సమాచారాన్ని అవినీతి అధికారు లకు లీక్ చేసేవారు.గత ఏడాది నవంబరులో ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్టణం సబ్ రిజిస్ట్రార్ బాలనాగ ధర్మసింగ్ అవినీతికి సంబంధించి వీరి దృష్టికి వచ్చినా పట్టించుకోలేదని ఉన్నతాధికారులు గుర్తించారు.సీఐయై అధికారులు సబ్ రిజిస్ట్రార్ ఆస్తులపై వివిధ ప్రాంతాల్లో ఏక కాలంలో తనిఖీలు చేసారు.ఆ సమాచారం ముందుగానే సబ్‌రిజిస్ట్రార్‌కు అందడంతో ఆయన పరార య్యారు. ఇటువంటి కేసులను గమనించి అను మా నించిన ఉన్నతాధికారులు ఏసీబీ డీఎస్పీలు శరత్,శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు కృపానం దం, శివ కుమార్ .కానిస్టేబుల్ సురేష్‌లను ఏసీబీ నుంచి తప్పించారు.వారిని లా అండ్ ఆర్డర్ పోలీ సు శాఖకు అప్పగించారు.

తరువాత వారిపై జరిపిన విచారణలో అభియోగాలకు తగిన సాక్ష్యాధారాలు లభిం చడంతో డీజీపీ వారిని సస్పెండ్ చేసారు.

# త్రిశూలానికి పూజలు-ఉత్సవర్లకు అభిషేకాలు

## వసంతమండపంలో అభిషేకం

**శ్రీకాళహస్తి, మార్చి 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం త్రిశూలానికి పూజలు,అభిషేకాలు నిర్వహించారు. అలాగే ఉత్సవర్లకు వసంతోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు.శ్రీకాళహస్తీశ్వరాయంలో నిర్వహించే ఉత్సవాల్లో ప్రత్యేకత సంతరించుకుంది. ఇక్కడి సంప్రదాయాలు విధానాలు ఇతర ఆలయాల కన్నా భిన్నంగా ఉంటాయి.ఇక్కడి ఆలయంలో త్రిశూలానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఉమాదేవి సమేత చంద్రశేఖరుడు కొలువు దీరిన త్రిశూలాన్ని సూర్య పుష్కరిణి వద్ద మేళ తాళాలు మంగళవాయిద్యాలతో తీసుకెళ్ళారు.అక్కడ పవిత్ర జలంతో అభిషేకించారు. ఈ సందర్భంగా ఈ పవిత్ర జలం కోసం పోటీ పడ్డారు. భక్తుల జయజయధ్వనుల మధ్య త్రిశూల స్నానాన్ని ఆలయ దీక్షా గురుకుల్, డాక్టర్ స్వామినాధర్ గురుకుల్,పౌరోహితులు అర్ధగిరి స్వామి కార్యక్రమాల్ని నిర్వహించారు. ఉత్సవానికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.ఈకార్యక్రమాల్లో డాక్టర్ స్వామినాధన్ గురుకుల్‌తో పాటు సూరి గురుకుల్,పరశురాం గురుకుల్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలకు అలంకార మండపంలో రాజేస్ గురుకుల్ చక్కగా స్వామి అమ్మవార్లను ముస్తాబు చేయగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పూజలు జరిపారు.మహిళా బోర్డు సభ్యులు సుమతి,కొండూరు సుమతి,రమాప్రభ పాల్గొన్నారు.



త్రిశూలానికి అభిషేకం చేస్తున్న దృశ్యం

# తిరుమల సమాచారం

## ఆర్జితసేవా టిక్కెట్లకు వేళాయె!

## -18న జూన్‌నెల కోటా టిక్కెట్లు విడుదల

**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు...కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా,వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు ఆన్‌లైన్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. రానున్న జూన్‌నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. సామాన్యభక్తులు దేవదేవుని దర్శనార్థం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు వీలుగా ఈనెల 18వతేదీ సోమవారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో టిటిడి టిక్కెట్లు విడుదల చేస్తోంది. 20వతేదీ ఉదయం 10గంటల వరకు శ్రీవారి ఆర్జిత సేవా టిక్కెట్ల లక్కీడిప్ కోసం నమోదు చేసుకోవచ్చు. భక్తులు అన్ని రకాల ఆర్జిత సేవాటిక్కెట్లు ఆన్‌లైన్‌లో "హెచ్‌టిటిపిఎస్://టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"వెబ్‌సైట్ ద్వారా బుక్‌చేసుకోవాల్సి ఉంటుంది.





**-ఆర్జితసేవల టిక్కెట్లు బుకింగ్ ఇలా:** తిరుమల ఆలయంలో శ్రీవారికి జరిగే సుప్రభాతం,తోమాల,అర్చన,అష్టదళపాదపద్మారాధన, నిజపాదదర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో కేటాయిస్తారు. ఈ సేవలను బుక్‌చేసుకునేందుకు 18వతేదీ ఉదయం 10గంటల నుంచి 20వతేదీ ఉదయం 10గంటలవరకు గృహస్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. టిక్కెట్లు పొందినవారి జాబితాను 22వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు నగదు చెల్లించి టిక్కెట్లు ఖరారుచేసుకోవాలి. గృహస్థులకు ఎస్ఎంఎస్,ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తారు. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకరణసేవ టిక్కెట్లను ముందు వచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదికన భక్తులు ఈనెల 21వతేదీ గురువారం ఉదయం 10గంటలకు గృహస్థభక్తులు బుక్‌చేసుకోవచ్చు.వర్చువల్ సేవా టిక్కెట్లు 21న మధ్యాహ్నం 3గంటలకు విడుదలచేస్తారు. 23న ఉదయం 10గంటలకు అంగప్రదక్షణ టోకెన్లు, ఉదయం 11గంటలకు శ్రీవాణి ట్రస్టు దాతల టిక్కెట్లు, గదుల కోటాను విడుదల చేస్తారు. 23న మధ్యాహ్నం 3గంటలకు దివ్యాంగులు ,వృద్ధుల దర్శనం టిక్కెట్ల కోటాను విడుదల చేస్తారు.25వతేదీ ఉదయం 10గంటలకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్ల కోటా విడుదలవుతుంది. ఇక జూన్‌నెలకు సంబంధించి శ్రీవారిసేవా కోటా, నవనీతసేవ, పరకామణి సేవ టోకెన్ల కోటాను ఉదయం 11గంటలకు, మధ్యాహ్నం 12గంటలకు, మధ్యాహ్నం 1గంటకు ఇలా విడుదల చేస్తున్నారు. జూన్‌లో 19వతేదీ నుండి 21వరకు మూడురోజులుజ్యేష్టాభిషేకాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు ప్రత్యేకంగా భక్తులకు ఈనెల 21వతేదీ ఉదయం 10గంటలకు టిక్కెట్లు అందుబాటులో ఉంచుతారు.

# తెలుగు రాష్ట్రాల్లో భారీగారైల్వే వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్‌ల బదలీలు

- తక్షణ రిలీఫ్ చేయండి లేదా, బాధ్యత వహించాల్సిఉంటుంది

**గుంతకల్లు రైల్వే, మార్చి 13 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో పనిచేస్తున్న చీఫ్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్ (సిఎస్‌డబ్ల్యూఐ)లను భారీ స్థాయిలో బదిలీలు చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ చేసిన సిబ్బందిని తక్షణం రిలీఫ్ చేయాలని, లేని పక్షంలో సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని జోనల్ ఉన్నతాధికారులు తాము జారీ చేసిన బదిలీ ఉత్తర్వులలో పేర్కొనడం గమనార్హం. సికింద్రాబాద్‌లోని పిసిపిఓ సెక్రెటేరియట్‌లో పని చేస్తున్న సుబ్రహ్మణ్యంను విజయవాడ డివిజన్‌కు బదిలీ చేశారు. అలాగే మౌలాలిలోని జోనల్ రైల్వే శిక్షణా కేంద్రంలో పని చేస్తున్న పద్మరాజును సికింద్రాబాద్ డివిజన్‌కు,

ఇక్కడ పని చేస్తున్న కస్తూరిని పిసిపిఓ కార్యాలయానికి, నాగవర్ధినికు విజయవాడ డివిజన్‌కు గుంతకల్లులో పని చేస్తున్న మీనాకుమారి, ఖాదర్ వలీలను ఇ ద్దరికి కూడా నాందేడ్ డివిజన్‌కు, విజయవాడ డివిజన్‌లో పని చేస్తున్న రాజారావు, రమణయ్య, పురుషోత్తంబాబులను గుంటూరు డివిజన్‌కు, గుంటూరు డివిజన్‌లో పని చేస్తున్న సురేష్‌ను విజయవాడ డివిజన్‌కు బదిలీ చేశారు. లాలగూడ వర్క్ షాపులో పని చేస్తున్న మంత్రే నాయక్‌ను సితాఫల్ మండిలోని ఎస్‌టిసికు, నాందేడ్ డివిజన్‌లో పనిచేస్తున్న రవీంద్ర గైక్వాడ్, రంజిత్ కుమార్లను గుంతకల్లు డివిజన్‌కు, పిసిపిఓ కార్యాలయం వెల్ఫేర్ విభాగంలో పనిచేస్తున్న దిలీప్‌కుమార్‌ను ఇదే కార్యాలయం సెక్రెటేరియట్‌కు, సికింద్రాబాద్ డివిజన్‌లో పనిచేస్తున్న శ్రీనివాసులును మౌలాలిలోని జోనల్ రైల్వే శిక్షణా కేంద్రానికి, గుంతకల్లు డివిజన్‌లో పని చేస్తున్న కిరణ్‌కుమార్‌ను విజయవాడ డివిజన్‌కు, విజయవాడ డివిజన్‌లో పని చేస్తున్న రాజేంద్ర ప్రసాద్‌ను సికింద్రాబాద్ డివిజన్‌కు, నాందేడ్ డివిజన్‌లో పని చేస్తున్న రాంబాబును గుంటూరు డివిజన్‌కు బదిలీ చేశారు.

# ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ

**అమరావతి, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని భావించే మహిళలకోసం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఒక ప్రత్యేక శిక్షణ ప్రారంభిచంఇనట్టు ట్రస్టు ప్రకటన చేసింది.. 'నిజం గెలవాలి' యాత్రలో భాగంగా నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా, మహిళల స్వయం ఉపాధి కోసం ఇచ్చిన హామీ నేడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు.. కుప్పంలో మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతో ఎన్టీఆర్ మెమోరియల్‌ట్రస్టు బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎన్టీఆర్ ట్రస్టు పేర్కొంది. స్కిల్ డెవలప్‌మెంట్ కింద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణను ప్రారంభించినట్టు తెలిపింది.. మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించటానికి కుట్టుమిషన్లు ఎంతో దోహదపడతాయని, మహిళలకు ఆర్థిక భరోసానిస్తూ అనేక రంగాల్లో సేవలందించటానికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఎపుడూ ముందుంటుందని పేర్కొంది. శిక్షణ తీసుకోదలిచిన ఆసక్తిగల మహిళలు కుప్పం పట్టణంలోని శ్రీ శక్తి స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో సంప్రదించాలని, 910043 3386 కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు తెలియజేసింది.

# సీమలో రైలు మార్గం పనులతో పలు రైళ్ల రద్దు

- మరికొన్ని పాక్షిక రద్దు - ఇంకొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, మార్చి 13 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాలోని, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం పనులతోపాటు, స్టేషన్ ఆధునీకరణ పనుల కారణంగా రైలు సర్వీసులను రద్దు చేయడంతోపాటు మరొకొన్ని పాక్షికంగాను, ఇంకొన్ని రైళ్లను దారి మళఌంచి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**రద్దు చేసిన రైళ్లు :** .ప్రతిరోజు సాయంత్రం ద్రోణాచలం నుంచి సాయంత్రం 4:15 గంటలకు బయల్దేరి, కర్నూలు సిటీ వెళ్లే నెంబర్ 07191 డెమో ప్రత్యేక రైలును బుధవారం నుంచి ఈ నెల 24 వరకు రద్దు చేశారు. అలాగే పాండిచ్చేరి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 16112 మెమో ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 23 వరకు, తిరుపతి నుంచి పాండిచ్చేరి వెళ్లే నెంబర్ 16111 మెమో ఎ క్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 24 వరకు రద్దు చేశారు. అలాగే కర్నూలు సిటీ నుంచి ప్రతి రోజు ఉదయం 9:40 గంటలకు బయల్దేరి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07292 డెమో ప్రత్యేక రైలును ఈనెల 14 గురువారం నుంచి 24 వరకు కర్నూలు సిటీ-ద్రోణాచలం మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

**దారి మళ్లించిన రైళ్లు :** రాష్ట్రంలోని గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం పనుల కారణంగా, గుంతకల్లు డివిజన్ పరిధిలోని నంద్యాల-ద్రోణాచలం సెక్షన్‌లోని బుగ్గానిపల్లెలో సిమెంట్ నగర్-బేతంచెర్ల స్టేషన్ల మధ్య 6.61 కిలోమీటర్ల మేర జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం పనుల వల్ల ఈ మార్గంలో తిరిగే పలు రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపు తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 13న బుధవారం (రాష్ట్రంలో గురువారం ప్రవేశించే) హౌరా నుంచి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)కి బయల్దేరే వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15న సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి), నుంచి హౌరాకు బయల్దేరే వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సీర్వసును, అలాగే ఈ న ఎల 15న పూరి నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే వీక్లీ గరీబ్ రథ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును నంద్యాల, ఎర్రగుంట్ల, గుత్తి ఫోర్ట్, నంద్యాలల మీదుగా మళ్లించారు. వీటితోపాటు ఈ నెల 15, 22 శుక్రవారాల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి తిరువనంతపురం బయల్దేరే స్వర్ణ జయంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18న కాచిగూడ నుంచి మధురైకు బయల్దేరే ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 19న మంగళవారం హజరత్ నిజాముద్దీన్ నుంచి ఎర్నాకులంకు బయల్దేరే మిలీనియం వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రేణిగుంట, ఆర్కోణం, కాట్పాడిల మీదుగా మళ్లించారు. ఈ నెల 18న బెంగుళూరు నుంచి టాటా నగర్‌కు బయల్దేరే వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 14, 19, 21 తేదీల్లో మంగళ, గురువారాల్లో బెంగుళూరు నుంచి హరియాకు బయల్దేరే బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను 16న మంగళూరు సెంట్రల్ నుంచి హౌరా సాంత్రగచ్చికు బయల్దేరే వివేక్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కాట్పాడి, ఆర్కోణం, రేణిగుంటల మీదుగా మళ్లించారు.

# తహసిల్దార్ ఇంట్లో ఏసిబి సోదాలు

**ఆదాయానికి మించి ఆస్తులు విలువైన పత్రాలు, నగదు దొరికినట్లు సమాచారం?**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల తహసిల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న మరకాల రజని తహసిల్దార్ ఇంటిపై హైద్రాబాద్, కరీంనగర్‌కు చెందిన ఏసిబి ఉన్నతాధికారులు బుధవారం తెల్లవారుజామున నుండి హన్మకొండలోని సుబేదారి కెఎల్ఎన్ రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న రజని, ఆమె బంధువులు, స్నేహితుల ఇండ్లలో ఏకకాలంలో ఏసిబి అధికారులు తనిఖీలు చేపట్టడం హన్మకొండ పట్టణంతో పాటు జమ్మికుంట, కరీంనగర్ జిల్లాలో సంచలనంగా మారింది. గత 10 సంవత్సరాలలో తహసిల్దార్ రజని పనిచేసిన మండలాలలో కొట్లాది రూపాయల ఆస్తులు సంపాదించారని, ఆమెపై రాష్ట్ర ఏసిబి ఉన్నతాధికారులకు అనేక ఫిర్యాదులు అందినట్లు తెలిసింది. ఈ మేరకు ఆమెపై గత నాలుగు సంవత్సరాలుగా డేఘా కన్నుతో నిఘా వేసిన ఏసిబి అధికార యంత్రాంగం పలుమార్లు పక్కా సమాచారంతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడానికి గురి పెట్టినప్పటికి రజని 5సార్లు ఏసిబి అధికారుల కనుసన్నల్లో నుంచి తప్పించుకునిపోయినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది. తహసిల్దార్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని, వరంగల్, హన్మకొండ జిల్లాల పరిధిలో పెద్ద మొత్తంలో ఆస్తులు సంపాదించినట్లు తహసిల్దార్ రజనిపై ఆరోపణలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రభుత్వ అధికారుల బదిలీలలో భాగంగా ఆగష్టు 3, 2023న రజని తహసిల్దార్‌గా జమ్మికుంటలో బాధ్యతలు స్వీకరించింది. ఏసిబి అధికారుల తనిఖీలలో ఆమె బంధువులు, స్నేహితులలో ఇండ్లలో విలువైన భూముల పత్రాలు, బ్యాంకు డిపాజిట్ల పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సంవత్సరాల తరబడి రజనిపై నిఘా వేసిన ఏసిబి అధికారులు ఎట్టకేలకు ఆమె ఆస్తులను చేజిక్కించుకున్నట్లు తెలుస్తుంది. బుధవారం సాయంత్రం వరకు వారి బంధువుల ఇండ్లలో సోదాలు కొనసాగుతున్నట్లు తెలిసింది. తహసిల్దార్ రజని ఇంట్లో ఎంత మొత్తంలో డబ్బు, బంగారు అభరణాలు లభించాయో ఏసిబి అధికారులు వెల్లడించవల్సి ఉంది. గడిచిన 8మాసాల కాలంలో జమ్మికుంటలో ఆమె ఆధ్వర్యంలో జరిగిన భూముల రిజిస్ట్రేషన్, డాక్యుమెంట్లపై ఉన్నతాధికారులు విచారణ జరిపించాలని జమ్మికుంట పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



చెక్కు అందిస్తున్న గవర్నర్

# పిఎం సూరజ్ జాతీయ పోర్టల్ ప్రారంభం

**నెల్లూరు అర్బన్,మార్చి13,ప్రభాతవార్త** సమాజంలో వెనుకబడిన వర్గాలైన సఫాయి,కర్మచారీ లబ్ది దారులకు ఎన్ఎస్ఎఫ్‌డిసి,స్త్రీనిధి, ఎన్ఎస్‌కె ఎఫ్‌డిసి, అయుష్మాన్ భారత్‌హెల్త్‌కార్డులు, పిపిఈకిట్లు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అంద జేశారు. బుధవారం నెల్లూరు జిల్లాలోని కస్తూర్బా కళాక్షేత్రంలో ప్రధానమంత్రి సూరజ్ జాతీయ పోర్టల్ ప్రారంభ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు.గవర్నర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు.అనంతరం లబ్ధిదారులతో ప్రధానమంత్రి జరిపిన ఇంటర్ యాక్షన్‌ను గవర్నర్ వీక్షించారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి, జమ్ముకాశ్మీర్, మహారాష్ట్ర, పంజాబ్,రాష్ట్రాల్లోని లబ్ధి దారులతో ప్రధాన మంత్రి వారికి అందుతున్న పథకాలు వారి జీవితాల్లో కలిగిన మార్పును తెలుసు కున్నారు. మన రాష్ట్రంలోని గుంటూరు జిల్లా నుండి ఒక సఫాయి కార్మికురాలు మోడీతో మాట్లాడారు.రోడ్ల పక్కనే ఉండా మాకు ప్రభుత్వం గ్యాస్,హెల్త్‌కార్డులతో పాటు అనేక పథకాలు అందజేసిందని,వృత్తి చేసుకోవడం కోసం 17లక్షల విలువచేసే యంత్రం అందజేసిందని ఇప్పుడు దానికి నేను యజమాను రాలనయ్యానని ఆమె ప్రధానికి వివరించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తున్నానని ప్రభుత్వం సెప్టిక్ ట్యాంక్‌క్లీన్ మిషన్ అందజేసి నందువల్ల తన కుటుంబ పోషణకు భరోసా లభిం దచిందని అందుకు ఆమె ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రకారం పేద,అణగారిన వర్గాలకు ఉద్ధరణ, సాధికారికత కోసం ప్రధానమంత్రి పీఎం సూరజ్ పథకం పేదల పట్ల ఉన్న ప్రత్యేక దృష్టిని తెలియ జేస్తున్నదన్నారు.ఈ పథకంలో జిల్లాలో 766 మందికి ఈ పథకం అందజేయబడు తున్న దన్నారు. ఎన్ఎస్ఎఫ్‌డిసి 296మంది,ఎన్ ఎస్‌కె ఎఫ్‌డిసిలు 25మంది, ఎన్‌బిసిఎఫ్‌డిసి పథకంలో 356మంది పొందుతున్నారని,అయు ష్మాన్ భారత్ హెల్త్‌కార్డులు 50మందికి,మరో 50 మందికి పిపిఏ కిట్లు అందజేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరునమ్మ,మేయర్ స్రవంతి, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్‌చక్రవర్తి, సాంఘీక, సంక్షేమశాఖ డైరెక్టర్ విజయకృష్ణన్ ఇతరులు పాల్గొన్నారు.

# సభా నిర్వహణకు 13 కమిటీలు, 130 మంది నాయకులు: పట్టాభి

**అమరావతి, మార్చి13, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 17న బొప్పూడిలో జరగనున్న టిడిపి-జనసేన-బిజెపి కూటమి భారీ బహిరంగ సభకు సంబంధించి నిర్వహణ కోసం 13 కమిటీల్లోని 130 మంది మూడు పార్టీలకు చెందిన నాయకులు పనిచేస్తారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి అన్నారు. బుధవారం బొప్పూడిలో సభ నిర్వహణ ఏర్పాట్లల్లో భాగంగా భూమిపూజలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా పట్టాభి మాట్లాడారు. సభా లక్షలాది మంది సభకు రాబోతున్నారని తెలిపారు. సైకో సర్కారు పతనం 17వ తేదీ సభ నుంచే ప్రారంభమవు తుందని తెలిపసారు.. రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం నుంచి జగన్ కనుమరుగు కావటం ఖాయం అని అన్నారు.. రాబోయే ఎన్నికల్లో వార్ వన్‌సైడ్ ఉంటుందని తెలిపారు. ఒకే నియోజకవర్గంలో 3సార్లు అభ్యర్థులను మార్చటం వైకాపా దయనీయ పరిస్థితికి అద్దం పడుతోందని అన్నారు. ఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ, జగన్ పాలనలో రాష్ట్రంలో ఎవరికీ రక్షణ లేదన్నారు.

## ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమల రావు పేరుతో ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్త:** ఏపీఎస్‌ఆర్టీసీ ఎండి సిహెచ్ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ పేరుతో పెస్‌బుక్‌లో నకిలీ ఖాతాను గుర్తు తెలియని దుండగలు తెరిచారు.యూనిఫామ్‌లో ఉన్న ఆయన ఫోటోను ప్రోఫైల్‌గా పెట్టారు.అయితే ఇది ఫెక్ ప్రోఫైల్ అని తిరుమలరావు విజయవాడ సైబరు క్రైమ్ అధికారులకు ఫిర్యాదు చేసారు.

# మసీదుల్లో ఇఫ్తార్ విందులు: రాత్రివేళల్లో తరావీహ్ నమాజులు, నాయకుల సమావేశాలు


మసీదుల్లో ఉపవాసదీక్ష విరమణ సందర్భంగా దృశ్యం

**శ్రీకాళహస్తి,మార్చి 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అల్లాహ్ నామస్మరణతో మారుమోగుతుంది. శ్రీకాళహస్తిలోని16 మసీదుల్లో ఆద్యాత్మిక చింతన భావంవెల్లి వెరిస్తుంది. రంజాన్ సందర్భంగా ముస్లిం సొదరులు కఠోర నియమాలతో ఆచరించే ఉపవాసదీక్షను పాటిస్తున్నారు. ఉదయం నుంచి నియమనియమాలతో దీక్షలు పాటించటం సాయంత్రం ఉపవాసదీక్షల విరమణ సమయంలో మసీదులు కిట కిట లాడుతున్నాయి. ఉదయం నుంచి ఉపవాసదీక్షలను పాటించిన వారు సాయంత్రం మసీదుల్లో దీక్ష విరమించి అల్పాహారాన్ని తీసుకోవటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో మంగళవారం మసీదుల్లో దీక్ష విరమణ సమయంలో కన్నీరు,మున్నీరుగా ప్రార్థించటం కనబడింది.

**తరావీహ్ నమాజులతో భక్తి భావం:** శ్రీకాళహస్తి లోని మసీదులు రాత్రి నమాజులో తరావీహ్‌చదవటం జరుగుతుంది. ఈ నమాజులను భక్తిశ్రద్ధలతో ఆచరించటం జరుగుతుంది. దాంతో మసీదులు కళ కళ లాడుతున్నాయి. దివ్యఖుర్‌ఆన్ పఠనంతో పరిసరాలు పునీతమౌతున్నాయి. శ్రీకాళహస్తిలోని మరకస్ (జామియా మస్‌జిద్)లో హాఫీజే ఖుర్ అన్ నదీం,ఇర్‌ఫాన్,ఖుబా మస్‌జిద్‌లో మహమ్మద్ అలి, నూర్ మస్‌జిద్‌లో హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్‌సాహెబ్,మదీనా మస్‌జిద్‌లో ఖాలిద్, ఉమర్‌మస్‌జిద్‌లో బుబ్లైర్,అక్సా మస్‌జిద్‌లో హాఫీజే ఖుర్ అన్ ఉమర్ ఫారూఖ్, మక్కా మస్‌జిద్‌లో జసీముద్దీన్, దివ్యఖుర్ ఆన్ పఠనాన్ని ప్రారంభించారు.

**తరావీహ్ అంటే :** రంజాన్ మాసానికి ముందు షాబాన్ మాసం వస్తుంది.ఈ మాసం దైవ ప్రవక్తమహమ్మద్ సొల్లాలాసొల్లం సూచించే మార్గదర్శకాలకు అవకాశం అయితే రంజాన్ మాసం వస్తుందనే ముందు పిలుపుగా చెప్పవచ్చు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ఆచరించే నమాజుల్లో రాత్రి వేళల్లో నిర్వహించే తరావీహ్ నమాజ్ ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ప్రతి ఒక్కరు రాత్రి వేళల్లో దివ్యఖుర్ ఆన్‌లోని 30 కాండాల్లో ఒక్కొక్క కాండాన్ని పఠిస్తారు.

ఈ నమాజ్‌లను ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా ఆచరిస్తారు. ఉత్తర భారత దేశంలో ముస్లింలు ఒక నెలలో పది సార్లు దివ్యఖుర్ ఆన్‌ను పఠించి తరావీహ్ నమాజు ఆచరిస్తారు. కానీ తిరుపతిజిల్లాలోని మసీదుల్లో రోజుకొక కాండం చొప్పున పఠిస్తారు. 27 రోజుల్లో 30 కాండాల్ని పూర్తి చేస్తారు. 27వ రాత్రి "షబ్బెఖదర్"అంటారు.

# బాబుగారూ.. గుమ్మనూరు మాకొద్దు..

**- గుమ్మనూరుపై ఆగని ఆందోళనలు**
**- గుంతకల్లులో కొనసాగుతున్న తెలుగుతమ్ముళ్ల నిరసన**
**- టిడిపి అభ్యర్థి ఎంపికపై వీడని ఉత్కంఠ**



ఆందోళన చేస్తున్న జితేంద్రగౌడ్ వర్గీయులు (ఫైల్‌ఫోటో)

**గుంతకల్లు, మార్చి 13 ప్రభాతవార్త** మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం రాకను వ్యతిరేకిస్తూ గుంతకల్లులో ఆందోళనలు కొనసాగుతున్నాయి. గత 20 రోజులుగా మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ వర్గీయులతో పాటు పలు వర్గాల పార్టీ సానుభూతిపరులు గుమ్మనూరు మాకొద్దంటూ నిరసనలు చేస్తున్నారు. ప్రస్తుత పరిణామాలు అధిష్టానం దృష్టికి వెళ్లినా అభ్యర్థి ఎంపికపై స్పష్టత రాకపోవడంతో పార్టీ శ్రేణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుమ్మనూరు బ్రదర్స్ స్థానిక నాయకులను పట్టించుకోకుండా టికెట్ తమకే ఖరారైందని ఏకపక్షంగా ముందుకెళ్లడమే కాకుండా బిసి వాల్మీకి సామాజిక వర్గాల నాయకులతో మాత్రమే రహస్యమంతనాలు జరపడం మిగిలిన నాయకుల ఆగ్రహానికి కారణంగా తెలుస్తోంది. అంతేకాకుండా ఇక్కడి నాయకులకు మాట మాత్రం చెప్పకుండా గుంతకల్లులో పార్టీ కార్యాలయం ప్రారంభించబోతున్నామంటూ గుమ్మనూరు నారాయణ సోషియల్ మీడియాలో పోస్టు చేయడంతో టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార పార్టీ నాయకులు పవన్‌కుమార్‌గౌడ్ ప్రత్యక్షంగా స్పందించారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని గతంలో వారు వున్న వైసిపి మాదిరి కాదని ఇలాంటి ఒంటెద్దు పోకడలతో వెళితే ధీటుగా జవాబు ఇస్తామంటూ మీడియా ముఖంగా వెల్లడించారు. వైకాపా మంత్రిగా కొనసాగిన జయరాం పేకాట ఆడించడం, కర్ణాటక మద్యం విక్రయాలు, భూదందాలు వంటి తీవ్ర ఆరోపణలు మూటకట్టుకున్నారన్న విమర్శలు వున్నాయి. ఈ అంశాలనే అస్త్రాలుగా చేసుకుని జితేంద్రగౌడ్ వర్గీయులు ఏకంగా నడిరోడ్డుపై పేకాట ఆడుతూ నిరసన తెలపడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా వుండగా గత వారం రోజుల క్రితం గుమ్మనూరు జయరాంపై నిర్వహించిన ఐవిఆర్ఎస్ (ఇంటరాక్ట్‌వాయిస్‌రెస్పాన్స్‌సిస్టం) సర్వేలో ఎక్కువ శాతం ప్రజలు జితేంద్రగౌడ్ వైపే మొగ్గు చూపినట్లు సమాచారం. దీంతో జితేంద్రగౌడ్‌కు లైన్ క్లియర్ అయిందని ఆయనకే టికెట్ దక్కుతుందని ఆయన వర్గీయులు ఆనందం వ్యక్తం చేశారు.

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్‌చౌదరిని అధిష్ఠానం దూతగా పంపి జితేంద్రగౌడ్‌తో చర్చలు జరిపినట్లు తెలిసింది. అయితే మళ్లీ బుధవారం గుమ్మనూరుపై ఐవిఆర్ఎస్ సర్వే నిర్వహించడంతో జితేంద్రగౌడ్ వర్గీయుల్లో తీవ్ర గందరగోళం నెలకొంది.

అధిష్టానం ఎవరివైపు మొగ్గు చూపుతుందోనని తెలుగుతమ్ముళ్లు తలలు పట్టుకుంటున్నారు. గుమ్మనూరు బ్రదర్స్ స్థానిక నాయకత్వాన్ని విస్మరించి ముందుకెళ్లడం మంచి పరిణామం కాదని రాజకీయ విశ్లేషకుల వాదన. అందరిని కలుపుకుని ముందుకు వెళ్లివుంటే భవిష్యత్తులో మంచి ఫలితాలకు ఆస్కారం వుండేదని వారి అభిప్రాయం. ఏదిఏమైనా గుంతకల్లు అభ్యర్థి ఎంపికపై నెలకొన్న ఉత్కంఠకు మరో రెండు మూడు రోజుల్లో తెరపడనున్నట్లు తెలుస్తోంది.

# నిరుపేదలకు ఎన్టీఆర్ స్మారక ట్రస్ట్ ద్వారా చేయూత - ఎన్టీఆర్ ట్రస్ట్ సిఇఒ రాజేంద్రకుమార్

**- రాజమహేంద్రవరంలో ఏప్రిల్ 20న బ్లడ్‌బ్యాంక్ ప్రారంభం.. ట్రస్ట్‌కు దాతలు సహకారం అందించాలి !!**
**- కుప్పంలో మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ కేంద్రం ప్రారంభం !!**

**కుప్పం, మార్చి 13 ప్రభాతవార్త** ఎపి,తెలంగాణా రాష్ట్రాల్లో ఉన్న నిరుపేదలకు ఎన్టీఆర్ స్మారక ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ వ్యవస్థాపకులు నారా చంద్రబాబునాయుడు, మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిలు చేయూత అందిస్తున్నారని ఎన్టీఆర్ ట్రస్ట్ సిఇఒ, విశ్రాంత ఐపిఎస్ అధికారి రాజేంద్రకుమార్ పేర్కొన్నారు. బుధవారం కుప్పం పట్టణంలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున మహిళలకు స్త్రీశక్తి కార్యక్రమంలో భాగంగా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్‌తో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పం ప్రాంతం మహిళలకు జీవనోపాధి కల్పించుటకు నారా భువనేశ్వరి ఆదేశాలతో ఈ శిక్షణ కేంద్రం ప్రారంభించామన్నారు. ఇటీవలే కుప్పంలో నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొన్న నారా భువనేశ్వరి మృతుల కుటుంబాలను ఆదుకున్నారన్నారు. 1997లో చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ట్రస్ట్ స్థాపించారన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు ఎపి, తెలంగాణా రాష్ట్రాల్లో 11764 ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి 20లక్షల మందికి ఉచిత వైద్య సేవలు, మందులు అందించామన్నారు. అలాగే 7345మందికి ఉచిత నైపుణ్య శిక్షణ ఇప్పించి 2500మందికి ఉద్యోగావకాశాలు సైతం కల్పించామన్నారు. శిక్షణ పొందిన వారికి నాలుగు కోట్ల ఆర్థికసాయం అందించామన్నారు. అలాగే 4252మంది పేద విద్యార్థులకు 3.44కోట్ల స్కాలర్‌షిప్‌లు ఇచ్చినట్లు తెలిపారు. 2016నుంచి 275మంది బాలికలకు 2.16కోట్ల స్కాలర్‌షిప్‌లు అందించామన్నారు.

కోవిడ్ సమయంలో కుప్పం, టెక్కలి, మహబూబాబాద్ సమీపంలో ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటుచేశామన్నారు. ప్రజలకు మాస్కులు, టెలీమెడిసిన్ సేవలతో పాటు 29లక్షల మందులు అందించామన్నారు.

ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా 1938మంది పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నామన్నారు.

2013లో ఉత్తరాఖండ్ వరదల సందర్భంగా తెలుగుప్రజలకు ప్రత్యేక విమానంలో రప్పించినట్లు తెలిపారు.

# కేడిగం వాహనంపై స్వామి అమ్మవార్ల దివ్యదర్శనం

**శ్రీకాళహస్తి,మార్చి 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామి అమ్మవార్లు కేడిగం వాహనంలో పట్టణ ప్రజలు దర్శనమిచ్చారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజూ స్వామి అమ్మవార్లు ఉదయం రాత్రి భక్తులకు దర్శనమివ్వటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో బుధవారం స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో చక్కగా సూరిగురుకుల్, రాజేష్ గురుకుల్స్ ముస్తాబు చేసారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు, ఇఒ వియస్ నాగేశ్వరరావులు పూజలు జరిపి హారతులిచ్చి ఉత్సవానికి తరలించారు.అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను చక్కగా రాజేష్ గురుకుల్ స్వామి అమ్మవార్లను ముస్తాబు చేసారు. పంచమూర్తుల గ్రామోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. ఉత్సవం ముందు కోలాటాలు సాగుతుండగా సంప్రదాయబద్దంగా ఉత్సవం సాగింది.తేరువీధిలోని వాహనాల మండపం నుంచి ఆలయ ఇన్సెపెక్టర్,గ్రామోత్సవాల ఇన్‌చార్జి హరియాదవ్,రాజాల పర్యవేక్షణలో నాలుగుమాడావీధుల్లో ఉత్సవం సాగింది,

# 2014కు మించిన ఫలితాలు మళ్లీ రాబోతున్నాయి: బిజెపి సీనియర్ నేత 'పాతూరి'

**అమరావతి, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని ఎలాంటి అభివృద్ధి చేయకుండా లక్షల కోట్ల అప్పులు చేసిన జగన్ ప్రభుత్వాన్ని గద్దెదింపటమే 'కూటమి' లక్ష్యంగా పనిచేస్తుందని బిజెపి సీనియర్ నేత పాతూరి నాగభూషణం అన్నారు. బుధవారం బొప్పూడిగ్రామంలో టిడిపి-బిజెపి-జనసేన కూటమి భారీ బహిరంగ సభ ఏర్పాట్లలో భాగంగా బుధవారం జరిగిన భూమిపూజల్లో పాతూరి పాల్గొని మాట్లాడారు. 17వ తేదీన జన ప్రభంజనాన్ని చూసి వైసిపికి అభ్యర్థులు కూడా దొరకరు అని అన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న శ్రీశ్రీ శివస్వామి - దుర్గమ్మకు బంగారు హారం వితరణ



**ఇంద్రకీలాద్రి, మార్చి 13, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మను బుధవారం తాళ్లాయపాలెం శివక్షేత్రం నుండి శ్రీశ్రీశ్రీ శివ స్వామీజి దర్శించుకున్నారు. దుర్గమ్మ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, పండ్లు, మెమెంటో అందజేశారు. వేదపండితులు స్వామివారికి వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మకు బంగారు హారం కానుక:** బెజవాడ దుర్గమ్మకు బుధవారం 35 గ్రాముల బరువైన బంగారు హారం, 2సూత్రాలు ను హైదరాబాద్‌కు చెందిన భాష్యం ప్రవీణ్, లావణ్యలు కానుకలుగా అందించారు. వారికి ఆలయ అధికారులు దుర్గమ్మ దర్శనం, ప్రసాదం, శేషవస్త్రం, దుర్గమ్మ మెమొంటోలు అందించారు. అనంతరం వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి అనకాపల్లికి చెందిన శ్రీనాథు శ్రీనివాసరావు దంపతులు రు.1,01,102లను విరాళంగా బుధవారం అందించారు. వారికి ఆలయ అధికారులు దుర్గమ్మ దర్శనం, ప్రసాదం, శేషవస్త్రం, దుర్గమ్మ మెమొంటోలు అందించారు. అనంతరం వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మను రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె రోజా, సెల్వమణి దంపతులు దర్శించుకున్నారు. బుధవారం దుర్గమ్మ దర్శనార్థం ఆలయానికి వచ్చిన మంత్రి దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం చేసుకున్న తరువాత దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# మాజీ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తల్లి లలితమ్మ మృతి

**- కొనకొండ్లకు నేడు సిఎం జగన్ రాక**

**అనంతపురం, మార్చి 13 ప్రభాతవార్త బ్యూరో** దివంగత మాజీ ఎమ్మెల్యే వై.భీమిరెడ్డి సతీమణి వై.లలితమ్మ (87) వయస్సు మీద పడటంతో అనారోగ్యంతో కర్నూలు జిల్లా ఆధోనిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. ఆధోని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి తల్లి వై.లలితమ్మ ఆధోనిలో ఉండగా చనిపోయింది. అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో వై.లలితమ్మ మృత దేహానికి గురువారం అంత్యక్రియలు జరగను న్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి గురువారం కొనకొండ్లకు వచ్చి లలితమ్మ పార్థీవ దేహానికి శ్రద్దాంజలి ఘటించనున్నట్లు సమాచారం. వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి కుటుంబం నివాసం ఉంటోంది. ఇటీవలే శివరామిరెడ్డి సతీమణి చనిపోవడతో శివరామిరెడ్డి వద్ద ఉన్న లలితమ్మ ఆధోనిలో మరో కొడుకు సాయిప్రసాద్‌రెడ్డి ఇంటి వద్ద ఉంటూ వచ్చింది. ఇదిలా ఉండగా విజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామానికి చెందిన వై.లలితమ్మ, భర్త భీమిరెడ్డి గతంలో ఎమ్మెల్యేగా చేశారు. బీమిరెడ్డి దంపతులకు ఐదు మంది కుమారులు, ప్రస్తుతం ఐదు మందిలో ముగ్గురు కుమారులు వైసీపీ ఎమ్మె ల్యేలుగా ఉన్నారు. అందులో ఒకరు గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, మరొకరు వై.సాయిప్రసాద్‌రెడ్డి, మరొకరు మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఉన్నారు. మరో కుమారుడు సిద్దరామిరెడ్డి టిటిడి బోర్డు మెంబర్‌గా ఉన్నారు. మరో కుమారుడు మాజీ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఐదుగురులు రాజకీయంగా రాణించి వైసీపీలో కీలకంగా ఉండటం విశేషం.

# స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ సుస్థిర అభివృద్ధికి కృషిచేయాలి

**- ఉప కులపతి ఆచార్య రాజశేఖర్**



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 13,ప్రభాతవార్త :** దేశాభివృద్ధి అంటే గ్రామీణ అభివృద్ధి అని గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ పాత్ర తోనే సాధించలేమని దానికి స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు అవసరమని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ అన్నారు.వర్సిటీలోని గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో "స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ అభివృద్ధి" అనే అంశంపై బుధవారం వర్క్‌షాప్ నిర్వహించారు.చీఫ్ పాటర్న్ గా వర్క్‌షాప్‌ను ప్రారంభించిన ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు గ్రామీణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఏ సబ్జెక్టుకు చెందిన విద్యార్థిఅయిన గ్రామీణ అభివృద్ధిలో అనుబంధం కలిగి ఉండాలని సూచించారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న రాష్ట్ర వాణిజ్య పన్నులశాఖ కమీషనర్,

ప్రభుత్వ ప్రణాళిక కార్యదర్శి ఎం.గిరిజా శంకర్ మాట్లాడుతూ సేవాగుణం భారతీయ సంస్కృతిలో ఒక భాగమని,గాంధీజీ సూచించిన సేవా భావాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని అన్నారు.స్వచ్ఛంద సంస్థలు మారుమూల కుగ్రామాల్లో బాగా చేస్తున్నాయని అవి మరింతగా ప్రజలకు చేరువ అయ్యేవిధంగా నూతన మార్గాలను అన్వేషించాలని సూచించారు.

# కామ్రేడ్లు ఎన్నికల బరిలో దిగేందుకు వ్యూహరచన

**- సిపిఐ, సిపిఎంలు వేర్వేరుగా ప్రతిపాదనలు**


రామకృష్ణ

**అనంతపురం, మార్చి 13 ప్రభాతవార్త బ్యూరో** కాంగ్రెస్ పార్టీతో కలిసి ఎన్నికల బరిలో దిగేందుకు కామ్రేడ్లు వ్యూహచరన చేస్తున్నారు. తమకు బలం ఉన్న స్తానాల్లో పోటీ చేయాలని సిపిఐ, సిపిఎంలు సన్నాహాలు చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ తరపున ఏపి కాంగ్రెస్ ఛీఫ్ షర్మిల తమదైన శైలిలో ప్రాథమిక స్తాయిలో అభ్యర్థుల ఎంపికకు జిల్లా స్థాయి నాయకులతో మాట్లాడుతూ.. సన్నాహాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో దిగే అభ్యర్థులు, స్తానాల జాబితా తయారు చేసుకుని కామ్రేడ్లతో చర్చలు జరపాలని, ఒకరినొకరు సీట్ల సర్దుబాటు చేసుకుని ముందుకెళ్లాలని భావిస్తున్నారు. అందులో భాగంగా రాష్ట్రస్థాయిలో ఉన్న ఎన్నికల్లో బరిలో దిగే స్థానాల విషయంలో సిపిఐ, సిపిఎం పార్టీలు ఈ నెల 14వ తేదిన ఒకసారి, ఈ నెల 18తేదిన మరోసారి చర్చలు జరిగాయని చర్చలు జరపాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రస్థాయిలో సీపీఐ 10 నుంచి 15 స్థానాల్లో, సిపిఎం కూడా దాదాపు 12 స్థానాల్లో, కాంగ్రెస్‌తో పొత్తులో భాగంగా ఎన్నికలు పోటీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఐదేళ్లలో యువతకు ఏం ఉద్యోగాలు ఇచ్చారో జగన్ చెప్పాలి

**- టిడిపి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్**

**మంగళగిరి, మార్చి 13,ప్రభాతవార్త :** గత ఐదేళ్ళలో వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం యుతకు ఏమి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని టిడిపి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశ్నించారు.రాష్ట్రానికి చంద్రబాబు సీఎం అవడానికి గల అవశ్యకతను వివరిస్తూ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మై ఫస్ట్ ఓటు టూ సిబిఎన్ ఈవెంట్ కార్యక్రమం బుధవారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ ఎదుట గుంటూరు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా పాల్గొన్న పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్ళలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని అన్నారు.యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో వైసీపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో అర్హులైన అందరికి గృహిణుల పేరుతో ఇంటి పట్టాలు : ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట, మార్చి 13, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన అందరికి ఉచితంగా ఇండ్ల పట్టాలను పంపిణీ చేస్తున్నామని, అది కూడా గృహిణీల పేరుతోనే పట్టాలు అందిస్తున్నామని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని రావిరాల గ్రామంలో బుధవారం 270 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీచేశారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రభుత్వవిప్ ఉదయభాను మాట్లాడుతూ కృష్ణానది ముంపు ప్రాంతమైన రావిరాల గ్రామంలో బడుగులకు రెండు సెంట్ల వంతున ఇండ్ల పట్టాలు మంజూరు చేయించటం తనకు సంతోషాన్ని కలిగించిందన్నారు. రాబోవు రోజుల్లో ఈకాలనీని మోడరన్ కాలనీగా తీర్చిదిద్దుతామన్నారు. పేదలు, అర్హులకు ఇండ్ల పట్టాలు ఇస్తుంటే ఓర్వలేక తెలుగుదేశం పార్టీ వారు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. చంద్రబాబు హామీలకే పరిమితమైతే సిఎం జగన్మోహనరెడ్డి పాదయాత్రలో చెప్పిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నారని ప్రశంశించారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహనరెడ్డికి లబ్ధిదారులంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు కూడా పాల్గొన్నారు.

నూతన ఆటోలు ప్రారంభం

ఎస్ఎస్ యూత్ సురేష్ వారి నాలుగు నూతన ఆటోలను వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఆటో యజమానులకు శుభాకాంక్షలు



# ప్రపంచ నం.1 టెస్ట్ బౌలర్‌గా అశ్విన్

## ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్ర స్థానంలో జడేజా

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** ప్రపంచ నెంబర్‌వన్ టెస్ట్ బౌలర్‌గా భారత్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ నిలిచాడు. అలాగే ఆల్‌రౌండర్ల జాబితాలో జడేజా అగ్రస్థానంలో సంపాదించాడు. ఇటీవల ఇంగ్లండ్‌తో ధర్మశాల వేదికగా జరిగిన టెస్ట్‌లో అశ్విన్ తొమ్మిది వికెట్లు కూల్చి నెంబర్ వన్ స్థానానికి చేరాడు. అంత ర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ బుధవారం టెస్ట్ ర్యాంకిం గ్స్‌ను విడుదల చేసిం ది. టీమిండియా మరో బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా మూడో స్థానానికి పడి పోగా, కుల్దీప్ యాదవ్, రోహిత్ శర్మ, యశస్వీజైస్వాల్ సైతంతమ ర్యాంక్‌లను మెరుగుపరుచుక ున్నారు. ఇక ధర్మశాలతో ఇంగ్లండ్‌తో జరి గిన టెస్టులో అశ్విన్ తొలి ఇన్నింగ్స్‌లో 4వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు నేలకూల్చాడు. రెండు ఇన్నిం గ్స్‌లతో కలిపి అశ్విన్ 128 పరుగులు ఇచ్చి 9 వికెట్లు తీశాడు. దీంతో టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నెంబర్‌వన్ బౌలర్‌గా నిలిచాడు. ఇందుకు ముందు ఈ స్థానంలో టీమిండియా బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా కొనసాగాడు. ఇక ధర్మశా లతో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో అశ్విన్ తొలి ఇన్నింగ్స్ లో 4 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు చొప్పున 128 పరుగులు ఇచ్చి 9 వికెట్లు తీశాడు. దీంతో టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్ బౌలర్‌గా నిలి చాడు. ఇందకు ముందు ఈ స్థానంలో టీమిండియా బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా కొనసాగాడు. అశ్విన్‌కు 870 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియాకు బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ 847తో రెండో స్థానంలో, జస్‌ప్రీత్ బూమ్రా మూడో స్థానంలో కొనసాగుతున్నారు. కగిసో రబడ నాలుగు, పాట్ కమిన్స్ ఐదవ స్థానంలో నిలిచారు. టాప్ 10 బౌలర్లలో రవీంద్ర జడేజా ఏడో స్థానంలో నిలిచాడు. టాప్ 20లో భారత్ బౌలర్లు నలుగురు ఉన్నారు. కాగా ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో రోహిత్, యశస్వీ జైస్వాల్, ధర్మశాలలో సెంచరీలు చేసిన రోహిత్ శర్మ, శుభమన్ గిల్ సెట్ట బ్యాట్స్‌మెన్ ర్యాకింగ్స్‌ను మెరుగుపరుచుకున్నారు. రోహిత్ శర్మ ఆరవ స్థానానికి, జైస్వాల్ ఎనిమిదో స్థానానికి ఎగబాకగా, విరాట్ కోహ్లీ ర్యాంకు మాత్రం తొమ్మిదవ స్థానానికి, రిషిత్ పంత్ ర్యాంకు 15వ స్థానానికి దిగజారారు. శుభ్‌మన్‌గిల్ 21వ ర్యాంకుకు చేరుకున్నాడు. కాగా టెస్ట్‌నెంబర్‌వన్ బ్యాట్స్‌మెన్‌గా న్యూజిలాండ్ ఆటగాడుకేన్ విలియ మ్సన్ కొనసాగుతుండగా, ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ రెండో స్థానం, పాకిస్థాన్ ప్లేయర్ బాబర్ అజం మూడో స్థానంలో, న్యూజిలాండ్ క్రికెటర్ డారిల్ మిచెల్ నాలుగో స్థానంలో ఉన్నాడు. మరోపక్క టెస్టు ఆల్ రౌండర్ల ర్యాకింగ్స్‌లో రవీంద్ర జడేజా అగ్ర స్థానంలో కొనసాగుతుండగా, అశ్విన్ రెండో స్థానంలో, బంగ్లాదేశ్ ఆటగాడు అల్ హసన్ మూడో స్థానంలో, ఇంగ్లండ్‌కు చెందిన రూట్ నాలుగో స్థానంలో, వెస్టిండీస్ జాసన్ హోల్డర్ ఐదో స్థానంలో ఉండగా, అక్షర్ పటేల్ ఒక ఐదు నుండి ఆరవ స్థానానికి దిగజారాడు.

# ఢిల్లీ క్యాపిటల్స్‌కు భారీ షాక్

## టోర్నీ నుండి హ్యారీ బ్రూక్ ఔట్

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** మరో పది రోజుల్లో ప్రారంభం కానున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్‌కు ముందే అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్‌కు భారీ షాక్ తగిలింది. కొద్ది రోజుల క్రితమే ముగిసిన ఐపీఎల్ వేలంలో 4 కోట్ల రూపాయల ధరతో ఢిల్లీ దక్కించుకున్న ఇంగ్లండ్ యువ క్రికెటర్ హ్యారీ బ్రూక్ ఈ సీజన్ నుండి తప్పుకున్నాడు. వ్యక్తిగత కారణాలతో అతడు ఐపీఎల్ సీజన్ 17 నుండి వైదొలగినట్లు తెలియవచ్చింది. ఈ నెల 22 నుండి మొదలు కాబోయే ఈ లీగ్‌కు దూరమైన రెండో ఇంగ్లస్ క్రికెటర్ బ్రూక్ కావడం విశేషం. ఇప్పటికే రెండు రోజుల క్రితం కోల్‌కతా నైట్ రైడర్స్ స్టార్ ఓపెనర్ అయిన జేసన్ రాయ్ కూడా వ్యక్తిగత కారణాలతో టోర్నీ నుండి నిష్క్రమించాడు. ఇప్పుడు మరో క్రికెటర్ బ్రూక్ కూడా ఢిల్లీ క్యాపిటల్స్ నుండి తప్పుకోవడం ఐపీఎల్ సీజన్‌లో చర్చనీయాంశమైంది. గడచిన రెండేళ్లుగా ఇంగ్లండ్ టెస్టులలో ఆడుతున్న బజ్‌బాల్ విధానానికి కరెక్ట్‌గా సూటైన బ్రూక్ మిఇలార్డర్‌లో కీలక బ్యాటర్. కొద్ది రోజుల క్రితమే ఇంగ్లండ్ జట్టుకు కూడా భారత్ పర్యటనకు రాగా ఈ టూర్ బ్రూక్ మిస్ అయ్యాడు. సరిగ్గా ఇంగ్లండ్ జట్టు భారత్ రావడానికి కొద్ది రోజుల ముందే అతడు కుటుంబ కారణాలతో ఈ సిరీజ్‌కు దూరమైనట్లు ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ ముగిసినా బ్రూక్ మాత్రం ఐపీఎల్‌కు దూరం కావడం గమనార్హం. కాగా గత సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ 13.25 కోట్ల రూపాయల భారీ ధరతో కొనుగోలు చేసినా బ్రూక్ దారుణంగా విఫలమయ్యాడు. 2023లో ఎస్ఆర్‌హెచ్‌కు ఆడుతూ 190 పరుగులు మాత్రమే చేసిన బ్రూక్‌ను ఆ ఫ్రాంచైజీ వేలానికి వదిలేసింది. దీంతో అతడిని వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ 4 కోట్ల రూపాయలకు దక్కించుకుంది.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 3rd Mile Stone Renigunta Road, Tirupati-517506 Ph No :2238770, Fax:08772238790, RNI NO.64860/96, Editor: *Damerla Sai Baba, * Responsible for Selection of News under the PRB Act, Regd.:No.H/H.T.P/57, Postal Licence/TRP104/2006/2008 Surcharge:Delhi:40 Ps.